WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, జనవరి 16, 2025 | సంపుటి - 21 | సంచిక 120 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

# నౌకాదళం మరింత బలోపేతం

- అత్యాధునిక అస్త్రాల జోడింపు
- యుద్ధనౌకలను జాతికి అంకితం చేసిన మోడీ

భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి. అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాషీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు. ముంబయిలోని నేవల్ డాక్‌యార్డ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై.. యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు. వీటి రాకతో నౌకదళ బలం మరింత పటిష్ఠం కానుంది.



ముంబయి,జనవరి15(నినాదం):

ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామి కావాలని ముందుకుసాగుతున్న భారత్ లక్ష్యసాధనకు ఇది పెద్ద ముందడుగుగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'దేశ రక్షణలో సైనికుల సేవలు ఎనలేనివి. దేశ భద్రత కోసం వారు ప్రాణాలను సైతం లెక్క చేయరు. నౌకాదళం బలోపేతానికి నేడు మరో ముందడుగు పడిరది. తొలిసారిగా.. రెండు యుద్ధ నౌకలు, జలాంతర్గామిని ఒకేసారి మనం ప్రారంభించుకున్నాం. ఇవన్నీ భారత్‌లో తయారైనవే. వీటితో నౌకాదళానికి నూతన బలం, దార్శనికత అందుతుంది' అని వివరించారు. ▸▸తరువాయి2లో

## టీజీ ఎప్‌సెట్ షెడ్యూల్ రిలీజ్

- ఏప్రిల్, మే నెలలో ఎంట్రెన్స్ పరీక్షలు
- విద్యామండలి కీలక ప్రకటన విడుదల

హైదరాబాద్, (నినాదం):
తెలంగాణ ఉన్నత విద్యామండలి కీలక ప్రకటన విడుదల చేసింది. 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఆయా కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే ప్రవేశ పరీక్షల తేదీలను ఖరారు చేసింది. ఈ మేరకు పరీక్ష తేదీలను ఉన్నత విద్యామండలి వెల్లడించింది. 2

తెలుగు రాష్ట్రాలకు కొత్తగా ఆరుగురు జడ్జిలు



## తెలంగాణ హైకోర్టు తాత్కాలిక సీజేగా సుజయ్‌పాల్

హైదరాబాద్, నినాదం: తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయ మూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్‌ను రాష్ట్రపతి నియమించారు. హైకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సుజయ్‌పాల్‌కు సీజేగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 2

## 20న ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు



- భారీగా ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం
- ప్రపంచవ్యాప్తంగా ప్రముఖుల హాజరు
- భారత్ తరపున విదేశాంగా మంత్రి జైశంకర్ హాజర్
- టెక్ దిగ్గజాలు సైతం హాజరవుతున్నట్లు సమాచారం

4లో..

# కేటీఆర్‌కు సుప్రీంలో చుక్కెదురు





## క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన ధర్మాసనం

### మరోమారు నోటీసులు ఇవ్వనున్న ఎసిబి

న్యూఢిల్లీ,జనవరి15(నినాదం):

మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఫార్ములా-ఈ కారు రేసుకు సంబంధించిన కేసులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. ఏసీబీ నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలని తెలంగాణ హైకోర్టులో కేటీఆర్ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఇందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. దీంతో ఈ నెల 8న ఆయన సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. ▸▸తరువాయి2లో

## ఢిల్లీ లిక్కర్ కేసులో మరోమారు కదలిక

కేజ్రీవాల్ ఇడి విచారణకు కేంద్రం అనుమతి

2

## చంద్రబాబుకు సుప్రీంలో ఊరట

గత ప్రభుత్వ.. బెయిల్ రద్దు పిటిషన్ కొట్టివేత







# ఇండియా కూటమిలో లుకలుకలు

## పార్లమెంట్ ఎన్నికల వరకే కూటమి ఒప్పందం

- తరవాత ఎవరిదారి వారిదే అన్న అఖిలేశ్
- అఖిలేశ్ వ్యాఖ్యలను సమర్థించిన తృణమూల్
- అదే తీరులో వ్యాఖ్యానించిన ఎన్సీపి నేత శరద్ పవార్





2లో..

న్యూఢిల్లీ,జనవరి15(నినాదం):

ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలో ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ , ఆమ్‌ఆద్మీ పార్టీల మధ్య విభేదాలపై కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆప్ అధినేత కేజ్రీవాల్ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు చేయడంపై సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ తామంతా లోక్‌సభ ఎన్నికల్లో గెలవాలని కోరుకున్నామని.. అందుకే కూటమిని ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. కానీ ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీకి, కాంగ్రెస్‌కు మధ్య పోటీలా కనిపిస్తోందని పేర్కొన్నారు. ఇక్కడ ఆప్‌నకు బలం ఉంది కాబట్టి ఇండియా నేతలు ఆప్‌నకు మద్దతిస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. కూటమిని ఏర్పాటు చేసే సమయంలో అన్ని పక్షాలు ఏం నిర్ణయం తీసుకున్నాయో వాటిని కాంగ్రెస్ మరోసారి గుర్తు చేసుకోవాలని కోరారు. తమ ప్రత్యర్థి అయిన భాజపాను ఓడించడానికి అవకాశం ఉన్న చోట ప్రాంతీయ పార్టీలకు తమ మద్దతు ఇవ్వాలని కూటమి నేతలు చేసుకున్న ఒప్పందం ఇప్పుడు ఏమయ్యిందని ప్రశ్నించారు. దిల్లీలో ఆప్ బలంగా ఉంది కాబట్టి తమ మద్దతు దానికే అని స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి నోటీసులు

హైదరాబాద్, నినాదం):
భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి మాసబ్ ట్యాంక్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. గురువారం విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. కరీంనగర్ కోర్టుకు హాజరుకావాల్సి ఉందని, విచారణకు ఈనెల 17న హాజరవుతానని కౌశిక్‌రెడ్డి తెలిపారు. బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ విధులు అడ్డుకోవడం, బెదిరింపుల వ్యవహారంలో ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ ఫిర్యాదు మేరకు గతంలో కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి మాసబ్‌ట్యాంక్ ఇన్‌స్పెక్టర్ పరశురామ్‌ను దర్యాప్తు అధికారిగా డీసీపీ విజయ్‌కుమార్ నియమించారు.

# బిఆర్ఎస్ కాదు.. బి ఆర్ఎస్ఎస్



2లో..

- బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులపైనా దాడులు
- బీజేపీ జూటా మాటలు చెప్పే పార్టీ ఇరు పార్టీలపై సీఎం రేవంత్ వ్యాఖ్యలు

### కాంగ్రెస్ కార్యాలయ ప్రారంభోత్సవంలో కుటుంబ సమేతంగా వచ్చిన రేవంత్

**బీఆర్ఎస్ కాదని, అది బీఆర్ఎస్ఎస్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయం ఇందిరాభవన్ ప్రారంభోత్సవానంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జాతీయ స్థాయిలో బీజేపీ కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తే.. తెలంగాణలో బీఆర్ఎస్ అదే ఫాలో అవుతోందని విమర్శించారు. ఆ పార్టీ తమకు నేర్పించాల్సిన అవసరం లేదన్నారు. తమ ప్రభుత్వం చట్ట ప్రకారం ముందుకెళుతోందని చెప్పారు.**

న్యూఢిల్లీ,జనవరి15(నినాదం):

తెలంగాణలో ఎక్కడ శాంతిభద్రతల సమస్య ఎదురైనా అక్కడ పోలీసులు ఉంటారని సీఎం చెప్పారు. తమకు పక్షపాత ధోరణి లేదని కుండబద్దలు కొట్టారు. బీఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులపైనా దాడులు జరిగాయని అన్నారు. బీజేపీ జూటా మాటలు చెప్పే పార్టీ అని విమర్శించారు. బీజేపీ నేతల వ్యాఖ్యలపై ఫోకస్ పెట్టాల్సిన అవసరం లేదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ స్వాతంత్ర్య విషయంలో మోహన్ భగవత్ వెంట ఉంటారా..? లేక దేశం కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర్య సమర యోధుల పక్షాన నిలుస్తారా..?

## కేంద్రమంత్రులతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ

### సెమీ కండక్టర్ల ఉత్పత్తిపై అశ్వినీ వైష్ణవ్‌తో చర్చ



న్యూఢిల్లీ, నినాదం:

ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. పలు అంశాలపై వారితో చర్చించారు. సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణకు సహకరించాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కేంద్రం కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

02

## అక్రమార్కులపై చర్యలు తప్పవు..

5లో..

- ఇసుక, లిక్కర్ కుంభకోణాల్లో చాలామంది జైలుకు
- రెడ్‌బుక్ తనపని తాను చేసుకుంటోంది
- చంద్రగిరి ముఖ్య నేతలతో లోకేశ్ సంచలన వ్యాఖ్యలు

## మరింత కనిష్టస్థాయికి రూపాయి మారకం

2లో..


### డాలర్‌తో రూపాయి విలువ 86.70 స్థాయికి చేరిక

న్యూఢిల్లీ, నినాదం:
డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ భారీగా పడిపోయింది. మంగళవారం నాడు రూపాయి ఏకంగా 66 పైసలు క్షీణించింది. గత రెండేళ్లలో ఇంత స్థాయిలో రూపాయి విలువ పడిపోవడం ఇదే మొదటిసారి.

## ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో సందడే సందడి

- పుణ్యస్నానాల కోసం భారీగా తరలివస్తున్న భక్తులు
- ఒక్కరోజే మూడున్నర కోట్ల మంది పుణ్యస్నానాలు

4లో..





# బిఆర్ఎస్ కాదు..బి ఆర్ఎస్ఎస్

అన్నది తేల్చాలని సీఎం డిమాండ్ చేశారు. 140 ఏండ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సొంత భవనం కల సాకారమైందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏ స్వార్థం లేకుండా దళితులు, గిరిజనులు, మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ పనిచేస్తోందని అన్నారు. నిన్న గాక మొన్న వచ్చిన ప్రాంతీయ పార్టీలతో పాటు బీజేపీ సైతం సొంత కార్యాలయ భవనాలను సమకూర్చుకున్నాయని చెప్పారు. ప్రాంతీయ పార్టీల ఆర్థిక స్థితిగతులు ఏవిధంగా ఉన్నాయో చూడాలని అన్నారు. దేశ భవిష్యత్తు కోసం ప్రణాళికా రచన ఈ ఆఫీసు నుంచే జరగబోతోందని చెప్పారు.

**కాంగ్రెస్ కార్యాలయ ప్రారంభోత్సవానికి కుటుంబ సమేతంగా వచ్చిన రేవంత్ రెడ్డి**

ఏఐసీసీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబసమేతంగా హాజరయ్యారు. గురు, శుక్రవారం రెండ్రోజులపాటు ఢల్లీలోనే ఉంటారు. అనంతరం విదేశీ పర్యటనకు బయలుదేరి వెళతారు. కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం కాంగ్రెస్ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ కార్యవర్గం కూర్పు, నామినేటెడ్ పదవుల భర్తీ వంటి అంశాలపై వారితో చర్చించనున్నట్లు సమాచారం. అలాగే పలువురు కేంద్ర మంత్రులను సీఎం కలవనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి వారితో మాట్లాడనున్నారు. కేంద్రమంత్రులను కలిసే సమయంలో సీఎం వెంట ఆయా శాఖల రాష్ట్ర మంత్రులు ఉంటారు. అనంతరం గురువారం రాత్రి ఢల్లీ నుంచి సింగపూర్ పర్యటనకు రేవంత్ రెడ్డి వెళతారు. సింగపూర్‌కు చేరుకున్న తర్వాత రేవంత్ బృందం శుక్రవారం అక్కడ జరిగే బిజినెస్ మీట్‌లో పాల్గొంటారు. పలువురు పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అవుతారు.

## ఢిల్లీ లిక్కర్ కేసులో
# మరోమారు కదలిక

**న్యూఢిల్లీ, :**

దేశ రాజధాని ఢల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సెగలు రేపుతోంది. ఆప్.. బీజేపీ, కాంగ్రెస్ మధ్య హైవోల్టేజ్ డైలాగ్ వార్ నడుస్తోంది. గెలుపే లక్ష్యంగా మూడు పార్టీలు సరికొత్త ఎత్తుగడలతో ముందుకు సాగుతున్నాయి.. అయితే.. ఢల్లీఅసెంబ్లీ ఎన్నికలకు ముందు మాజీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు మళ్లీ చిక్కులు ఎదురయ్యాయి. సరిగ్గా ఎన్నికలకు ముందు లిక్కర్ కేసు మళ్లీ కదలింది. ఢల్లీలిక్కర్ పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా విచారణకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి బుధవారం అనుమతి ఇచ్చింది. అయితే.. ప్రజా ప్రతినిధుల్ని విచారించాలంటే ముందస్తుగా అనుమతి ఉండాలంటూ గత నవంబర్‌లో సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే అనుమతి కోసం ఢల్లీలెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనాకి చాన్నాళ్ల క్రితమే ఈడీ లేఖ రాసింది. దానిపై ఆయన నిర్ణయం ఇప్పుడు తీసుకున్నారు. ఆ వెంటనే కేంద్రం కూడా ఇడి విచారణకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. కాగా.. 70 శాసనసభ స్థానాలు ఉన్న ఢల్లీలో ఫిబ్రవరి 5న ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడికానున్నాయి.. ఈ క్రమంలోనే.. ఢల్లీ లిక్కర్ పాలసీ కేసు విచారణకు కేంద్రం ఈడీకి అనుమతి ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. అయితే.. ఢల్లీలిక్కర్ కేసు సూత్రదారి, కింగ్‌పిన్ ఢల్లీ మాజీ సీఎం కేజ్రీవాలే అంటూ ఆరోపణలు వచ్చాయి. ఢల్లీ ఎక్సైజ్ పాలసీ 2021–22లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ కేసు నమోదు చేసింది.. ఈ కేసులో కేజ్రీవాల్ సహా పలువురిని ఈడీ అరెస్టు చేయడంతోపాటు విచారించింది.. కాగా.. 2024 మార్చి 21న కేజ్రీవాల్‌ను ఇఆ మనీ లాండరింగ్ కేసులో అరెస్టు చేసింది. ఇదే కేసులో జూన్ 26న అఃఎ కూడా రంగంలోకి దిగి అవినీతి కేసులో అరెస్టు చేసింది. చివరికి సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు కేజ్రీవాల్‌కు బెయిలిచ్చింది. ఈకేసులో మనీష్ సిసోడియా 17 నెలలపాటు జైల్లో ఉన్నారు. ఇప్పుడు తాజా ఈడీ విచారణకు అనుమతి నేపథ్యంలో.. ఢల్లీ రాజకీయాలు ఉత్కంఠగా మారాయి. మనీలాండరింగ్ కేసులో మనీష్ సిసోడియాను కూడా ఇఆ ప్రాసిక్యూట్ చేయబోతోంది.

# చంద్రబాబుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట

**న్యూఢిల్లీ :**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. స్కిల్ కేసులో బెయిల్ రద్దు చేయాలని గత ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బేలా త్రివేది నేతృత్వంలోని ధర్మాసనం కొట్టివేసింది. ఈ కేసులో ఇప్పటికే చార్జిషీట్ ఫైల్ చేశారని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు. చార్జిషీట్ దాఖలు చేసినందున బెయిల్ రద్దు పిటిషన్‌లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని జస్టిస్ బేలా త్రివేది వెల్లడిరచారు. 2023 నవంబర్‌లో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే బెయిల్‌ను రద్దు చేయాలంటూ అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంలో పిటిషన్ వేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన బెయిల్ రద్దు పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ ఈరోజు ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. అవసరం అయిన సందర్భంలో విచారణకు సహకరించాలని చంద్రబాబుకు సుప్రీం కోర్టు సూచించింది. అయితే ఈ కేసులో ఏపీ హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని జర్నలిస్టు ఇంప్లీడ్ పిటిషన్ వేయగా.. దాన్ని కొట్టివేస్తూ జర్నలిస్టుపై సుప్రీం ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'అసలు ఈ కేసుకు మీకు సంబంధం ఏంటి... మీరెందుకు ఇందులో జోక్యం చేసుకున్నారు' అంటూ జర్నలిస్టును కోర్టు మందలించింది. స్కిల్ కేసులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను సుప్రీం కోర్టు సమర్థించింది. ఆ బెయిల్‌ను రద్దు చేసేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. కాగా.. ఏపీ స్కిల్ కేసుకు సంబంధించి గత ప్రభుత్వం మాజీ సీఎం హోదాలో ఉన్న చంద్రబాబుపై అక్రమ కేసు బనాయించి జైలుకు కూడా పంపించిన విషయం తెలిసిందే. ఆనాటి నుంచి కేసు విచారణ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి గతంలో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలంటూ గత వైసీపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై సుప్రీంలో వాదనలు జరుగాయి. స్కిల్ కేసులో ఒక్క రూపాయి కూడా అవినీతి జరిగిందని అప్పటి సర్కార్ పేర్కొనలేదు. కావాలని కుట్ర పూరితంగా రాజకీయ కక్షలో భాగంగా చంద్రబాబుపై అవినీతి కేసును మోపింది. అక్రమ కేసును పెట్టి మరీ చంద్రబాబును జైలుకు తరలించారు. ఇదే పిటిషన్‌ను విచారణ జరిపిన ఏపీ హైకోర్టు.. నాడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంలో గత వైసీపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను తాజాగా సుప్రీం కోర్టు కొట్టివేసింది.

# కేంద్రమంత్రులతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ



దిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి శ్రీధర్‌బాబు.. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ప్రత్యేకంగా కలిశారు. తెలంగాణలో సెమీ కండక్టర్ల తయారీకి ముందుకొచ్చే పరిశ్రమలకు కల్పిస్తున్న ప్రోత్సాహకాలు, ఇతర అంశాలను కేంద్ర మంత్రికి శ్రీధర్ బాబు వివరించారు. రాబోయే రోజుల్లో ఈ రంగంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తుందని తెలిపారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. పలు ప్రముఖ సంస్థలు తెలంగాణలో తమ డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకొస్తాయని, ఇలాంటి తరుణంలో డేటా భద్రత కీలకంగా మారిందన్నారు. అందుకే 'నేషనల్ డిజాస్టర్ రికవరీ జోన్' ఏర్పాటు చేయాల్సి ఉందని ఈ అంశంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 24న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బయో ఏషియా సదస్సుకు హాజరు కావాలని కోరారు. ఇకపోతే మరో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కూడా మంత్రి కలిశారు. పలు అంశాలపై ఇద్దరు చర్చించారు.

# ఏపిలో కాంగ్రెస్ బలోపేతంపై చర్చించా

**ఇందిరాభవన్‌లో వైఎస్ పాదయాత్ర ఫోటోలు ఎంతగానో ఆకట్టుకున్నాయని షర్మిల పోస్ట్**

**న్యూఢిల్లీ, నినాదం:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై రాహుల్, వైఎస్ షర్మిల ఇద్దరూ చర్చించారు. అలాగే ఏపీ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చలు జరిపారు. అనంతరం కార్యాలయం ప్రారంభోత్సవంపై ఎక్స్ వేదికగా షర్మిల తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఏఐసీసీ కేంద్ర నూతన కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఆమె ఢల్లీకి చేరుకున్నారు. ఉదయం 10:30 గంటలకు జరిగిన కార్యక్రమంలో షర్మిలా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ అగ్రనేతలు, ముఖ్యమంత్రులు, మంత్రులు పెద్దఎత్తున హాజరయ్యారు. కాగా, ఏఐసీసీ కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం రాహుల్ గాంధీతో షర్మిల భేటీ అయ్యారు. 'ఢల్లీలోని కోట్లా రోడ్డులో ఆరు అంతస్తుల్లో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన కాంగ్రెస్ పార్టీ కొత్త కార్యాలయం 'ఇందిరా భవన్'ని అగ్ర నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఇలాంటి చారిత్రాత్మక కార్యక్రమంలో నేనూ పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా. ఈ ఆరు అంతస్తుల భవనంలో 140 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ చరిత్రకు సంబంధించిన అద్భుతమైన ఫోటోలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రకు సంబంధించిన ఫోటోలు కార్యాలయంలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది. పాదయాత్ర ఫోటోలు కొత్త కార్యాలయంలో పెట్టడం వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న గౌరవాన్ని తెలియజేస్తోంది. కొత్త ఏడాదిలో ప్రారంభించుకున్న ఈ నూతన భవనం నుంచే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందనే ధీమా వ్యక్తమవుతోంది' అంటూ ట్వీట్ చేశారు. బుధవారం ఉదయం ఏఐసీసీ నూతన కార్యాలయాన్ని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ప్రారంభించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నూతన భవనంలో పార్టీ జెండా ఎగురవేశారు. ఈ భవనానికి ఇందిరాభవన్‌గా నామకరణం చేశారు.

# మరింత కనిష్టస్థాయికి రూపాయి మారకం

అంతేకాకుండా, గతంలో 2023 ఫిబ్రవరి 6న రూపాయి 68 పైసలు తగ్గింది. ఇప్పుడు మళ్లీ ఆ స్థాయిలో క్షీణించి ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ వద్ద రూపాయి విలువ 86.70 స్థాయికి చేరింది. ఇది రూపాయి చరిత్రలో అతి కనిష్ఠ స్థాయిగా నిలిచింది. భారతీయ కరెన్సీ గత కొన్ని రోజులుగా డాలర్ ముందు నిలదొక్కుకోలేకపోతోంది. అమెరికా మార్కెట్‌లో ఉద్యోగ వృద్ధి అంచనాలకు మించి నమోదవడంతో డాలర్‌కు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. ఫారెక్స్ మార్కెట్ నిపుణుల అంచనా ప్రకారం, ఎగుమతుల కంటే దిగుమతులే అధికంగా ఉండటం, అంతర్జాతీయ మార్కెట్లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు రూపాయి పతనానికి ప్రధాన కారణాలుగా ఉన్నాయని చెబుతున్నారు.

ంబెనీ ఖీ।జీట: ఐజూతి ఆ।ల: ఏంటి భయ్యా.. ఆయనను కపిల్ దేవ్ అంత మాట అనేశాడు

రూపాయి పతనం భారత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపించే అవకాశం ఉంది. దిగుమతుల ఖర్చులు పెరగడం వల్ల ద్రవ్యోల్బణం మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇది సామాన్య ప్రజలకు నష్టాన్ని కలిగించే పరిస్థితి. మరోవైపు రూపాయి పతనంపై రాజకీయ ప్రకంపనలు కూడా రేగాయి. అధికార బీజేపీ మాత్రం రూపాయిని ప్రపంచవ్యాప్తంగా అత్యంత స్థిరమైన కరెన్సీల్లో ఒకటిగా చెబుతుండగా.. విపక్ష కాంగ్రెస్ దీనిపై విమర్శలు గుప్పిస్తోంది. దేశ ఆర్థిక పరిస్థితిని బీజేపీ పూర్తిగా విస్మరించిందని, రూపాయి విలువ మసిబూసి మారేడుకాయలా మారుతోంది అంటూ కాంగ్రెస్ సభ్యులు వ్యాఖ్యానించారు.

ఇకపోతే, ప్రస్తుత పరిస్థితుల్లో రూపాయి విలువను నిలబెట్టేందుకు ప్రభుత్వ విధానాలలో మార్పులు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఎగుమతులను ప్రోత్సహించే చర్యలు తీసుకోవడం, దిగుమతులపై నియంత్రణలు విధించడం వంటి చర్యలు రూపాయి విలువను కొంతవరకు స్థిరంగా ఉంచవచ్చు.



# కెటిఆర్‌కు సుప్రీంలో చుక్కెదురు

కేటీఆర్ పిటిషన్‌పై జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ ప్రసన్న ధర్మాసనం విచారణ జరిపింది. దీంతో ఆయనకు ఇక ఎసిబి విచారణ తప్పదు. అలాగే అరెస్ట్ చేయడం కూడా ఖాయమని అంటున్నారు. రాజకీయ కారణాలతోనే కేసు నమోదు చేశారని.. ప్రస్తుతం కేటీఆర్ విపక్షంలో ఉన్నారని ఆయన తరపు న్యాయవాది సుందరం సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపక్ష నేతగా ఉండటంతోనే కేసులు పెడుతున్నారని వాదించారు. అయితే.. ప్రతిపక్ష నేతగా ఉంటే కేసులు ఎదుర్కోవాలి కదా..? అని జస్టిస్ బేలా ఎం త్రివేది ప్రశ్నించారు. హైకోర్టు తీర్పులో తాము జోక్యం చేసుకోలేమంటూ పిటిషన్‌ను డిస్మిస్ చేశారు. పిటిషన్ వెనక్కి తీసుకుని.. మళ్లీ హైకోర్టును ఆశ్రయించేందుకు అవకాశం ఇవ్వాలని కేటీఆర్ తరపు న్యాయవాది కోరారు. పిటిషన్ విత్ డ్రా చేసుకునే అవకాశం కల్పించిన ధర్మాసనం.. మళ్లీ హైకోర్టుకు వెళ్లే స్వేచ్ఛ ఇవ్వలేమని స్పష్టం చేసింది. దీంతో పిటిషన్‌ను ఉపసంహరించుకుంటామని కేటీఆర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. విచారణలో భాగంగా కేటీఆర్ తరపున న్యాయవాది సిదార్థ వాదనలు వినిపించారు.

## ఈ ఫార్ములా కారు రేసు

కేసులో హెచ్‌ఎండీఏను, ఇతరులను పేర్కొనలేదని కేవలం ఇద్దరు అధికారులను, కేటీఆర్‌ను మాత్రమే నిందితులుగా చేర్చారని కోర్టు ముందు ప్రస్తావించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షసాధింపు కేసు అని.. కేటీఆర్ ఒక్క రూపాయి తీసుకున్నారని ఎవరూ చెప్పడం లేదని న్యాయవాది తెలిపారు. ఇలాంటప్పుడు అవినీతి నిరోధక చట్టంలోని 13(1)ఏ ఎలా వర్తిస్తుందని.. ఇందులో పీసీ యాక్ట్ 13(1ఎ) వర్తించనే వర్తించదని కేటీఆర్ తరపు న్యాయవాది వాదించారు. వెంటనే జోక్యం చేసుకున్న జస్టిస్ బేలా త్రివేది.. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఎలాంటి జోక్యం చేసుకోబోమని స్పష్టం చేశారు. దీంతో ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో కాస్త ఊరట లభిస్తుందని భావించిన కేటీఆర్‌కు ఎదురుదెబ్బే తగిలింది. సుప్రీం నిర్ణయంతో ఈ కేసులో ఏసీబీకి మరింత దూకుడు పెంచే అవకాశం ఉంది. అయితే కేటీఆర్ కంటే ముందే రాష్ట్ర ప్రభుత్వం కూడా సుప్రీంలో కేవియట్ పిటిషన్‌ను దాఖలు చేసింది. ఒకవేళ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే.. విచారణ సందర్భంగా ముందు తమ వాదనలు వినాలని తెలంగాణ ప్రభుత్వం కేవియట్ పిటిషన్‌ను ముందస్తుగానే దాఖలు చేసింది.

## హైకోర్టులో క్వాష్ పిటిషన్ నిరాకరణకు

గురైనప్పటికీ.. సుప్రీం స్టే విధిస్తుందని కేటీఆర్ భావించినట్లు తెలుస్తోంది. కానీ హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌లో తాము జోక్యం చేసుకునేది లేదని సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పడంతో ఏసీబీ మరోసారి నోటీసులు ఇస్తే ఆ విచారణకు కేటీఆర్ ఖచ్చితంగా హాజరుకావాల్సి ఉంటుంది. గతంలో ఈ కేసుకు సంబంధించి కేటీఆర్‌ను దాదాపు ఎనిమిది గంటల పాటు ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ అయిన నేపథ్యంలో.. మాజీ మంత్రి అరెస్ట్ తప్పదనే వార్తలు వినిపిస్తున్నాయి. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌తో పాటు, హెచ్‌ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్‌ను ఈడీ, ఏసీబీ అధికారులు విచారించిన విషయం తెలిసిందే. వీరి నుంచి పలు కీలక సమాచారాన్ని ఏసీబీ, ఈడీ అధికారులు రాబట్టినట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌కు మరోసారి నోటీసులు ఇచ్చేందుకు ఏసీబీ సిద్ధమైంది. ఆయనతోపాటు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలకు మరో సారి నోటీసులు ఇచ్చే యోచనలో ఉంది. సుప్రీంకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ కావడంతో నోటీసులపై ఏసీబీ ముందుకెళ్లే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ ముగ్గురిని ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే.





# నౌకాదళం మరింత బలోపేతం

'సముద్ర తీర రక్షణకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. గత పదేళ్లలో 33 యుద్ధ నౌకలు, ఏడు జలాంతర్గాములు నేవీలో చేరాయి. రక్షణరంగ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నాం. దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.25 లక్షల కోట్లు దాటింది. మన రక్షణ పరికరాలను 100కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, ఉగ్రవాదం నుంచి సముద్రతీరాలను రక్షించడంలో మనం ప్రపంచ భాగస్వామిగా మారాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు.ఐఎన్ఎస్ సూరత్.. పీ15బీ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేస్తున్న నాలుగో యుద్ధనౌక. ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక డిస్ట్రాయర్ యుద్ధ నౌకల్లో ఇదొకటి. ఇందులో స్వదేశీ వాటా 75 శాతం. ఈ యుద్ధ నౌకలో అధునాతన ఆయుధ–సెన్సర్ వ్యవస్థలు ఉన్నాయి. నెట్‌వర్క్ సెంట్రిక్ సామర్థ్యం దీని సొంతం.ఐఎన్ఎస్ నీలగిరి.. పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్టులో తొలి యుద్ధనౌక. శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో దీన్ని తయారుచేశారు. ఐఎన్ఎస్ వాఘ్ుషీర్.. పీ75 కింద రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. ఫ్రాన్స్‌కు చెందిన నేవల్ గ్రూప్ సహకారంతో దీన్ని అభివృద్ధి చేశారు.

## తెలంగాణ హైకోర్టు తాత్కాలిక
# సీజేగా సుజయ్‌పాల్

ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా బదిలీ అయ్యారు. 1964 జూన్ 21న జన్మించిన జస్టిస్ సుజయ్ పాల్ బీకాం, ఎంఏ, ఎల్ఎల్‌బీ పూర్తి చేశారు. 1990లో మధ్యప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నారు. పలు బ్యాంకులు, మానవ హక్కుల కమిషన్, బోర్డులకు సేవలందించారు. 2011 మే 27న మధ్యప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2014 ఏప్రిల్ 14న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసుతో 2024 మార్చి 21న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. తాజాగా హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు.

# తెలుగు రాష్ట్రాలకు కొత్తగా ఆరుగురు జడ్జిలు

**సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులకు జడ్జిలుగా పలువురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుకు నలుగురు, ఏపీ హైకోర్టుకు ఇద్దరి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుకు వై.రేణుక, నందికొండ నర్సింగరావు, తిరుమల దేవి, మధుసూదన్ రావు ఏపీ హైకోర్టుకు హరిహరనాథ శర్మ, యడవల్లి లక్ష్మణరావు పేర్లు సిఫార్సు చేసింది. జ్యుడీషియల్ ఆఫీసర్ల కోటాలో ఈ ఆరుగురు పేర్లను కొలీజియం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది.ఇదిలావుంటే తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్‌ను రాష్ట్రపతి నియమించారు.



# టీజీ ఎప్‌సెట్ షెడ్యూల్ రిలీజ్

బీఈ, బీటెక్, బీ ఫార్మసీ, ఫార్మ్ డీ వంటి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్‌సెట్ పరీక్షలను ఏప్రిల్, మే నెలలో నిర్వహించనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులకు సంబంధించి ఏప్రిల్ 29, 30 తేదీల్లో, ఇంజినీరింగ్ కోర్సులకు మే 2 నుంచి 5వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. టీజీ ఈసెట్ ప్రవేశ పరీక్షను మే 12, టీజీ ఎడ్‌సెట్‌ను జూన్ 1, టీజీ లాసెట్, ఎల్ఎల్ఎం కోర్సులకు జూన్ 6, ఐసెట్ పరీక్షలను జూన్ 8, 9 తేదీల్లో, టీజీ పీజీ ఈసెట్ పరీక్షలను జూన్ 16 నుంచి 19 వరకు, టీజీ పీఈసెట్ ప్రవేశ పరీక్షలను జూన్ 11 నుంచి 14 వరకు నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి ప్రకటించింది.

## ఇండియా కూటమిలో
# మొదలైన లుకలుకలు

భాజపాను ఓడిరచడమే తమ లక్ష్యమన్నారు. తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ అఖిలేశ్ యాదవ్ మాటలతో ఏకీభవిస్తున్నట్లు తెలిపారు. ఎన్సీపీ నేత శరద్‌పవార్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కేవలం పార్లమెంట్ ఎన్నికల వరకే ఇండియా కూటమి పొత్తు అని స్పష్టంచేశారు. రానున్న ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు సహా స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము ఒంటరిగానే పోటీ చేసే అవకాశం ఉందని ప్రతిపక్ష 'ఎంవీయే' కూటమిలోని శివసేన (యూబీటీ) ఇటీవల ప్రకటించింది. ఈ క్రమంలోనే ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ స్థాయి ఎన్నికల్లో పోటీకే 'ఇండియా' కూటమి ఏర్పడిరదని.. అసెంబ్లీ, స్థానిక ఎన్నికల గురించి తాము ఎప్పుడూ చర్చించలేదని పేర్కొన్నారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల విషయానికొస్తే.. అరవింద్ కేజ్రీవాల్ కు కూటమి పార్టీలు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. 'ఇండియా' కూటమి ఏర్పడినప్పుడు దేశ సమస్యలు, జాతీయ స్థాయి ఎన్నికల గురించి మాత్రమే చర్చ జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికలు, రాష్ట్ర ఎన్నికలు ప్రస్తావనకు రాలేదు' అని ముంబయిలో శరద్ పవార్ మీడియాతో మాట్లాడారు. ముంబయి స్థానిక ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలా? లేదా విడివిడిగానే బరిలోకి దిగాలా? అనేది నిర్ణయించేందుకు 8–10 రోజుల్లో ఎంవీయే పార్టీలు సమావేశమవుతాయని చెప్పారు. కూటమిలో తమ మధ్య సంప్రదింపులు కొనసాగుతున్నాయని వెల్లడిరచారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్‌కు ఎన్సీపీ(ఎస్పీ) మద్దతు ఇస్తుందని కాంగ్రెస్ చెప్పడాన్ని పవార్ తోసిపుచ్చారు. విపక్షాలన్నీ కలిసి కేజ్రీవాల్‌కు సాయం చేయాలన్నదే తన అభిప్రాయమని పేర్కొన్నారు. మహారాష్ట్రలో శరద్ పవార్ భిన్నమైన రాజకీయాలు చేశారని.. అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా విజయంతో వాటికి తెర పడినట్లయ్యిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. దీన్ని శరద్ పవార్ కొట్టిపారేశారు. హోంమంత్రి పదవి మర్యాదను కొనసాగించాలని హితవు పలికారు. భుజ్ భూకంపం సమయంలో తాను ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ.. అప్పటి ప్రధాని వాజ్‌పేయీ తనను విపత్తు ప్రతిస్పందన నిర్వహణ అథారిటీ వైస్ ఛైర్మన్‌గా నియమించారని గుర్తుచేశారు. ప్రస్తుత నేతల మధ్య సత్సంబంధాలు కొరవడ్డాయన్నారు. ఎన్డీయేకు మద్దతు ఇస్తారనే ఊహాగానాలపై స్పందిస్తూ. తమ పార్టీకి చెందిన ఒక్క ఎంపీ కూడా భాజపాతో వెళ్లేందుకు ఇష్టపడటం లేదన్నారు.

# సంక్రాంతి రైతుల జీవితాల్లో సరికొత్త కాంతిని నింపాలి

**జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ సాంబశివరెడ్డి**



**మంగపేట, జనవరి 15 ( నినాదం న్యూస్ ) :**సంక్రాంతి పండుగ రైతుల జీవితాల్లో సరికొత్త కాంతిని నింపాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. మండలంలోని అకినేపల్లి మల్లారంలో మంగళవారం మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా వివేక ఎఫ్ పి ఓ రైతు ఉత్పత్తిదారుల సంఘం, వికాస్ అగ్రి పౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ పల్లె తల్లి వంటిదని ఏ దేశమేగినా పల్లె మూలాలు మరవద్దని అన్నారు. సంక్రాంతి పండుగ అంటే రైతుల పండుగ అని సంక్రాంతి పర్వదినం రైతుల జీవితాల్లో కాంతిని నింపే విధంగా ప్రభుత్వాలు తోడ్పాటు అందించాలని ఆయన అన్నారు. గంగిరెద్దు రూపంలో ఉన్న నందీశ్వరునికి సాంబశివరెడ్డి దంపతులు సాంప్రదాయ బద్ధంగా హారతి ఇచ్చి ఆహారం తినిపించి నూతన వస్త్రాలు సమర్పించారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలి

**కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**



**పెద్దపల్లి జనవరి 15 నినాదం:** ప్రభుత్వం జనవరి 26 గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించే 4 నూతన కార్యక్రమాల ద్వారా పారదర్శకంగా అర్హులకు లబ్ది చేకూర్చాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష అన్నారు.పట్టణంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో బుధవారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు,నూతన రేషన్ కార్డుల జారీ,తదితర అంశాలపై నిర్వహించిన సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష,అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ కోయ శ్రీ. హర్ష మాట్లాడుతూ, రైతు భరోసా పథకానికి సంబంధించి ప్రతి మండలంలోని తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లు, మైనింగ్ అధికారులు సంయుక్తంగా పని చేసి పట్టా దార్,పాస్ పుస్తకాల డేటా,గూగల్ మ్యాప్,రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలిస్తూ భూ భారతి ధరణి నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలన్నారు. రాళ్లు రప్పలు ఉన్న భూములు,సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ, సేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు రైస్ మిల్,పెట్రోల్ బంక్, ఆహార శుద్ధి పరిశ్రమ,నాలా కన్వర్షన్ జరిగిన భూములు,లేఔట్ ఉన్నగ్రామాలు,ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తు భూములు,రోడ్ల భూములు,భవనాలు నిర్మించుకున్న భూముల,మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు,ఏడాదికి రూ,12,000 వేలు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని,2023-24 సం,రానికి 20 రోజులు పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు.ఈ పథకం కుటుంబం యూనిట్ గా అందించడం జరుగుతుందని, వ్యక్తిగతంగా అందించే పథకం కాదని అన్నారు. సామాజిక ఆర్థిక సర్వే కింద మన పెద్దపల్లి జిల్లాలో తేలిన ఆహార భద్రత కార్డులు లేని కుటుంబాలకు మండలాలలో ఎం.పీ.డీ.వో.లు, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని అన్నారు.గ్రామ లేదా వార్డు సభల ద్వారా అర్హులైన జాబితాన్ని ఆమోదింప చేసుకొని రేషన్ కార్డులను 75 గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల ప్రోసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్వహించిన సర్వేలో భూములు ఉన్న అత్యంత పేదలకు మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగు తుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను మరొకసారి పరిశీలించి గ్రామాల వారీగా అర్హులను ఎంపిక చేసుకొవాలని, ఎటువంటి ఒత్తిడులకు గురికాకుండా అత్యంత పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. జనవరి 23 లోపు గ్రామ సభల నిర్వహణ పూర్తి చేయాలని, గ్రామ సభ ఆమోదించిన తరువాత తుది జాబితా ఆన్ లైన్ లో జనవరి 25 సాయంత్రం లోపు నమోదు చేయాలని,జనవరి 26 నుంచి 4 పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య,జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి,జడ్పీ సీ.ఈ.వో.నరేందర్,జిల్లా కోపరేటివ్ అధికారి శ్రీ.మాల తదిమండలాలలో ఎంపీడీవోలు, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని అన్నారు.గ్రామ లేదా వార్డు సభల ద్వారా అర అధికారి శ్రీ. మాల,ఆర్డీవో గంగయ్య,మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,తహసిల్దార్ రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

**LOSS OF PASSPORT**

I, **MOHAMMED ILYAS,** S/o: **Mohammed Abdul Mateen,** R/o. H.No.14-8-275, Charbouli, Warangal City & Dist-506002, T.S. I Lost my Original Passport at Warangal Railway Station, bearing No. **S7387847** valid upto 11-11-2028. While travelling from Secunderabad to Warangal. If anybody found Please inform to me. **Cell No: 8801791746.**

UNITY
**Unity Small Finance Bank Limited**
**సవరణ ప్రకటన**

తేది: 10.01.2025న ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ & నినాదం, హైదరాబాద్‌లలో ప్రచురించిన యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క స్వాధీనతా నోటీసు ప్రకటనను రెఫర్ చేయడమైనది. యునిక్ ఆస్టియో జోన్ (రుణగ్రహీత) రుణ ఖాతా నెం. CFSLHYDLOAN000005001955కు సంబంధించి భౌతిక స్వాధీనతా తేది: 06.01.2024కు బదులుగా 06.01.2025గా చదువుకోవలెను & Payzigo ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత) రుణ ఖాతా నెం. USFBHYDLOAN000005014824 కు సంబంధించి లాంఛనముగా స్వాధీనతా తేది: 08.01.2024కు బదులుగా 08.01.2025గా చదువుకోవలెను.

ప్రదేశము: హైదరాబాద్ తేది: 16.01.2025
సం/- (అధీకృత అధికారి)
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

**IN THE COURT OF THE I JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: MALKAJGIRI.**
**O.S.NO.5 OF 2025**

**Between:**
Lawrence Quadros and others .....Plaintiffs
**AND**
The Mandal Revenue Officer Malkajgiri Mandal and others .....Defendants

To
1. The Mandal Revenue Office, Kapra Mandal,FHP7+XJ9, Sai Priya Colony, Kapra Secunderabad, Telangana-500094.
2. All Concerned.


It is hereby informed that the plaintiffs above named have filed O.S.No. 5 of 2025 declaring them as the legal heirs of late Winnifred Nancy Quadros R/o. 38-29/35, Sunny Cottage, Telecom Colony, Sri Vidya School Lane, Sainikpuri, Hyderabad-500 094 who expired on 30.11.2021, at 38-29/35, Sunny Cottage, Telecom Colony, Sri Vidya School Lane, Sainikpuri, Hyderabad-500094 registered on 27.12.2021 vide Registration no. 1978 and for other reliefs.

Any person or persons, having any objection may cause their appearance before the Hon'ble I Junior Civil Judge, Medchal-Malkajgiri District, at Kushaiguda, on 03.02.2025 at 10.30 a.m. failing which the Hon'ble Court may pass appropriate orders.

**VENKATA RAMANA PERI**
Advocate
Flat No.102, Narven's Vaishno Sudham
6-3-1089 & 1089/A,
Gulmohar Avenue
Somajiguda,
Hyderabad-500 082

# కోరలు చాస్తున్న క్షయ...

- **పెరుగుతున్న క్షయ బాధితులు...**
- **కట్టడికై ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు..**
- **నియంత్రణకై వందరోజుల కార్యక్రమం...**



**కోదాడ,జనవరి 13 (నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లాలో క్షయ వ్యాధి (టీబీ) చాపకింద నీరులా విజృంభిస్తోంది.గతేడాది జిల్లాలో 2,224 కేసులు నమోదు కాగా.. ఈ ఏడాది ఇప్పటికే 1,644 మంది వ్యాధిగ్రస్తులు ఉన్నట్లు అధికారికంగా గణాంకాలు తెలుపుతున్నాయి. ఈ లెక్కన జాతీయ సగటుతో పోల్చితే జిల్లాలో టీబీ కేసులు అధికంగా నమోదవుతున్నట్లు తేలింది. దీంతో కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన తొమ్మిది జిల్లాల్లో సూర్యాపేట ఒకటిగా నిలిచింది. ఈ మేరకు జిల్లాలో ఈ నెల 7 నుంచి మార్చి 16 వరకు వంద రోజుల విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. వంద రోజుల్లో మొత్తం 162 ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేసి వ్యాధిగ్రస్థులను గుర్తించడం, సత్వర వైద్య సేవలను అందించడం, నిక్షయ్ పోషణ్ యోజన, ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాల కింద పౌష్టికాహారం అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. జిల్లాలో నెలకు కనీసం 2,300 టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని లక్ష్యం విధించారు. ఇప్పటివరకు నాలుగు ప్రత్యేక శిబిరాలను పూర్తి చేశారు మొత్తం క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు జిల్లా అధికారులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నారు...

**వీరికే అధికం**

టీబీ అధికంగా కెమికల్స్, కాటన్ పరిశ్రమల్లో పనిచేసే కార్మికులతో పాటు బీడీ, చుట్ట, సిగరెట్, గంజాయి తాగే వారిలో అధికంగా సోకుతుంది.అలాగే బీడీలు చుట్టే కార్మికులు, మురికి వాడల్లో నివసించే పేదలు, అతిగా మద్యం తాగే వారికి, కేన్సర్, హెచ్ఐవీ, ఎయిడ్స్, షుగర్ వ్యాధిగ్రస్తులకు సైతం సోకుతుందని వైద్యులు చెబుతున్నారు.

**వంద రోజుల కార్యక్రమం**

జిల్లాలో క్షయ వ్యాధి వేగం గా పెరుగుతుండడంతో నియంత్రణకు వైద్యాధికా రులు గతేడాది డిసెంబర్ 7వ తేదీ నుంచి 100రోజులు కార్యక్రమం తలపెట్టారు. ఇందులో భాగంగా ప్రత్యేక వాహనంలో ఆయా ప్రాంతాలకు వెళ్లి విస్తృతంగా క్షయ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నా రు. వ్యాధి నిర్ధారణ అయితే వెంటనే మందులు అందజేస్తున్నారు.

**లక్షణాలు ఇవీ..**

రెండు వారాలకు మించి దగ్గు, దగ్గినప్పుడు తెమడ రావటం, తెమడలో రక్తం పడటం, సాయంత్ర వేళల్లో జ్వరం రావటం, వేగంగా బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లి తెమడ పరీక్ష చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వైద్య పరీక్షలో పాజిటివ్ అని తేలితే వెంటనే వైద్యుడిని సంప్రదించి మందులు వాడాలని చెబుతున్నారు.

UNITY
**Unity Small Finance Bank Limited**
కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, శాంటాక్రుజ్ (ఈ), ముంబయి-400098

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీనా జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదార్లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) [illegible]

| | |
|---|---|
| 1. SAMTEL ఏవియానిక్స్ 2. సర్వద ప్రదీప 3. చదలవాడ ఖవన్ బాబు 4. [illegible] రుణఖాతా నెం. USFBHYDLOAN000005011734 USFBHYDLOAN000005014328 స్వాధీనతా రకం: లాంఛనముగా స్వాధీనతా తేది: 09.01.2025 | డిమాండ్ నోటీస్ తేది: 14.10.2024 తేది: 03.10.2024 నాటికి రూ. 3,07,72,048.64/- [illegible] |
| [illegible] | |
| 1. కుమార్ ఫిష్ మార్కెట్ 2. [illegible] 3. [illegible] రుణఖాతా నెం. USFBHYDLOAN000005014537 స్వాధీనతా రకం: లాంఛనముగా స్వాధీనతా తేది: 10.01.2025 | డిమాండ్ నోటీస్ తేది: 08.10.2024 తేది: 08.10.2024 నాటికి రూ. 12,96,692.28/- [illegible] లక్షల తొంభై ఆరు వేల ఆరు వందల తొంభై రెండు మరియు పైసలు ఇరవై ఆరు మాత్రమే) ప్లస్ వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు |
| తనఖా ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి (ల) వివరణ ఆస్తి(లు): భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో బ్లాక్ నెం. 2 క్రింద రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా బిబినగర్, యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మండలం మరియు గ్రామం, గాంధీ విగ్రహం నుండి భువనగిరి రోడ్డు వరకు సర్వే నెం. 1027 & 1028లో మొత్తం 156 చ.గ.లు లేదా తత్సమానమైన 130.47 చ.మీ.ల విస్తీర్ణములో ఓపెన్ యార్డు మరియు ఒక బెడ్ రూమ్, పూజ గది, ఒక హాల్, కిచెన్ (770 చ.అ.లతో ఆర్‌సిసి రూఫ్ కలిగి మరియు 11 సం॥ల క్రితం నాటి) కలిగి ఇ.నెం. 2-79/1తో గల గృహము యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) తూర్పు: 12' వెడల్పు రోడ్డు, పడమర: 12' వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఇ.నెం. 2-79తో కె. కృష్ణ, దక్షిణం: 2-80తో వనం లక్ష్మయ్య. | |

తేది: 16.01.2025, ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి-యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# సంక్షేమ పథకాల సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలి

**కలెక్టర్ కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, (నినాదం న్యూస్):** ప్రభుత్వం జనవరి 26 నుండి అమలుచేయనున్న 4 సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తిచేయాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ జిల్లా ఉన్నతఅధికారులతో టెలికాన్ప రెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం విధి విధానాలు జారీచేసిందన్నారు. పథకాల అమలుపై అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రైతు భరోసా క్రింద ప్రభుత్వం వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు సంవత్సరా నికి 12వేలు ఇవ్వనుందని అన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించా లన్నారు. ఆర్ఐ, ఏఇఓలు క్షేత్ర తనిఖీలు చేసి, వ్యవసాయ యోగ్యం, వ్యవసాయ యోగ్యంకాని భూముల గుర్తింపుచేయాలన్నారు. నివేది కలకు ఒక ఫార్మాట్ రూపొందించి, క్షేత్ర అధికారులకు అం దజేయాలన్నారు. నేటి నుండి (గురువారం) నుండి సర్వే ప్రారంభించి, ఈ నెల20లోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టా లన్నారు. ఈనెల 21 నుండి గ్రామ సభల /మున్సిపల్‌వార్డ్‌లలో సభల నిర్వహణకు కార్యాచరణ చేయాలన్నారు. గ్రామ సభల్లో గ్రామ కార్యదర్శి తోపాటు, సంబంధిత శాఖ అధికా రులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. విధి విధానాలు ఖచ్చితంగా పాటించాలని, వీడియో గ్రఫీ చేయాలని కలెక్టర్ అన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబం ధించి సంవత్సరానికి 12 వేలు, రెండు విడతలుగా లబ్ధిదా రులకు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్,లక్ష్మి కిరణ్,ఆర్డీఓలు మహేశ్వర్, రమేష్, మున్సిపల్ రెవిన్యూ అధికారులు, ఎంపీడిఓలు తదితరులు పాల్గొన్నారు.

# అపార్ కార్డ్‌పై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలి

**టిజిపిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధు**



**పెద్దపల్లి రూరల్ జనవరి 15 నినాదం):** అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో ఎయిడెడ్ పాఠశాలలలో,కాలేజీలలో అపార్ కార్డు గురించి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన కల్పించాలని,తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు అన్నారు.పెద్దపల్లి జిల్లా పరిధిలోని బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దార మధు మాట్లాడుతూ,అపార్ అంటే ఆటో మేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ అని తెలిపారు.దీనిని కేంద్ర ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేస్తున్నారని అన్నారు.అందరికి ఆధార్ కార్డు ఉండి దానిలో 12 అంకెల నంబర్ ఉంటుందని ఆ నంబర్ కొడితే అందరి బయోడేటా తెలుస్తాయని అన్నారు.అలాగే పాన్‌కార్డుతో ఆర్థిక లావాదేవీలు తెలుస్తాయని,ఆధార్ కార్డు దేశ పౌరునిగా ఏ విధంగా గుర్తింపునిస్తుందో అలాగే విద్యార్థులకు కూడ కేజీ టు పీజీ వరకు ప్రైవేటు ప్రభుత్వ కాలేజీ యూనివర్సిటీలలో జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో వారికి ఒక ఐడి కార్డు ఎలా జారీ చేస్తారో ఆ ఐడికార్డు పేరే అపార్ అంటారని తెలిపారు. దీని వల్ల విద్యార్థులకు చాలా వరకు బెనిఫిట్స్ జరుగుతాయని అన్నారు.అవి ఏంటంటే ఆన్లైన్లో ఏదైనా అప్లై చేయాలంటే అన్ని సర్టిఫికెట్స్ తో వెళ్లాలి,ఏదైనా ఉద్యోగానికి వెళ్లాలంటే అన్ని సర్టిఫికెట్స్ తో ఉన్న ఒక ఫైల్ తో వెళ్లాలి ఏదైనా సర్టిఫికెట్ ఎక్కడైనా పోతుందేమోనని భయంతో జాగ్రత్తగా వెళ్తామని,భౌతికంగా మన వద్ద ఉండవలసినది ఇలాంటి సందర్భాల్లో మన సర్టిఫికెట్స్ పోగొట్టుకున్న వాటిని ఈ అపార్ట్ కార్డు ద్వారా పొందవచ్చు నని దార మధు తెలిపారు. భౌతికంగా, ఫిజికల్ గా ఎలాంటి సర్టిఫికెట్స్ వెంట తీసుకు వెళ్లకుండా అపార్ కార్డు నెంబర్ ఇస్తే ఉద్యోగాలకు, పాఠశాల, కాలేజీ,యూనివర్సిటీలలో మార్చుకొనుటకు సులువుగా ఉంటుందన్నారు.భవిష్యత్తులో విద్యార్థులకు ఈ అపార్ కార్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.బర్త్ సర్టిఫికెట్స్ లో వారి పేర్లు తప్పుడుగా నమోదు కాబడి స్టడీ సర్టిఫికెట్స్‌లో తప్పుగా పడిన పేర్లు సవరణ చేసుకోవడానికి ఈ అపార్ కార్డు ఉపయోగపడుతుందని తెలిపారు.ప్రతి తల్లిదండ్రులు, విద్యార్థులు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ తో,కరస్పాండెన్స్‌తో సహకరించాల్సిన అవసరం ఉందన్నారు.పోయిన సర్టిఫికెట్లను తిరిగి పొందటానికి ఈ అపార్ కార్డు ఎంతో ఉపయోగ ఉంటుందని అన్నారు.అపార్ ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేక ఐ.డి.గా జీవితాంతం ఉపయోగపడుతుందన్నారు. జాతీయ విద్యా విధానం 2020 లో కేంద్ర విద్యా విధాన పరిషత్ అన్ని రాష్ట్రాలలోనూ ఈ అపార్ కార్డును పాస్ చేయించిందని అన్నారు.ఆధార్,బర్త్, స్కూల్ సర్టిఫికెట్స్ లో తప్పులు లేకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని దార మధు తెలిపారు.ఈ కార్యక్రమంలో టి.జి.పి.ఏ.జిల్లా నాయకులు సుంచు మల్లేశం,కాల్వ కుమార్,పేరెంట్ వడ్కాపురం రవి.తదితరులు పాల్గొన్నారు.

# బీజేసఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, జనవరి 15(నినాదం ):** నల్లబెల్లిలోని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగృహంలో భారత జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ (బీజేసఫ్ )వరంగల్ జిల్లా అధ్యక్షులు తడిగొప్పుల మల్లేష్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను బుధవారం ఆవిష్కరించడం జరిగింది.నర్సంపేట మాజీ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంహాత్సరం సందర్బంగా నియోజకవర్గం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కన్వీనర్, నల్లబెల్లి, నెక్కొండ, మండల పార్టీ అధ్యక్షులు, నల్లబెల్లి మాజీ వైస్ ఎంపీపీ, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచులు, బిజెఎస్ఎఫ్ నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# పటోళ్లతోనే జైళ్ల సంస్కరణ


ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో జైళ్ళశాఖలో సంస్కరణాలయలను తీర్చిదిద్దడంలో విశ్రాంత జైళ్ళశాఖ అదనపు ఐ.జి.నర్సింహ్మారెడ్డి పాత్ర మరువలేనిది. జైళ్లశాఖలో ఖైదీల సత్ప్రవర్తనకు, జైలు సిబ్బంది క్రమశిక్షణకు ఎన్నో విధాలుగా అనేక మైన మార్పులకు శ్రీకారం చుట్టి అందరి మెప్పు పొందారు. తెలుగు రాష్ట్రాల జైళ్లు పొరుగై రాష్ట్రాల జైళ్ళకు దశ దిశ నిర్దేశించారు. నవంబర్ 10న 1952లో పటోళ్ల నర్సింహ్మారెడ్డి రంగారెడ్డి జిల్లాలో జన్మించారు. వ్యవసాయ కుటుంబమయిన కష్టపడి చదివి జైళ్ళశాఖలో 1979లో చంచల్గూడ కేంద్రకారాగారానికి మొట్టమొదటి సారిగా ఉప పర్యవేక్షణాధికారిగా జైళ్లశాఖలో ఉద్యోగంలో చేరారు. ఉద్యోగంలో చేరినప్పటి నుంచి ఏదో చేయాలని, పది మందిలో శభాష్ అనిపించుకోవాలని, ఖైదీలు ఒక సారి నేర ప్రవృత్తిలో అడుగు పెడితే మళ్ళీ నేరం చేయకుండా... క్షణికావేశంలో నేరాలకు పాల్పడితే... మళ్ళీ వారిని సత్ప్రవర్తన ఖైదీలుగా తీర్చిదిద్దడంలో చేసిన కృషి మరువలేనిది ఆయన మంచితనం. చురుకుతనం విధినిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా ముందుకు సాగిపోవడంతో అతను అంచెలంచలుగా జైళ్లశాఖలో ఉన్నత అధికారిగా ఎదిగారు. 1983లో ముషీరాబాద్ సెంట్రల్ జైలు పర్యావేక్షణాధికారిగా, 1993లో డి.ఐ.జి.గా పదోన్నతి పొందారు. 2001లో అదనపు ఐ.జి.పి.గా పదోన్నతి పొంది... 2010లో పదవీ విరమణ పొందారు.


చర్లపల్లి సెంట్రల్ జైలు, విశాఖపట్నం సెంట్రల్ జైలు, శ్రీకాకుళం జిల్లా జైలు కొత్తగా నిర్మాణాలు ఈయన హయాంలోనే జరిగాయి. జిల్లాల వారీగా అనేక సబ్జైలను నిర్మించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఆయా జైళ్ళను ఆధునీకరించేందుకు 2002 సంవత్సరంలో 90 కోట్ల రూపాయలను కేంద్రం నుంచి విడుదల చేయించడంలో నరసింహారెడ్డి ముందుండినారు. చర్లపల్లి కేంద్ర కారాగారం 2000 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అప్పటి హెూం మంత్రి పలిమినేటి మాధవరెడ్డి ప్రారంభించారు. దిశ దశ నిర్దేశించి ప్లానింగ్ వేసింది అంతా నరసింహారెడ్డితో పాటు మరికొంత మంది జైళ్ళశాఖ అధికారులు అని చెప్పవచ్చును. జీవిత ఖైదీలు విడుదల చేయడంలో విధివిధానాలు మార్గదర్శకాలు రూపొందించింది నరసింహారెడ్డి. ఖైదీల సంక్షేమం, జైలు సిబ్బంది సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను నిర్వహించి అందరి మన్ననలు పొందారు. ఖైదీల ఉపాధి కోసం 2009లో కడపలో మొట్టమొదటగా పెట్రోల్ బంకును ప్రారంభించారు. రాష్ట్రపతి అవార్డును అందుకున్నారు. తమిళనాడులో జైళ్ళశిక్షణాలయం రికా నుంచి అవార్డు అందుకున్నారు. జైళ సంస్కరణల కోసం దేశ విదేశాలలో అధ్యయనం చేసినారు. ముషీరాబాద్ జైలులో రాజకీయ ఖైదీలు ఆందోళనలు నిరాహార దీక్షలు తరచూ చేస్తుండేవారు. వారిని సముదాయించడం మామూలు విషయం కాదు. జైలులో అంతరాష్ట్ర ఖైదీలు, నక్సలైట్ ఖైదీలు, ఐఎస్ఐ ఉగ్రవాద ఖైదీలు, డెకాయిట్లు ఆయా కేసులలో వచ్చే ఖైదీలను కంట్రోల్ చేయడం కత్తి మీద సామే. తరచుగా జైలు అధికారులపై ఖైదీలు దాడులు చేయడం. జైలశాఖలో సర్వసాధారణమైంది. నరసింహారెడ్డి జైలు శాఖ సర్వీసులో సంస్కరణలు చేపట్టి అప్పటి ప్రభుత్వాల ఖైదీల మన్ననలు పొంది చెరగని ముద్ర వేసుకున్నారు. జైల శాఖలో ఎంతోమంది ఉద్యోగరీత్యా వస్తుంటారు... పోతుం టారు... కానీ నరసింహారెడ్డి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. జైలు ఉన్నంత వరకు ఆయన పేరు పదిలంగా ఉంటుంది. ఆయన మరణ వార్త జైలశాఖలో విషాదం నింపింది. ఆయన ఎంతో మందికి ప్రేరణ కల్పించారని విశ్రాంత ఐజి ఆకుల నరసింహ తెలుపుతూ కన్నీరు విలపించారు.



**- దామరపల్లి నరసింహ్మారెడ్డి,**
**చరవాణి: 9581358696**

# వీరన్న ఆలయానికి పోటెత్తిన భక్తజనం









**భీమదేవరపల్లి జనవరి 15 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ లో సంక్రాంతి పండుగ సందర్భంగా కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో జరుగుతున్న జాతర బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్, వర్దన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, కొత్తపల్లి గ్రామానికి చెందిన ఐపీఎస్ అధికారి సాయికిరణ్ తదితరులు ఉత్సవాల్లో పాల్గొన్నారు. కోరిన కోర్కెలు తీర్చే వీరన్నకు కోడెను కట్టి మొక్కులు సమర్పించారు. 18వ వరకు జాతర వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.

**విద్యుత్ కాంతులతో వీరన్న ఆలయం**

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి చెందిన శ్రీ వీరభద్ర స్వామి ఆలయం విద్యుత్ కాంతులతో సుందర దృశ్యంగా కనిపిస్తుంది. మంగళవారం ఆలయంలో మకర సంక్రాంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల జిల్లాలే కాకుండా మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు. ఈరోజు రాత్రి పెద్ద సంఖ్యలో భక్తులు బ్రహ్మోత్సవాలలో పాల్గొనేందుకు తరలి వస్తున్నారు.

**జాతరకు కదిలిన కొత్తపల్లి రథాలు**

కొత్తకొండ జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీవీరభద్ర స్వామి ఆలయం చుట్టూ బండ్లు తిరిగే కార్యక్రమం జరుగుతుంది. ప్రతి ఏటా ఉత్సవాలలో భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామస్తులు ఎడ్లబండ్ల రథాలతో తరలివచ్చి భద్రకాళీ సమేత వీరభద్రస్వామిని దర్శించుకుంటారు. 57ఏండ్ల సంప్రదాయం ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. సంక్రాంతి రోజు ఆలయం చుట్టూ ఎడ్లబండ్లతో ప్రదక్షిణలు చేస్తారు. సుమారు 70 రథాలు జాతరకు కదిలాయి. దారివెంట బండ్లను ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూషన్స్ అసోసియేషన్ 2వ మహాసభలు




**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూషన్స్ అసోసియేషన్ 2వ మహాసభ హైదరాబాద్‌లోని మౌలాలి హౌసింగ్‌బోర్డ్‌లోని కలర్ ఫంక్షన్‌హాల్‌లో విజయవంత మైనది మిడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వనమల సత్యం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడలి రాంప్రసాద్‌రావు రాష్ట్ర కోశాధికారి ఉప్పు రాజేందర్ కర్ణాటక రాష్ట్రం నుండి ప్రశాంత్, బూపేష్ కరీంనగర్ అధ్యక్షులు పెద్ది లక్ష్మీనారాయణ సెక్రటరీ పచ్చునూరి రాజేందర్ క్యాషియర్ సాయికృష్ణ ఈసీఐఎల్ నుడి వెంకట్రమణ శ్రీను దశరథ్ vrsdsp గంగాధర్ 33 జిల్లాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు గ్రేటర్ హైదరాబాద్ సిటీ అధ్యక్షులు పేపర్ బాయ్స్ న్యూస్ పేపర్ వండర్స్ డిస్టిబూటర్స్ అధిక మొత్తం 800 మందీ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది

**బీసీ రిజర్వేషన్లు ఖరారు కాగానే ఎన్నికలు: కొత్తకొండ వీరన్న దర్శించుకున్న మంత్రి పొన్నం**





**భీమదేవరపల్లి జనవరి 15 (నినాదం న్యూస్):** బీసీ రిజర్వేషన్ల కోసం వేసిన డెడికేషన్ కమిటీ నివేదిక రాగానే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. స్థానిక ఎన్నికలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ప్రసిద్ధ కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో జరుగుతున్న జాతర బ్రహ్మోత్సవాలలో ఆయన పాల్గొన్నారు. స్వామివారి దర్శనం చేసుకొని అనంతరం మీడియాతో మాట్లాడారు. త్వరలోనే రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికలు వెళ్తామని, నాయకులు సిద్ధంగా ఉండాలన్నారు. కొత్తకొండ మండలం చేస్తున్నామని, ఈ ప్రాంత అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేశామన్నారు. పీవీ గ్రామం వంగర, ముత్తారం త్రికుటేశ్వరాలయం అభివృద్ధి పనులు పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఆలయ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఈవో కిషన్ రావు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోహన్ భగవత్ వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయి

**రామమందిర నిర్మాణం రోజే నిజమైన స్వాంత్ర్యం అంటారా**
**కాంగ్రెస్ ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవంతో రాహుల్ విమర్శలు**

అయోధ్యలో రామమందిరం ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. వీటిని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. తాజాగా ఆ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. భాగవత్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయని అన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ నూతన ప్రధాన కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. దీనికి ఇందిరాభవన్ గా నామకరణం చేశారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ చీఫ్‌పై ధ్వజమెత్తారు. 'దేశంలో రెండు సిద్ధాంతాల మధ్య యుద్ధం జరుగుతోంది. ఒకటి మా రాజ్యాంగ సిద్ధాంతం, మరొకటి ఆర్ఎస్ఎస్ భావజాలం. 1947లో దేశానికి స్వాతంత్ర్యం రాలేదంటూ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ దేశ ప్రజలందరినీ అవమానించారు. బ్రిటీష్ వారిపై పోరాడిన యోధులందరినీ ఆయన కించపరిచారు. ఆయన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయి. ఇకనైనా ఇలాంటి పిచ్చి మాటలు వినడం ఆపాలి' అని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ నేతలు తమ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని ఆయన ఈసందర్భంగా గుర్తు చేశారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసేవారిని ఆపగలిగేది తమ పార్టీ మాత్రమేనని అన్నారు. తమ పోరాటంలో న్యాయం ఉందని, దాన్ని కొనసాగిస్తామని వెల్లడిరచారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ తీరుపైనా రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే అసెంబ్లీ ఎన్నికల సమయానికి మహారాష్ట్రలో ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. దానికి సంబంధించిన సమాచారం ఇచ్చేందుకు ఈసీ నిరాకరిస్తోంది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం ఈసీ బాధ్యత. మన ఎన్నికల వ్యవస్థలో తీవ్రమైన సమస్యలు ఉన్నాయని రాహుల్ ఆరోపించారు. అనంతరం నూతన ప్రధాన కార్యాలయం గురించి స్పందిస్తూ.. ఈ కొత్త భవనం కాంగ్రెస్ కార్యకర్తల రక్తంతో రూపుదిద్దుకుంది. ఇది ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు చెందుతుందని పేర్కొన్నారు. ఏఐసీసీ నూతన కార్యాలయం ప్రారంభమైంది. బుధవారం ఉదయం పార్టీ అగ్రనేత సోనియా గాంధీ ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నూతన భవనంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ భవానానికి ఇందిరాభవన్‌గా నామాకరణం చేశారు. నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ, కెవెస్ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్య 1947లో రాలేదని, రామ్ మందిర్ నిర్మాణం జరిగినప్పుడే వచ్చిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారని, దేశంలో రెండు భావజాలాలు ఉన్నాయని, అందులో ఒకటి రాజ్యాంగబద్ధమైన భావజాలం తమదని, మరొకటి ఆర్ఎస్ఎస్ భావజాలమని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ భావజాలంలో పెద్ద, చిన్న కులాలు, తర తమ బేధాలు ఉండవని, రాజ్యాంగంలో అదే రాసి ఉందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆర్ఎస్ఎస్‌లో పూర్తిగా కేంద్రీకృతమైన విధానాలు, నిర్ణయాలు ఉంటాయన్నారు. మోహన్ భగవత్ రాజ్యాంగం చెల్లుబాటు కాదని చెబుతున్నారని, బ్రిటీష్ మీద జరిగిన పోరాటాన్ని గుర్తించడం లేదని విమర్శించారు. వారికి త్రివర్ణ పతాకంపై గౌరవం లేదని, రాజ్యాంగ విలువలపై నమ్మకం లేదని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయేనని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ భావజాలం ఇవాళ్టిదో.. నిన్నటిదో కాదని.. వేల సంవత్సరాల ఆర్ఎస్ఎస్ ఐడియాలజీని వ్యతిరేకిస్తూ వేల ఏళ్లుగా మా ఐడియాలజీ కొనసాగుతూ వచ్చిందని అన్నారు. గురునానక్, గౌతమ బుద్ధుడు, కృష్ణుడు.. వీళ్లంతా ఆర్ఎస్ఎస్ ఐడియాలజీనా.. అని ప్రశ్నించారు. ఈ కొత్త భవనం కాంగ్రెస్ భావజాలానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ భవనంలో ఉన్న అందరూ ఆ భావజాలాన్ని కాపాడేవారేనని.. బీజేపీకి లొంగిపోయేవారు కాదని అన్నారు. ఈ భవంతి బయట మిలియన్ల కొద్దీ ప్రజలు మన భావజాలానికి మద్దతుగా ఉన్నారని, ఈ భావజాలం దేశం నలుమూలలకు మరింతగా విస్తరించాలని రాహుల్ గాంధీ పిలుపిచ్చారు. ఆ తర్వాత ఢల్లీలో కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యాలయం గురించి స్పందిస్తూ.. ఈ కొత్త భవనం పార్టీ కార్యకర్తల రక్తంతో రూపుదిద్దుకుంది అన్నారు.. ఇది ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు చెందుతుంది అని రాహుల్ గాంధీ వెల్లడిరచారు.





## సంక్రాంతి పండగంటే.. పందాలేనా..!

సంక్రాంతి క్రమంగా కళావిహీనం అవుతుందా అన్న ఆందోళన కలుగుతోంది. పందాలు, తాగుడు, జూదాలు ఇవే సంక్రాంతి అన్నట్లుగా పండగలు సాగుతున్నాయి. ముఖ్యంగా గోదావరి జిల్లాల్లో ఏటా వివిధ రకాల పందాలు యధావిధిగా సాగాయి. కోడి పందాలు,జూదాలు సాగాయి. మద్యం ఏరులై పారింది. తెలంగాణ లో సైతం మద్యం ఏరులై పారింది. మటన్ చికెన్ ధరలకు రెక్కలు వచ్చాయి. ఏటేటా సంక్రాంతికి ధరలు పెరుగుతూనే ఉన్నాయి. కోళ్లు, గొర్లు, మేకల పెంపకం తగ్గడంతో పాటు ఉత్పత్తి తగ్గుతూ వస్తోంది. దీంతో ధరలు పెరుగుతున్నాయి. పంటలు, జంతువుల పెంపకంపై ఆసక్తి తగ్గుతోంది. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగాల వైపు చూస్తున్నారు. అలా కాకుండా సొంతంగా వ్యాప్యారం చేసుకోవాలన్న స్పృహ కోల్పోతున్నారు. దీంతో తినేవారు ఎక్కువై..ఉత్పత్తి చేసే వారు తగ్గుతున్నారు. ఈ రంగంలో ఉపాధికి అవకాశాలు ఉన్నా..యువత దృష్టి సారించడం లేదు. ఇదిలావుంటే ప్రజల్లో మాత్రం సంక్రాంతి జోష్ తగ్గలేదు. ప్రతి ఒక్కరూ గ్రామాలకు తరలారు. దీంతో తెలుగు పల్లెలు సందడిగా మారాయి. బస్సులు కిటకిటలాడాయి. సొంత వాహనాలు రోడ్డెక్కాయి. అయినా రైల్ళు, బస్సుల్లో చోటు దొరకలేదు. ప్రైవేట్ వాహనాదారులు బాగా సంపాదించారు. సంక్రాంతి తెలుగువారి పెద్ద పండగ. పండగ సందడితో ప్లలెలు శోభాయమానంగా రూపుదిద్దుకున్నాయి. సంక్రాంతి అంటే రంగవల్లులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, హరిదాసులు, భోగి మంటలు, పిండి వంటలు సందడిగా కనిపించింది. సంక్రాంతి పండగ సంప్రదాయ కళలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు, గ్రామీణ క్రీడలకు నెలవు. ఇటువంటి సరదాల పండగలో వేల కోట్ల రూపాయలు చేతులు మారే భయంకర జూదం ఏటికేడు కొత్త పుంతలు తొక్కుతూ స్థిరపడుతుండటం ఆందోళన కలిగిస్తుంది. ఇలాంటి జూదాలతో కలగలపి ఉన్న కోడిపందాలకు పాలకులు అండదండగా నిలవడం,పలువురు ప్రత్యక్షంగా పాల్గొనడం, నిర్వహించడం ఆందోళన కలిగిస్తోంది. ఏటా గోదావరి జిల్లాల్లో ఇది అధికంగా కనిపిస్తోంది. కోర్టు ఆర్డర్లు, పోలీస్ ఆంక్షలు ఏవీ పనిచేయడం లేదు. ఎవరు అధికారంలో ఉన్నా ఆనవాయితీ మరింత జోరుగా కొనసాగడం ఆవేదనకు గురి చేస్తుంది. కోర్టు ఆదేశాలు, చట్టాలు, పోలీస్ నిఘా ఇవేవీ భారీ జూదానికి అడ్డు కాకపోవడం ఆశ్చర్య పరుస్తున్నది. సంక్రాంతి అనగానే స్ఫురణకు వచ్చేవి కోడి పందేలు. అక్కడక్కడ ఎడ్ల, పొట్టేళ్ల, గుర్రాల ఇత్యాది పందేలూ నిర్వహిస్తారు. సంప్రదాయాల పేరిట నిర్వహించే ఈ పందేల కేంద్రంగా అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలే ప్రధానంగా నిలుస్తు న్నాయి. చీట్ల పేక, గుండాట దగ్గర నుంచి అత్యాధునిక కేసినో వరకు జూద క్రీడలదే హవా. రెండు మూడు రోజుల్లో కోట్లు కొల్లగొట్టడానికి అవకాశం ఉండడంతో ఏటా వీటిపై నిర్వాహకులకు అధిక మక్కువ చూపుతున్నారు. ఈయేడు కూడా యధావిధిగానే ఇలాంటివన్నీ సాగాయి. కోడి పందేలనగానే టక్కున గుర్తుకొచ్చేవి గోదావరి జిల్లాలు. కోడి పందేలకు రాజధానిగా భీమవరం విరాజిల్లుతుండగా ఆ సంప్రదా యాన్ని మరోమారు ఈ యేడు కూడా కొనసాగించారు. రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాలు కూడా ఇలాంటి పందాలను తెర చాటుగా నడిపించాయి. ఎక్కడో మారుమూలన రహస్యంగా జరిగే పందేలు రానురాను జాతీయ, రాష్ట్ర రహదారుల మీదికొచ్చేశాయి. కొన్ని చోట్ల నగర, పట్టణ నడుబొడ్డున ఎలాంటి భయం లేకుండా పందేలు నిర్వహించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసే బరులు క్రికెట్ స్టేడియాలను తలపింపజేసాయి. పెద్ద హీరోల సినిమాల ప్రీ రిలీజ్ ఫంక్షన్లకు ఎంత మాత్రం తీసిపోవడం లేదు. సినిమా సెట్టింగ్‌లను మించిన వైభోగం కోడి పందేల బరుల వద్ద కనిపించిది. ఎకరాలకు ఎకరాల్లో నిర్వహించే పందేల వీక్షకుల కోసం గ్యాలరీలు, ఎల్ఇడి స్క్రీన్లు, రాత్రిపూట పందేల నిర్వహణ కోసం మిరుమిట్లు గొల్పే ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేసారు. పందెం రాయుళ్ల సౌకర్యార్థం జిఎస్‌టి, ఇడి, ఐటి వంటి ఇబ్బందుల్లేకుండా స్పాట్ క్యాష్ విధానం, బ్లాక్ మనీ చెలామణి వంటి సదుపాయాలు పుష్కలంగా అమల్లోకి వచ్చాయి. ఎక్కడెక్కడి నుంచో ఈ పందాలను చూసి సరదా తీర్చుకునే వారు సైతం సొంత వాహనాలు వేసుకుని ఆయా ప్రాంతాల్లో తిష్టవేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, ఆఫ్‌లైన్ ముందస్తు ఒప్పందాలు యధావిదిగానే సాగాయి. హోటళ్లు నిండిపోయాయి. పూర్తిగా వ్యాపారాం సజావుగా సాగింది. ఇదంతా కోట్లల్లో ఉంటుందంటే నమ్మగలమా అని అనుమానాలు కలుగుతున్నాయి. పందాలలొ పాల్గొనే వారు ఆస్తుల తనఖా, బంగారు ఆభరణాల తాకట్టు సౌలభ్యం కూడా అందుబాటులోకి రావడం మరో పరాకాష్ట. ఇంత యధేచ్ఛగా జూదం బరి తెగించినా, ఏటా దీని విస్తృతి పెరుగుతున్నా అడ్డుకున్న దాఖలాలు కానరావడం లేదు. ఈ మూడు రోజుల పాటు రాష్ట్రంలో నిర్వహించిన జూదం విలువెంతో వెలకలట్టడం కష్టమే. రూ. ఐదారు వేల కోట్లకు పైమాటేనన్నది ఆరి తేరిన కన్‌స్టలెన్సీల, ఆన్‌లైన్ బెట్టింగ్ ఏజెన్సీల మాట. ఆ అంచనా కూడా తక్కువేనని, అంతకు నాలుగైదు రెట్లని చెప్పేవారూ కూడా ఉన్నారు.సంక్రాంతి జూదంలో ఆస్తులు, డబ్బు పొగొట్టుకొని అప్పుల పాలైన, వీధిన పడ్డ కుటుంబాలనేకం ఏటా కనబుడుతున్నా వారిలో పరివర్తన రావడం లేదు. జూదంతోనే ఆగట్లేదు. మద్యం వ్యాపారం పెద్ద ఎత్తున సాగుతుంది. ఈ ముసుగులో అక్రమ, నాసిరకం మద్యం విచ్చలవిడిగా ఏరులై పారింది. సారాపై నిషేధం ఉన్నా కాపుసారా కోడి పందేల బరులను ముంచెత్తింది. జూదాలకు తోడు మందు, ఉక్క లేనిదే బరులవద్ద అడుగు పడలేదు. జిల్లాలు, రాష్ట్రాలు దాటి కార్లలో సైతం వచ్చి కోడి పందేల్లో పాల్గొంటున్నారంటే అది ఎంతకు దారితీస్తుందో అన్న భయాందోళనలు కూడా కనిపిస్తున్నాయి. జాక్ పాట్ తగులుతుందన్న ఆశ...ఒక వైపు, తక్కువ సమయంలో అధిక మొత్తం చేజిక్కించుకోవాలన్న దురాశ కారణంగా పందాలకు గిరాకీ పెరుగుతోంది. ఇటువంటి దారుణ పరిస్థితులను అడ్డుకోవడం ఇప్పట్లో సాధ్యం కాకపోవచ్చు. సంక్రాంతి సందడి అంటే ఇదేనంటూ సాగేలా ముమ్ముందు రూఢ కానుంది.



# 20న ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు

**భారీగా ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం**
**ప్రపంచవ్యాప్తంగా ప్రముఖుల హాజరు**

భారత్ తరపున విదేశాంగా మంత్రి జైశంకర్ హాజర్ టెక్ దిగ్గజాలు సైతం హాజరవుతున్నట్లు సమాచారం

వాషింగ్టన్,జనవరి15(ఆర్ఎన్ఎ): అమెరికా అధ్యక్షుడిగా మరోమారు విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ జనవరి 20న అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. అధికార మార్పిడి కార్యక్రమం సులువుగా సాగేలా బైటెన్ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అమెరికా అధ్యక్ష బాధ్యతల స్వీకార కార్యక్రమానికి బిలియనీర్లు, టెక్ దిగ్గజాలు ఎలాన్‌మస్క్, మార్క్ జుకర్‌బర్గ్ , జెఫ్ బెజోస్ హాజరవుతారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. వీరే కాకుండా అనేకమంది దేశవిదేశాల ప్రతినిధులు, ప్రముఖులు హాజరవుతారు. జనవరి 20న అమెరికా 47వ నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి అమెరికా క్యాపిటల్ భవనంలోని వెస్ట్ ఫ్రంట్ ప్రాంతం వేదిక కానుంది. ఈ కార్యక్రమానికి భారీఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రపంచ దేశాల అధినేతలు ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి రానున్నట్లు సమాచారం. కాగా ఈ కార్యక్రమంలో భారత్ తరపున విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ హాజరు కానున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడిరచాయి. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్‌కు, ట్రంప్‌నకు పొసిగేది కాదు. బెజోస్ యాజమాన్యంలోని వాషింగ్టన్ పోస్ట్ దిన పత్రిక ట్రంప్ విధానాలను విమర్శించేది. మెటా అధిపతి మార్క్ జుకర్‌బర్గ్‌కు, ట్రంప్‌నకు మధ్య కూడా విభేదాలు ఉండేవి. 2021లో అమెరికా పార్లమెంటు భవనంపై ట్రంప్ అనుయాయులు దాడి చేయడంతో ఆయన్ను ఫేస్ బుక్ నుంచి బహిష్కరించారు. 2023లో ట్రంప్ ఫేస్ బుక్ ఖాతాను పునరుద్ధరించారు. అయినా జుకర్ బర్గ్‌పై ట్రంప్ విరుచుకుపడేవారు. కానీ, ఇప్పుడు ఉభయుల మధ్య సయోధ్య సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ట్రంప్ తిరిగి అధ్యక్షుడిగా ఎన్నికవడంతో ఈ టెక్ దిగ్గజాలు పాత విభేదాలను పక్కనపెట్టి ఆయనకు దగ్గరవుతున్నారు. ట్రంప్ పదవీ స్వీకార సమయంలో వేడుకలు, ఇతర ప్రారంభోత్సవ కార్యక్రమాల నిర్వహణ నిధికి ఇప్పటికే జెఫ్ బెజోస్, జుకర్ బర్గ్ మొదలైనవారు విరాళాలు ఇచ్చారు. అమెజాన్ ప్రైమ్‌లో ట్రంప్ పదవీ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రసారం చేస్తుందని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం వీరిరువురూ ట్రంప్‌ను వ్యక్తిగతంగా కలిసి చర్చలు జరిపారు.

# ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో సందడే సందడి

**పుణ్యస్నానాల కోసం భారీగా తరలి వస్తున్న భక్తులు**
**ఒక్కరోజే మూడున్నర కోట్ల మంది పుణ్యస్నానాలు**



ప్రయాగ్‌రాజ్ : ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ వేదికగా ప్రారంభమైన 'మహా కుంభమేళా' కు భక్తులు పోటెత్తుతున్నారు. ఉత్తరాయణ పుణ్యకాలంతో భక్తులు భారీగా తరలిచ్చారు. మంగళవారం మకర సంక్రాంతి పురస్కరించుకుని వివిధ అఖాడాల నుంచి వేలాదిగా వచ్చిన సాధువులు తొలి పుణ్యస్నానాలు ఆచరించారు. తెల్లవారుజామునే 3 గంటల సమయంలో బ్రహ్మ ముహూర్తంలో పుణ్యస్నానాలు ప్రారంభమయ్యాయి. నేడు ఒక్కరోజే దాదాపు 3.5 కోట్ల మంది భక్తులు త్రివేణి సంగమానికి తరలివచ్చినట్లు యూపీ ప్రభుత్వం వెల్లడిరచింది. కుంభమేళా సమయంలో పుణ్యస్నానాలకు ప్రత్యేక స్థానముంది. పెద్ద సంఖ్యలో వివిధ అఖాడాల నుంచి సాధువులు తరలి వచ్చి సామూహిక స్నానాలు ఆచరిస్తారు. కేవలం కుంభమేళా సమయంలోనే వారు దర్శనమిస్తారు. ఈ క్రమంలోనే మంగళవారం ఒంటినిండా భస్మాన్ని పూసుకుని ఈటెలు, త్రిశూలాలు చేతపట్టుకుని దమరుక నాదాల నడుమ వేలమంది నాగ సాధువులు ఊరేగింపుగా పుణ్యస్నానాలకు తరలివచ్చారు. తొలుత పంచాయతీ అఖాడా మహానిర్వాణీ, శంభు పంచాయతీ అటల్ అఖాడాకు చెందిన సాధువులు స్నానమాచరించారు. మహా కుంభమేళాలో 13 అఖాడాలు పాల్గొంటున్నాయి. మరోవైపు.. హెలికాప్టర్ల ద్వారా భక్తులపై పూలవర్షం కురిపించారు.

మకర సంక్రాంతి సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించిన సాధువులు, భక్తులకు ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ 'ఎక్స్' వేదికగా అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమాలు విజయవంతం గా పూర్తయ్యేలా చర్యలు తీసుకున్న యంత్రాంగానికి కృతజ్ఞతలు చెప్పారు. అయితే, మహా కుంభమేళా ఏర్పాట్లపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ పెదవి విరిచారు. భారీ ఎత్తున ఏర్పాట్లు చేశామని ప్రభుత్వం చెబుతున్న మాటలు వాస్తవానికి దూరంగా ఉన్నాయని విమర్శించారు.

# సంస్కర్తలలో అగ్రగణ్యుడు గోవింద రణడే



**జనవరి 16..**
**మహాదేవ గోవింద రణడే వర్ధంతి**

**జస్టిస్ రణడేగా పేరెన్నిక గన్న రావ్ బహదూర్ మహాదేవ గోవింద్ రణడే (1842 జనవరి 18 – 1901 జనవరి 16) ఒక భారతీయ విద్యావేత్త, సంఘ సంస్కర్త, న్యాయమూర్తి, రచయిత. కుల వ్యవస్థ, అంటరాని తనాన్ని ఖండిం చిన సంస్కర్తలలో అగ్రగణ్యుడు. వితంతు పునర్వివాహం, స్త్రీల విముక్తి, అణగారిన వర్గాల విముక్తి వంటి సామాజిక సంస్కరణలను సమర్థించిన సంస్కరణ అభిలాషి. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుల్లో ఒకరు. బాంబే లెజిస్లేటివ్ కౌన్సిల్లో, కేంద్ర ఆర్థిక కమిటీల్లో, బాంబే హైకోర్టులో న్యాయ మూర్తిగా పలు పదవులు నిర్వహించారు. మహారాష్ట్రలో సాంఘి కోద్యమానికి మూల పురు షులు. పశ్చిమ భారత దేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి కారకుడైన రణడేను మహారాష్ట్ర సాంస్కృతిక ప్రవక్తగా అభివర్ణి స్తారు. భారత దేశంలో సంస్కర ణలు అమలు చేయడంలో గోవింద రణడే పాత్ర మరువలేనిది.**

రణడే కొల్హాపూర్‌లోని మరాఠీ పాఠశాలలో చదువుకున్నారు. తర్వాత ఆంగ్ల మాధ్యమ పాఠశాలకు మార్చారు. తన తండ్రి మంత్రిగా ఉన్న కొల్హాపూర్‌లో తొలి కాలాన్ని గడిపారు. 14 సంవత్స రాల వయస్సులో, బొంబాయిలోని ఎల్ఫిన్‌స్టోన్ కళాశాలలో చదువు కోవడానికి వెళ్ళారు. బొంబాయి విశ్వ విద్యాలయంలో మొదటి బ్యాచ్ విద్యార్థులకు చెంది 1862 లో ఆర్ట్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్, 1866లో లా పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులలో మొదటి తరగతిలో ఉత్తీర్ణులయ్యారు.

పూణేలోని పాలక పీష్వాలకు చెంది న చిత్పవన్ బ్రాహ్మణ సంఘంలో జన్మించిన రణడే సామాజిక సంస్క రణలలో మహారాష్ట్రలో మూఢ, హాని కరమైన ఆచారాలను వ్యతిరేకించారు.

కుల వ్యవస్థ మరియు అంటరాని తనాన్ని ఖండించిన సంస్కర్తలలో అగ్రగణ్యులు. స్త్రీల విముక్తి మరియు వితంతు పున ర్వివాహం వంటి సామాజిక సంస్కరణలను సమర్థించారు. బాల్య వివాహాలు, వితంతువుల శిరో ముండనం, వివాహాలు, ఇతర సామాజిక కార్యక్రమాల భారీ ఖర్చులు, విదే శాలకు వెళ్లడానికి కుల ఆంక్షలకు వ్యతిరేకం గా ఆయన తన సామాజిక సంస్కర ణలను ప్రోత్సహించారు. వితంతు పునర్వివాహం మరియు స్త్రీ విద్య ను గట్టిగా సమర్థించారు. పూనా సార్వ జనిక్ సభ, సామాజిక సదస్సు వంటి భారతదేశ సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ పురోగమనాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక సంస్థ లలో పాలు పంచు కున్నారు. స్వేచ్ఛను పొందేందుకు, సామాజిక సంస్కరణలను తీసుకు రావడానికి రాజ్యాంగ మరియు చట్టపరమైన మార్గాలను ఉపయో గించాలని ఎల్లప్పుడూ సూచిం చారు.

భారత ఆర్థిక వ్యవస్థ ఆధునీ కరణలో నిర్ణయాత్మక పాత్ర పోషించిన గొప్ప చరిత్రకారుడిగా కూడా పరిగణించ బడ్డారు. భారతీ య ఆర్థిక శాస్త్రం, మరాఠా చరిత్రపై పుస్తకాలను కూడా ప్రచురించారు. నూతన ప్రగతిశీల భారతదేశం ఏర్ప డటానికి పాశ్చాత్య విద్యను ఒక ముఖ్యమైన అంశంగా పరిగ ణించారు. సంస్కర్తగా, న్యాయాన్ని ప్రేమించే వారిగా, సమానత్వాన్ని విశ్వసించే వారిగా, తమ రచనల ద్వారా అనేక ఇతర భారతీయ సామాజిక సంస్క ర్తలకు ప్రేరణ కల్పించారు.1861లో వితంతు వివాహ సంఘం స్థాపకుల్లో ఒకరి గా, 1885లో వామన్ అబాజీ మోదక్ మరియు చరిత్ర కారుడు డా. ఆర్.జి. భండార్కర్‌తో కలిసి మహారాష్ట్రలోని పురాతన బాలికల ఉన్నత పాఠశాలను స్థాపనలో కూడా బాధ్యత వహించారు.

బ్రిటిష్ కాలం నాటి భారతీయ న్యాయమూర్తిగా ఉన్నారు. 1871 లో, ముంబై ప్రెసిడెన్సీ మేజిస్ట్రేట్, ముంబై స్మాల్ కాజెస్ కోర్ట్ బాంబే స్మాల్ కేజెస్ కోర్టుకు నాల్గవ న్యాయ మూర్తిగా, 1873లో పూనా ఫస్ట్ క్లాస్ కో–జడ్జిగా, 1884లో 'స్మాల్ కాజాజ్ కోర్టు'కి న్యాయమూర్తిగా, చివరకు 1893లో బాంబే హైకోర్టు న్యాయ మూర్తిగా పనిచేశారు. 1885 నుండి హైకోర్టుతో అను బంధం కలిగిన పూణే యొక్క 4వ ప్రెసిడెన్సీగా నియమించ బడ్డారు.1887 నుండి ప్రత్యేక న్యాయ మూర్తిగా బాధ్యతలు చేపట్టారు. డెక్కన్ ప్రీక్లాసిషియన్స్ చట్టం కింద ప్రత్యేక న్యాయమూర్తిగా కూడా పని చేశారు. బాంబే లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులు కూడా. 1893లో బాంబే హైకోర్టు న్యాయమూర్తిగా నియ మితులయ్యారు. 1897లో, రణడే రాయల్ మరియు ప్రావిన్షియల్ ఖర్చుల రికార్డులను ఉంచడం, ఆర్థిక తగ్గింపుల కూడా కమిటీలో పని చేశారు. ఈ సేవ కోసం, కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్‌ను పొందారు. బాంబే విశ్వ విద్యాలయంలో ఆర్ట్స్‌లో డీన్‌గా కూడా ఉండి, విద్యార్థుల అవసరాలను పూర్తిగా అర్థం చేసుకున్నారు. మరాఠీ భాషా పండితుడిగా, ఆంగ్ల భాషలోని ఉపయోగ కరమైన పుస్తకాలు, రచనలను భారతీయ భాషలలోకి అనువదించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపారు. భారతీయ భాషల్లో ముద్రించాల్సిన యూనివర్సిటీ పాఠ్యాంశాలపై కూడా ఆయన నొక్కి చెప్పారు.

"ఇండియన్ ఎకనామిక్స్" అనే పదాలను ఉపయోగించిన మొదటి వ్యక్తి రణడే. భారత్ లాంటి పేద దేశానికి రక్షిత వాణిజ్య విధానాన్ని రూపొం దించాలని కోరారు. భారత ఆర్థిక వ్యవస్థ, మరాఠా చరిత్రపై రనడే పుస్తకాలు రాశారు. ఆర్థిక, రాజకీ య సమస్యలకు విడివిడిగా పరిష్కారాలను కోరుకున్నారు. రాజకీయం అనేది రాజ్యాంగ ప్రక్రియ. కావున ప్రజలు తమ కష్టాలను తీర్చాలని ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని పదే పదే చెపుతుండే వారు.

– రామ కిష్టయ్య సంగన భట్ల...

# సుప్రీంకోర్టులో చంద్రబాబుకు ఊరట

అమరావతి, జనవరి 15(నినాదం న్యూస్): ఏపీలో స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఈ కేసులో 2023లో ఏపీ హైకోర్టు బెయిల్‌ను మంజూరు చేసింది. ఈ బెయిల్‌ను రద్దు చేయాలని నాటి వైసీపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. పిటిషన్‌పై బుధవారం సుప్రీంకోర్టులో విచారణ రాగా జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం విచారించి కేసును కొట్టివేసింది. ఇప్పటికే ఈ కేసులో ఛార్జిషీట్ ఫైల్ చేశారని రాష్ట్రప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గి వివరించగా ఛార్జిషీట్ దాఖలైనందున జోక్యం అవసరంలేదని జస్టిస్ బేలా త్రివేది అభిప్రాయ పడింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం వేసిన బెయిల్ రద్దు పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది . చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని ఓ పాత్రికేయుడు ఇంటర్‌లొకేటరీ అప్లికేషన్ దాఖలు చేయగా సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ కేసుతో మీకేం సంబంధం? మీరెవరు? పిల్ దాఖలుకు అర్హత ఏందని ప్రశ్నించింది. బెయిల్ వ్యవహారాల్లో మూడో వ్యక్తి ఎందుకు ఉంటారని ప్రశ్నించింది. సంబంధం లేని అంశంలో పిటిషన్ ఎలా వేస్తారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మళ్లీ ఇలా జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని కోర్టు హెచ్చరిస్తూ ఇంటర్‌లొకేటరీ అప్లికేషన్‌ను డిస్మిస్ చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు 53 రోజుల పాటు జైలులో ఉన్నారు.



## మోహన్‌బాబు వర్సిటీ వద్ద మళ్లీ ఉద్రిక్తత..

- ఎట్టకేలకు తాత, నాయనమ్మ సమాధుల వద్ద నివాళి



అమరావతి, జనవరి 15(నినాదం న్యూస్): ప్రముఖ నటుడు మోహన్‌బాబు తనయుడు మంచు మనోజ్ బుధవారం సాయంత్రం మరోసారి తిరుపతిలోని మోహన్‌బాబు వర్సిటీకి రావడంతో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. మంచు మనోజ్ భార్య మౌనికతో కలిసి మధ్యాహ్నం మోహన్‌బాబు వర్సిటీకి రాగా పోలీసులు అడ్డుకుని అనుమతి నిరాకరించారు. కోర్టు ఆదేశాలు ఉన్నందును లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు చెప్పడంతో మనోజ్ నారావారిపల్లెకు వెళ్లి మంత్రి లోకేష్‌తో సమావేశమయ్యారు. అనంతరం రంగంపేటలో జరిగిన పశువుల పండుగ జల్లుకట్టును తిలకించారు.

## శ్రీశైలం టోల్‌గేట్ వద్ద ఆలయ సిబ్బంది చేతివాటం..

- 8 మంది సస్పెన్షన్




అమరావతి, జనవరి 15(నినాదం న్యూస్): నంద్యాల జిల్లా శ్రీశైల మహా క్షేత్రం టోల్‌గేట్ వద్ద ఉన్న సిబ్బంది చేతివాటం ప్రదర్శించడంతో 8 మందిపై వేటు పడింది. టోల్‌గేట్‌లో ఉండాల్సిన డబ్బు కంటే అధికంగా డబ్బు ఉన్నట్లు ఈవో గుర్తించి వారిపై సస్పెన్షన్ వేటువేశారు. దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే టోల్‌గేట్ వద్ద వాహనదారుల నుంచి రుసుము వసూలు చేస్తారు. ఈ నెల 5న దేవస్థానం అధికారులు టోల్‌గేట్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అయితే సిబ్బంది వద్ద ఉండాల్సిన డబ్బుకంటే అధికంగా డబ్బు ఉన్నట్లు గుర్తించి విచారణ చేపట్టారు. విచారణ నివేదికను ఆలయ ఈవో శ్రీనివాసరావు పరిశీలించి 8 మందిపై చర్యలు తీసుకున్నారు. టోల్‌గేట్‌లో విధులు నిర్వహిస్తున్న రెగ్యులర్ ఉద్యోగి ఎం రామకృష్ణుడుతోపాటు కాంట్రాక్టు సిబ్బంది జి మల్లికార్జున రెడ్డి, బి నాగ పరమేశ్వరుడు, ఎన్ గోవిందు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మల్లికార్జున రెడ్డి, బీఆర్ మల్లేశ్వర్ రెడ్డి, డైలీ వేజ్ సిబ్బంది , టోల్‌గేట్ ఇన్‌చార్జి అధికారి శ్రీనివాసరావుని విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## తిరుమలలో భక్తుల రద్దీ



తిరుమల, జనవరి 15(నినాదం న్యూస్): తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. శ్రీ శ్రీనివాసుడు కొలువుదీరిన ఏడుకొండలపై వైకుంఠ దివ్య దర్శనాలకు టోకెన్లు పొందిన భక్తులు క్యూలైన్లో నిలబడి దర్శనం చేసుకుంటున్నారు. నిన్న స్వామివారిని 74,800 మంది భక్తులు దర్శించుకోగా 17,406 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా స్వామివారి హుండీకి రూ. 3.44 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

**భక్తుల మధ్య సంక్రాంతి వేడుకలు జరుపుకున్న టీటీడీ చైర్మన్**

తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద సముదాయంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు భక్తులతో కలిసి భోజనం చేసి సంక్రాంతి పండుగను జరుపుకున్నారు.భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదం నాణ్యత గురించి భక్తులతో అడిగి తెలుసుకున్నారు. అన్నప్రసాద భవనంలో వడ్డిస్తున్న అన్నప్రసాదల నాణ్యత, రుచి మెరుగుపడిందని భక్తులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

# తిరుమల ప్రత్యేక దర్శన నకిలీ టికెట్ల విక్రయం..

- పోలీసుల అదుపులో ఉద్యోగులు

తిరుమల, జనవరి 15(నినాదం న్యూస్): ఆపద మొక్కులవాడు వేంకటేశ్వర స్వామి కొలువుదీరిన తిరుమలలో భక్తులు నిలువు దోపిడికి గురవుతున్నారు. కొందరు టీటీడీ ఉద్యోగులతో పాటు వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు మోసాలకు పాల్పడుతుండడం కలవరానికి గురిచేస్తుంది. తాజాగా తిరుమలలో ఓ ఐదుగురు రూ. 300 ప్రత్యేక దర్శన నకిలీ టికెట్లను విక్రయించినట్లు గుర్తించడంతో విజిలెన్స్, పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. బుధవారం నకిలీ టికెట్లతో ప్రత్యేక దర్శనానికి యత్నించిన భక్తులను వైకుంఠం క్యూకాంప్లెక్స్ వద్ద విజిలెన్స్ సిబ్బంది నిలిపి వేశారు. వారిని విచారించగా ట్యాక్సీ డ్రైవర్లు తిరుపతికి చెందిన శశి, చెన్నైకి చెందిన జగదీశ్ ద్వారా టికెట్లను కొనుగోలు చేసినట్లు భక్తులు చెప్పడంతో అధికారులు ఆ దిశగా విచారణ మొదలు పెట్టారు. నిందితుల్లో ఒకరైన రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శన కౌంటర్ సిబ్బంది లక్ష్మీపతి విధుల్లో ఉన్నప్పుడు నకిలీ టికెట్లతో దర్శనానికి పంపుతున్నట్లు గుర్తించారు. ఈయనతో పాటు అగ్నిమాపకశాఖ సిబ్బంది మణికంఠ, భానుప్రకాశ్ నిందితుల్లో ఉన్నారు. మణికంఠ సహాయంతో నకిలీ టికెట్లు తయారు చేస్తున్నట్లు విచారణలో తేలింది. ఇప్పటి వరకు హైదరాబాద్, ప్రొద్దుటూరు, బెంగళూరుకు చెందిన 11 మంది వద్ద నిందితులు రూ. 19 వేలు వసూలు చేసి నకిలీ టికెట్లు అందజేసినట్లు గుర్తించారు. విజిలెన్స్ వింగ్, పోలీసులు ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.




# మహా కుంభమేళాలో ఆకట్టుకుంటున్న శ్రీవారి నమూనా ఆలయం

- స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

తిరుమల, జనవరి 15(నినాదం న్యూస్): ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో ఏర్పాటు చేసిన తిరుమల శ్రీవారి నమూనా ఆలయం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి నిత్య కైంకర్యాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీవారి ఆలయంలో నిత్య కైంకర్యాల తరహాలో తిరుప్పావై సేవ, తోమాలసేవ, కొలువు, సహస్ర నామార్చన నిర్వహించారు. భక్తులను స్వామివారి ప్రసాదాలు వితరణ చేశారు. వాహన మండపంలో శ్రీదేవి , భూదేవి సమేత మలయప్ప స్వామికి వేడుకగా ఊంజల్ సేవ నిర్వహించారు. నిన్న సాయంత్రం 6 గంటల వరకు 7,083 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు విరాళాలు సమర్పించేందుకు కియోస్క్ మిషన్ ఏర్పాటు ప్రయాగ్ రాజ్ లోని శ్రీవారి నమూనా ఆలయంలో భక్తులు విరాళాలు సమర్పించేందుకు వీలుగా టీటీడీ కీయోస్క్ మిషన్ (సెల్ఫ్ ఆపరేటెడ్ మిషన్) ఏర్పాటు చేసింది. ఈ మిషన్ ద్వారా భక్తులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి రూ.1 నుంచి రూ.99,999 వరకు తమకు తోచిన మొత్తాన్ని టీటీడీకి విరాళంగా ఇవ్వవచ్చని అధికారులు తెలిపారు.




**ఈనెల 18న ప్రయాగ్‌రాజ్‌లో శ్రీవారి కళ్యాణోత్సవం**

ఈనెల 18వ తేదీన ఉదయం 11 నుంచి 12 గంటలకు శ్రీవారి నమూనా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై స్వామివారికి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ సెక్రటరీ శ్రీరామ్ రఘునాథ్, ఎస్టేట్ ఆఫీసర్ గుణ భూషణ్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి కోళ్ల పందేలే కాదు.. పందుల పోటీలు కూడా..

అమరావతి, జనవరి 15(నినాదం న్యూస్): సంక్రాంతి పండుగ వచ్చిందంటే తెలుగు వాకిళ్లు రంగవల్లుల అలంకారాలతో ఎంతగా ఆకట్టుకుంటాయో అంతేస్థాయిలో ఏపీలో కోళ్ల పందేలు ఆకట్టుకుంటాయి. కోట్లాది రూపాయలు చేతులు మారే పందాలు ఉభయ గోదావరి, ఉమ్మడి కృష్ణ జిల్లాల్లో ఈ ఏడాది భారీగా జరిగాయి. అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు, ప్రజలు పందేలు ఆటలో జోరుగా పాల్గొన్నారు. కోళ్ల పందేలతో పాటు, గుండాట, పేకాట, లాటరీ, జూదం తదితర పోటీలు విచ్చలవిడిగా జరిగాయి. ఈ పోటీలకు తామేమి తీసిపోమంటూ ఆంధ్రప్రదేశ్ పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కుంచనపల్లి గ్రామంలో పందుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ఆయా జిల్లాల నుంచి పందెంరాయుళ్లు తమ పందులతో గ్రామానికి చేరుకున్నారు. ప్రతి సంక్రాంతి పండుగకు ఎరుకల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పందుల పోటీలు నిర్వహించడం తమ తరతరాల ఆచారమని సంఘం నిర్వాహకులు తెలిపారు. మూడు విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులను అందజేశారు. కోళ్ల మాదిరిగా జంతువులకు ఎలాంటి ప్రాణహాని లేకుండా పోటీలు నిర్వహించుకోవడానికి ప్రభుత్వం సహకారం అందించాలని నిర్వాహకులు కోరారు.



# అక్రమార్కులకు అరదండాలు తప్పవు

- ఇసుక, లిక్కర్ కుంభకోణాల్లో చాలామంది జైలుకు
- రెడ్‌బుక్ తనపని తాను చేసుకుంటోంది
- చంద్రగిరి ముఖ్య నేతలతో లోకేశ్ సంచలన వ్యాఖ్యలు

తిరుపతి, జనవరి 15(నినాదం న్యూస్): రెడ్‌బుక్ మేరకు అక్రమార్కులపై చర్యలు తప్పవని పండుగ వేళ మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు. ఇసుక, లిక్కర్ కుంభకోణాల్లో చాలా మంది త్వరలోనే జైలుకు వెళ్తారని నారా లోకేష్ సంచలన కామెంటగ్స్ చేశారు. ఇందులో ఎలాంటి డౌట్ లేదని ఉద్ఘాటించారు మంత్రి. రెడ్ బుక్‌ను మర్చిపోలేదని, తన పని చేసుకుపోతోందని వ్యాఖ్యానించారు. బుధవారం నాడు చంద్రగిరి ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన మంత్రి లోకేష్.. త్వరలోనే బూత్ స్థాయి నుంచి పార్టీని పునర్నిర్మిస్తా మన్నారు. కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఫీడ్ బ్యాక్ తీసుకుని కష్టపడిన వారికి గుర్తింపునిస్తామన్నారు. ఫిబ్రవరి నుంచి పార్టీని బలోపేతం చేసే పని ప్రారంభిస్తామన్నారు. పార్టీ కోసం అధిక సమయం కేటాయిస్తానని లోకేష్ చెప్పారు. చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లెలో ముఖ్యనాయకులు, కార్యకర్తలతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి లోకేష్.. ఇలా తన చుట్టూ తిరగడం వల్ల పదవులు రావని పార్టీ నాయకులకు తేల్చి చెప్పారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులు వస్తాయన్నారు. పార్టీలో సంస్కరణలు తేవాల్సి ఉందన్నారు. టర్మ్ లిమిట్స్ ఉండాలన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా తాను 3వసారి కొనసాగుతున్నానని లోకేష్ గుర్తు చేశారు. గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీలో వ్యవస్థాగతంగా మార్పులు రావాలని ఆయన అభిప్రాయపడ్డారు. పొలిట్ బ్యూరోలో ప్రతి రెండేళ్లకు ఒకసారి 30శాతం కొత్తవారు రావాలని.. అప్పుడే పార్టీలో మూమెంట్ వస్తుందన్నారు. అహర్నిశలు పాటుపడ్డవారికే గత ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చామని లోకేష్ తెలిపారు. ఫీల్డ్‌లో ఏం జరుగుతుందో ఎప్పటిప్పుడు తెలుసుకుం టామన్నారు. 994 తర్వాత టిడిపి గెలవని నియోజకవర్గం చంద్రగిరి అని.. ఈ సారి మాత్రం భారీ మెజారిటీతో గెలిచామని పార్టీ శ్రేణులను అభినందించారు మంత్రి లోకేష్. గత ప్రభుత్వంలో ప్రజలు, కార్యకర్తలు ఇబ్బంది పడ్డారన్నారు. యువగళం, నిజం గెలవాలి కార్యక్రమాలను విజయవంతం చేశారన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమికి ఎన్నడూ లేని విధంగా 164 సీట్లు ఇచ్చారన్నారు. భారీ మెజారిటీతో గెలిచాం కదా అని తప్పులు చేయొద్దని పార్టీ కేడర్‌కు లోకేష్ హితవు చెప్పారు. 'మనమంతా ఒళ్లు దగ్గరపెట్టుకొని పనిచేయాలి. ప్రజలు ఆశతో మనవైపు చూస్తున్నారు' అని చెప్పుకొచ్చారు. 'యువగళంలో పోలీసులు ఎన్ని ఇబ్బందులు పెట్టారో నాకు తెలుసు. తప్పు చేసిన ఎవరినీ వదలే ప్రసక్తిలేదు. అనవసరంగా కేసులు పెట్టడం మన విధానం కాదు. సోషల్ విరీడియా చూసి విరీరు కంగారుపడి నన్ను కంగారుపెట్టొద్దు. తిరుపతి పార్లమెంటు పరిధిలో దొంగఓట్ల వ్యవహారాన్ని కూడా వదిలిపెట్టం. ఫిబ్రవరి నుంచి స్వర్ణాంధ్ర పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నాం. ఇందులో పార్టీ కేడర్ అంతా భాగస్వాములు కావాలి. మనం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి. కూటమి ప్రభుత్వంలో మనది పెద్దన్న పాత్ర, మిత్రధర్మంతో పనిచేస్తున్నాం. కొంతమంది ఆవేశంతో మాట్లాడినా ఓర్పుగా ఉండాలి. ఆవేశపడితే రాష్ట్రం, ప్రజలు నష్టపోతారు. ఈ అయిదేళ్లు ఓపికగా, సంయమనంతో రాష్టాన్ని ముందుకెళ్లాల్సిన అవసరం ఉంది. నెలాఖరుకు నామినేటెడ్ పోస్టులు భర్తీచేస్తాం. ఎఎంసిలను కూడా త్వరలో నియమిస్తాం. సీనియర్లు, జూనియర్లను సమానంగా ప్రోత్సహిస్తాం. పనిచేసేవాళ్లను గౌరవిస్తాం. గతంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ ? భవిష్యత్తుకు గ్యారంటీ, సభత్వనమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న కేడర్‌కు గుర్తింపునిస్తాం.' అని పార్టీ శ్రేణులకు మంత్రి లోకేష్ చెప్పారు.




**OMKARA ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 9, ఎం.పి. నగర్, 1వ స్ట్రీట్, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్-641607, ఫోన్ నెం. 04212221144. కార్పొరేట్ కార్యాలయం : కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి. కేల్కర్ మార్గ్, ఆర్.జి. గడ్కరి చౌక్, దాదర్ (వెస్ట్), ముంబయి- 400028. టెలి: 022-26544000

(అనుబంధం-IV-A) (రూల్ 8(6) నిబంధనలను చూడుము)

**స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము కొరకు బహిరంగ ప్రకటన**

ఇ-వేలము తేది: 31 జనవరి, 2025

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ తనఖాదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదువ పెట్టిన క్రింద తెలిపిన (సెక్యూర్డ్ ఆస్తి(లు)) స్థిరాస్తులను ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (OARPL), కంపెనీల చట్టం, 1956లోని నిబంధనల క్రింద ఇన్‌కార్పొరేట్ అయిన కంపెనీగా మరియు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వద్ద నమోదైన సెక్షన్ 3 క్రింద అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీగా నమోదై సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) (SARFAESI యాక్ట్, 2002) CIN No. U67100TZ2014PTC020363 మరియు నమోదిత కార్యాలయం : 9, ఎం.పి. నగర్, 1వ స్ట్రీట్, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్-641607, కార్పొరేట్ కార్యాలయం : కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి. కేల్కర్ మార్గ్, ఆర్.జి. గడ్కరి చౌక్, దాదర్ (వెస్ట్), ముంబయి- 400028. Omkara PS-26/2021-22 ట్రస్టు యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్నారు. అసైన్‌మెంట్ అగ్రిమెంట్ తేది : 30.09.2021 ప్రకారం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 5 క్రింద IREP క్రెడిట్ పూనావాల హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పిహెచ్‌ఎఫ్ఎల్) (పూర్వపు మ్యాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి సెక్యూరిటీలతో కలుపుకొని రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)ల రావల్సిన బకాయి మొత్తం, వడ్డీ & టైటిల్స్, అన్ని హక్కులను పొందియున్నారు.
తదుపరి సెక్యూర్డ్ క్రెడిటార్‌గా అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనము పొందిన సెక్యూర్డ్ ఆస్తి(లు)లను సెక్యూర్డ్ క్రెటార్‌కు చెందిన బకాయిలను రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)ల నుండి వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన తేదీన సదరు ఆస్తులను **"ఎక్కడ ఏలా ఉందో, ఏది ఏలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే"** ప్రాతిపదికన అమ్మబడును. రిజర్వు ధర, ధరావత్తు సొమ్ము (ఇఎండి) మరియు ఇతర వివరములు క్రింది విధంగా ఉన్నవి..

| రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు | రావల్సిన బకాయిలు రూ.లలో | డిమాండ్ నోటీసు తేది | భౌతికంగా స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1. మహమ్మద్ అబ్దుల్ రెహ్మాన్ తండ్రి జహరుద్దీన్ మహమ్మద్ (రుణగ్రహీత) (రుణగ్రహీత/తనఖాదారు) 2. మహమ్మద్ నజియా భర్త మహమ్మద్ అబ్దుల్ రెహ్మాన్ (సహ-రుణగ్రహీత) | తేది : 31.12.2024 నాటికి రూ. 77,44,432/- (రూపాయలు డెబ్బై ఏడు లక్షల నలభై నాలుగు వేల నాలుగు వందల ముప్పై రెండు మాత్రమే) (31.12.2024 నాటికి తదుపరి ఒప్పంద వడ్డీతో పాటు మొత్తం బకాయిలు రూ. 49,78,262/- మరియు ఇతర అపరాధ ఛార్జీలు రూ. 26,66,171/-) | 06.04.2022 | 24.06.2024 |

| ఆస్తి వివరణ | రిజర్వు ధర | ధరావత్తు |
|---|---|---|
| విజయనగరం జిల్లా-535002, విజయనగరం మున్సిపాలిటీ, పద్మావతి నగర్‌లోని సర్వే నెం. 110/3లోని అరుణ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్, 2వ అంతస్తులో ఆర్‌సిసి స్లాబ్ కలిగిన ఫ్లాట్ నెం. ఎస్-1తో గల రెసిడెన్షియల్ యూనిట్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం. 108, ఉత్తరం: ఫ్లాట్ నెం. 99, దక్షిణం: ఫ్లాట్ నెం. 110. | Rs. 22,80,000/- | Rs. 2,28,000/- |

| | |
|---|---|
| తనిఖీ తేది మరియు సమయం | తేది: 22.01.2025న సమయం: మ.1.00 గం.-సా.4.00 గం.లకు |
| వేలము తేది మరియు సమయం | తేది: 31.01.2025న సమయం: మ.3.00 గం.-సా.5.00 గం.లకు |
| ధరావత్తు చెల్లింపుకు & బిడ్డు ఫారం దాఖలుకు ఆఖరి తేది | తేది: 30.01.2025న సా.6.00 గం.ల వరకు |
| పెంపుదల విలువ | రూ. 25,000/- |

అమ్మకము యొక్క వివరణాత్మక నియమనిబంధనల కొరకు http://omkaraarc.com/auction.php కు రెఫర్ చేస్తూ అనుసంధానము చేయడమైనది.
1. ధరావత్తు చెల్లించిన ఔత్సాహిక బిడ్డర్లు మరియు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్, డేటా అప్‌లోడింగ్, బిడ్డు దాఖలు, ఇ-బిడ్డింగ్ ప్రాసెస్‌పై శిక్షణ కొరకు సహాయం అవసరమైన వారు ఇ-వేలము సర్వీస్ ప్రొవైడర్ "మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్", టెలి హెల్ప్‌లైన్ : +91-7291981124/25/26, హెల్ప్‌లైన్ ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com లేదా శ్రీ భవిక్ పాండ్య, మొబైల్ నెం. 88666 82937, ఇ-మెయిల్ : maharashtra@c1india.com కు సంప్రదించవచ్చును.
2. ఆస్తి షెడ్యూల్ తనిఖీ లేదా ఆస్తిలో ఏవైనా ఫిర్యాదులకు సంబంధించి ఆసక్తి గల వ్యక్తి సంబంధిత అధీకృత అధికారి- ఆశిష్ నంగియా (మొబైల్: 9323642445) ఇ-మెయిల్ : ashish.nangia@omkaraarc.com కు సంప్రదించవచ్చును లేదా పైన తెలిపిన కార్యాలయ చిరునామాలో ఏదైన పనిదినములలో కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.
అమ్మకము యొక్క వివరణాత్మక నియమనిబంధనల కొరకు http://omkaraarc.com/auction.php కు రెఫర్ చేస్తూ అనుసంధానము చేయడమైనది.

**స్టాట్యుటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) క్రింద అమ్మకము కొరకు చట్టబద్ధ నోటీసు.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనలు మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002లోని 8(6) & 9(1) రుణఖాతాకు సంబంధించి రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)లకు పదిహేను (15) రోజుల తప్పనిసరి నోటీసుగా వర్తించును, పైన తెలిపిన బకాయిలు, వడ్డీ, వ్యయములతో చెల్లించనిచో పైన తెలిపిన తేదీ మరియు సమయంలో బహిరంగ వేలము ద్వారా అమ్మకము నిర్వహించుట గురించి తెలియజేస్తూ, మీరు కోరుకున్నచో ఆస్తులను విడిపించుకోవలసిందిగా కోరడమైనది. ఒక వేళ విఫలమైనచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002లోని రూల్ 8(5) క్రింద సూచించిన ఏదైన విధానములో అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్ విచక్షణ మేరకు ఆస్తిని అమ్మబడును.

సం/- అధీకృత అధికారి,
ఓంకార అస్సెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
(Omkara PS 26/2021-22 ట్రస్టు యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తున్నారు)
తేది : 16.01.2025
ప్రదేశం : ముంబయి



**UNITY Unity Small Finance Bank Limited**

కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి-400098

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీనా జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదార్లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన **ఆస్తిని స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును.
సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
|---|---|
| 1. యాకూబ్ కిరాణ షాప్ 2. కలకలూరి యాకూబ్ 3. కలకలూరి స్వప్న; రుణఖాతా నెం. USFBVJWLOAN000005007192; స్వాధీనతా రకం: లాంఛనముగా స్వాధీనతా తేది: 10.01.2025 | డిమాండ్ నోటీస్ తేది: 12.06.2024; తేది: 12.06.2024 నాటికి రూ. 20,74,429.94/- (రూపాయలు ఇరవై లక్షల డెబ్బై నాలుగు వేల నాలుగు వందల ఇరవై తొమ్మిది మరియు పైసలు తొంభై నాలుగు మాత్రమే) ప్లస్ వర్తించు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు |
| తనఖా ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: ఆస్తి(లు): ఆస్తి 1: ప్రస్తుత పల్నాడు జిల్లా, పూర్వపు గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, క్రోసూరు ఉప జిల్లా, అచ్చంపేట మండలం, ఊర్వకల్లు గ్రామ పంచాయతీలోని ఊర్వకల్లు గ్రామం అసెస్‌మెంట్ నెం. 246లో 214 చ.గ.ల విస్తీర్ణముతో 275 చ.అ.ల ఆర్‌సిసితో కలిగియుండి డోర్ నెం. 2-46తో ఆర్‌సిసి దాబా గల గృహము యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: కోట పిచ్చయ్యకు సైట్ పడమర: పంచాయతీ బజార్, ఉత్తరం: కోట పాములుకు చెందిన సైట్, దక్షిణం: కోట వీరయ్యకు చెందిన సైట్ మొత్త విస్తీర్ణం: 214 చ.గ.లు లేదా 179.76 చ.మీ.ల విస్తీర్ణము గల సైట్‌లో ఆర్‌సిసి భవనము. ఆస్తి 2: ప్రస్తుత పల్నాడు జిల్లా, పూర్వపు గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, క్రోసూరు ఉప జిల్లా, అచ్చంపేట మండలం, ఊర్వకల్లు గ్రామ పంచాయతీలోని ఊర్వకల్లు గ్రామం అసెస్‌మెంట్ నెం. 380లో 82చ.గ.ల విస్తీర్ణముతో 522 చ.అ.ల ఆర్‌సిసితో కలిగియుండి డోర్ నెం. 2-180తో ఆర్‌సిసి దాబా గల గృహము యావదాస్తి. సరిహద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: దేవపోగు అంజయ్య కు చెందిన సైట్, పడమర: దాములూరి సీతయ్య యొక్క గృహము, ఉత్తరం: పంచాయతీ బజార్, దక్షిణం: సోమ దుర్గారావుకు చెందిన సైట్, మొత్త విస్తీర్ణం: 82 చ.గ.లు లేదా 68.88 చ.మీ.ల విస్తీర్ణము గల సైట్‌లో ఆర్‌సిసి భవనము. | |
| 1. రమేష్ టెంట్ హౌస్ 2. సందిపోగు రమేష్ 3. సందిపోగు బాబ్జి మేరి; రుణఖాతా నెం. USFBVJWLOAN000005007690; స్వాధీనతా రకం: లాంఛనముగా స్వాధీనతా తేది: 10.01.2025 | డిమాండ్ నోటీస్ తేది: 12.09.2024; తేది: 12.09.2024 నాటికి రూ. 10,54,908.86/- ప్లస్ వర్తించు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు |
| తనఖా ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: [illegible] ... 7776లో డోర్ నెం. 102-2 తో 97.77 చ.గ.ల విస్తీర్ణము ... [illegible] | |
| 1. మహాలక్ష్మి జనరల్ స్టోర్స్ 2. నల్లపనేని మాధవి 3. నల్లపనేని శివ కృష్ణ; రుణఖాతా నెం. USFBVJWLOAN000005009397; స్వాధీనతా రకం: లాంఛనముగా స్వాధీనతా తేది: 13.01.2025 | డిమాండ్ నోటీస్ తేది: 13.09.2024; తేది: 12.09.2024 నాటికి రూ. 30,76,128.00/- ప్లస్ వర్తించు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు |
| తనఖా ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: [illegible] ... 203.28 చ.గ.లు ... [illegible] | |
| 1. విక్రమ్ ట్రావెల్స్ 2. విక్రమ్ నీల 3. నీల మేరి కృప; రుణఖాతా నెం. USFBVJWLOAN000005003492; స్వాధీనతా రకం: లాంఛనముగా స్వాధీనతా తేది: 13.01.2025 | డిమాండ్ నోటీస్ తేది: 13.09.2024; తేది: 12.09.2024 నాటికి రూ. 16,27,789.19/- ప్లస్ వర్తించు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు |
| తనఖా ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ: ఆస్తి(లు): గుంటూరు జిల్లా, చేబ్రోలు ఉప జిల్లా, వడ్లమూడి గ్రామ పంచాయతీ, వడ్లమూడి గ్రామంలో ... బ్లాక్ నెం. 11, డోర్ నెం. 93, ఐటం నెం. 1: మొత్తం 118-81 చ.గ.ల సైట్‌లో గ్రౌండ్ మరియు 1వ అంతస్తు కలిగిన ఏసిసి రూఫ్ కలిగిన గృహముతో అన్ని ఫిక్సర్లు మరియు ఫిట్టింగులు కలిగియున్న యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఉయ్యూరు ... దక్షిణం: కాటూరి సోమయ్య ఆస్తి సరిహద్దు, తూర్పు: గంగవరపు పెద్దగురువయ్య సరిహద్దు, పడమర: 2వ ఐటం మరియు మన్నె ... ఐటం నెం. 2: అన్ని ఫిక్సర్లు మరియు ఫిట్టింగులతో పాటు ప్యాసేజ్ సైట్ తూర్పు వైపు నుండి డోర్ నెం. 11-146 వరకు 13 ... సైట్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఐటం నెం. 1 ఆస్తి, దక్షిణం: కాటూరి సోమయ్య ఆస్తి, పడమర: జిల్లా పరిషత్ రోడ్డు, ... ఆస్తి. పైన తెలిపిన 2 ఐటమ్స్ యొక్క ఆస్తుల మొత్తం విస్తీర్ణము: 132 చ.గ.లు. | |

తేది: 16.01.2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ — సం/- అధీకృత అధికారి-యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# నాలుగు సంక్షేమ పథకాల సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తిచేయాలి

- లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ
- అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందాలి
- 4 క్రొత్త పథకాల అమలుపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జనవరి 15(నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలుచేయనున్న 4 సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వం అమలు చేయనున్న 4 పథకాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, క్రొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం విధి విధానాలు జారీచేసిందన్నారు. పథకాల అమలుపై అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అర్హులైన ప్రతిఒక్కరూ పథకాల లబ్ధి పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.రైతు భరోసా క్రింద ప్రభుత్వం వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు సంవత్సరానికి 12 వేలు ఇవ్వనుందని కలెక్టర్ అన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించాలన్నారు. జిల్లాలో మొత్తం 589 గ్రామాలు ఉండగా, 380 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయన్నారు. గ్రామాల వారిగా పాస్ బుక్ లను విభజించాలన్నారు. ఆర్ఐ, ఏఇఓ లు క్షేత్ర తనిఖీలు చేసి, వ్యవసాయ యోగ్యం, వ్యవసాయ యోగ్యం కాని భూముల గుర్తింపు చేయాలన్నారు. నివేదికలకు ఒక ఫార్మాట్ రూపొందించి, క్షేత్ర అధికారులకు అందజేయాలన్నారు. నేటి నుండి (గురువారం) నుండి సర్వే ప్రారంభించి, ఈ నెల 1లోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 20 నుండి గ్రామ సభల నిర్వహణకు కార్యాచరణ చేయాలన్నారు. గ్రామ సభల్లో గ్రామ కార్యదర్శి తోపాటు, సంబంధిత శాఖ అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. గ్రామ సభ నిర్వహణకు విధి విధానాలు ఖచ్చితంగా పాటించాలని, వీడియోగ్రఫీ చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ నెల 21, 22 తేదీల్లో తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారులు రీ వెరిఫై చేయాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి సంవత్సరానికి 12 వేలు, రెండు విడతలుగా లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఉపాధిహామీ జాబ్ కార్డు ఉండి, భూమిలేక, గత సంవత్సరం కనీసం 20 రోజులు ఉపాధిహామీ పనులు చేసిన వారికి ఆత్మీయ భరోసా పథకానికి అర్హులన్నారు. లబ్ధిదారులకు జాబ్ కార్డ్ లో భూమి వుండకూడదన్నారు. పథక సర్వే ఈ నెల 18లోగా పూర్తిచేసి, 20న చేపట్టే గ్రామ సభల్లో ప్రజల ముందు ఉంచాలన్నారు. క్రొత్త రేషన్ కార్డుల జారీకి మండల స్థాయిలో ఎంపిడివో లు, మునిసిపల్ కమీషనర్ లు, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి ధృవీకరణ బాధ్యత ఉంటుందన్నారు. ప్రభుత్వం నుండి జారీచేసిన ఫార్మాట్ లో సర్వే నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే జిల్లా వ్యాప్తంగా ముగింపు దశకు చేరిందన్నారు. సర్వే సమయంలో ఒక గ్రామం/ప్రాంతంలో ఉన్న కాని, లబ్ధిదారునికి భూమి ఏ గ్రామం/ప్రాంతంలో ఉంటే, ఆయా గ్రామ/ప్రాంతాల్లో మంజూరులు ఇవ్వాలన్నారు. ప్రతి దశలో ప్రభుత్వ మార్గదర్శకాలు తూ. చ. తప్పకుండా పాటించాలన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా తనిఖీలు పకడ్బందీగా చేయాలన్నారు. మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం ఇవ్వాలని, జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిసిఎస్ఓ చందన్ కుమార్, డీఏఓ పుల్లయ్య, పిడి హౌజింగ్ బి. శ్రీనివాస్, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, డీఎల్పిఓ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేల సారవంతానికి రైతులు పీఎస్బీని వినియోగించాలి

- ఖమ్మం అర్బన్ వ్యవసాయ విస్తరణ అధికారి బాలబత్తుల శిరిణ్మయి




**ఖమ్మం, జనవరి 15 (నినాదం న్యూస్):** రైతులు పాస్పరస్ సాల్యూ బులైజింగ్ బ్యాక్టీరియా (పీఎస్బీ) వాడటం ద్వారా నేల సారవంతం అవుతుందని ఖమ్మం అర్బన్ వ్యవసాయ విస్తరణ అధికారి బాలబత్తుల శిరిణ్మయి అన్నారు. పీఎస్బీ వినియోగం ద్వారా వరి, పెసర పంటలలో అధిక ఆదాయాన్ని పొందవచ్చని అన్నారు. బుధవారం వి వెంకటయపాలెం రైతువేదికలో జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా రైతు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఫాస్పరస్-సొల్యూబిలైజింగ్ బ్యాక్టీరియా (పీఎస్బీ) వ్యవసాయానికి, కమతాల్లో మట్టి ఆరోగ్యానికి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఇవి మట్టిలో ఉన్న అసొల్యూబుల్ ఫాస్పరస్ను పంటలు ఆహారం తీసుకోగలిగిన సొల్యూబుల్ రూపాలకు మార్చుతాయన్నారు. క్లస్టర్లో ఈ పథకం ద్వారా 35 ఎకరాల్లో వరి, అపరాలు పండించే రైతులకు 50 శాతం సబ్సిడీతో పీఎస్బీని అందిస్తున్నామన్నారు. ఈ పీఎస్బీ ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పసుపు బోర్డు ఏర్పాటు పట్ల ముగ్గుతో ధన్యవాదాలు తెలిపిన యువతి

- మోడీకి ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఎంపి అర్వింద్



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 15 (నినాదం న్యూస్):** నిజామాబాద్ కు జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేయడం పట్ల ఎంపీ అర్వింద్ కు ఓ యువతి వినూత్నంగా ధన్యవాదాలు తెలిపింది. నిజామాబాద్ నగరంలోని బోర్గాం(పి) కి చెందిన ఫోటోగ్రాఫర్ మల్లేష్ కుమార్తె చిన్నకరి భవాని కోట గల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది. సంక్రాంతి పండగ సంధర్బంగా వేసిన ముగ్గులో మోడీ, అరవింద్, కమలం పువ్వు చిత్రాలు గీసి వీరిద్దరిని ఇందూరు ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని పేర్కొంది. కాగా సోషల్ మీడియా ద్వారా ఈ చిత్రాన్ని చూసిన ఎంపి అర్వింద్ యువత వేసిన ముగ్గు తనని మంత్రముగ్ధుల్ని చేసిందని, తమ పట్ల యువతికి ఉన్న అభిమానానికి ధన్యవాదాలు తెలియజేశారు. సంబదిత ముగ్గు పోటోను నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ ప్రధాని మోడి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## ఘనంగా శ్రీవారి రథోత్సవం



**అల్వాల్, జనవరి 15 (నినాదం న్యూస్):** ధనుర్మాసంలో చివరి రోజు అయిన భోగి పండుగ రోజు 102 జంటలతో శ్రీ గోదారంగనాధుల తిరు కళ్యాణ మహోత్సవము ఘనంగా నిర్వహించారు. గోదారంగనాథ స్వాముల రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మల్కాజిగిరి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జి ఎన్ వి సతీష్ కుమార్ రథయాత్ర పాల్గొన్నారు ఆయనకు ఆలయ అర్చకులు సాదరంగా ఆహ్వానించి పూలమాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు భక్తులు పాల్గొన్నారు.

## పసుపుబోర్డును ప్రారంభించిన కేంద్ర మంత్రి పియూష్ గోయల్






- వర్చువల్‌గా కేంద్రమంత్రితో కలిసి ప్రారంభించిన ఎంపి అర్వింద్
- 40 ఏళ్ళ రైతుల పసుపు బోర్డు కల నిజం చేశాం
- నిజామాబాద్‌లో పాల్గొన్న ఎమ్మెల్యేలు, రైతులు

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 15 (నినాదం న్యూస్) :** జాతీయ పసుపు బోర్డును ఢిల్లీ నుంచి వర్చువల్ గాకేంద్రమంత్రి పీయూష్ గోయల్, ఎంపీ అరవింద్ ధర్మపురి ప్రారంభించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంగా పని చేయనున్న పసుపు బోర్డు ను నగరంలోని ఓ ప్రైవేట్ హొటల్ లో ఏర్పాటు చేయగా మంగళవారం ప్రారంభించారు. నిజామాబాద్ లో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, నిజామాబాద్ ఆర్మూర్ ఎమ్మెల్యేలు దన్ పాల్ సూర్యనారాయణ గుప్తా రాకేష్ రెడ్డి, స్పైసెస్ బోర్డు నేషనల్ సెక్రటరీ రమశ్రీ సుబ్రహ్మణ్యం లు రైతులు పాల్గోన్నారు. ఈ సంధర్భంగా కేంద్ర వాణిజ్య మంత్రి పియుష్ గోయల్ మాట్లాడుతూ ప్రధాని మోడి అశీస్సుల కారణంగానే పసుపు బోర్డు నిజామాబాద్ లో ఏర్పాటు చేశామని, పసుపు రైతులకు అలాగే తొలి పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి కి అభినందనలు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా రైతుల ఉత్పత్తులు ఇతర అనేక ఉత్పత్తులు గతంలో ఎక్కువగా ఎగుమతి అయ్యేవి కాదని, ప్రధాని మోడీ కృషితో ఆ పరిస్థితి మారిందన్నారు. తెలంగాణ, ఆంధ్రాలో నాణ్యమైన పసుపు పండిస్తారని అందుకే నిజామాబాద్ లో కేంద్రం పసుపు బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు కోసం ఎంపీ ధర్మపురి అరవింద్ కృషి చాలా ఉందని, పసుపు సాగు నాణ్యత మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. పసుపు ప్రాధాన్యం కరోనా సమయంలో అందరికీ తెలిసిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మార్కెటింగ్ ఎగుమతి రవాణా అన్నింటిపై కేంద్రంఆధ్వర్యంలో పసుపు బోర్డు దృష్టి సారిస్తుందని, 40 ఏళ్ళ రైతుల పసుపు బోర్డు కల నిజం చేశామన్నారు. నిజామాబాద్ కేంద్రంగా పసుపు బోర్డు పని చేస్తుందని దీని వల్ల పసుపు రైతుల అభివృద్ధికి మరింత ఊతమిస్తుందన్నారు. ఇప్పటి నుంచే పసుపు బోర్డు పనిచేయడం ప్రారంభిస్తుందని, స్పైస్ బోర్డు నిధులను ప్రస్తుతం దీనికి ఉపయోగిస్తామన్నారు. వచ్చే బడ్జెట్లో పసుపు బోర్డుకు తగిన నిధులు ఇస్తామని, పసుపు బోర్డు కు తగ్గిన అధికారులు సిబ్బందిని కేటాయిస్థామన్నారు. రెండేళ్లలో పసుపు ఉత్పత్తి రెండింతలు చేస్తామని, పెద్ద ఎత్తున ఎగుమతులను ప్రోత్సహిస్తాము అన్నారు. అనంతరం ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ తెలంగాణలో పసుపు బోర్డు కోసం నాలుగు దశబ్ధాలుగా రైతులు పోరాటం చేస్తున్నారన్నారు. రైతుల శ్రేయస్సు కోసం పసుపు బోర్డును నిజామాబాద్ లో ఏర్పాటు చేసిన ప్రధాని మోడికి కేంద్రమంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. మోడి నిజామాబాద్ రైతులకు ఇచ్చిన మాటకు కట్టు బడి పసుపు బోర్డు ఎర్పాటు చేయడం పసుపు పండించే రైతులకు మేలు కలుగుతుందన్నారు.

## సంక్రాంతి వేడుకలలో పాల్గొన్న డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఖమ్మం జనవరి 15(నినాదం న్యూస్):** పండితాపురం గ్రామంలో సంక్రాంతి సంబరాలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ నేటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజలు, ఖమ్మం జిల్లాలోని ప్రియతమ మంత్రుల నాయకత్వంలో ఖమ్మం జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకుంటున్నారని హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇల్లు, వ్యవసాయ కూలీలకు 6000 రూపాయలు చొప్పున సాయం, కొత్తగా రేషన్ కార్డులు మంజూరి, మరియు మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గ్యారంటీల పథకం అమలవుతున్నాయని, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నూతన పథకాలతో ప్రజాపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోత్ నరసింహనాయక్, శీలం పుల్లయ్య ఎల్.హెచ్ పి ఎస్ మండల మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, యువజన నాయకులు బాదావత్ నాగరాజు, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, షేక్ రబ్బానీ పాషా, బద్దల శేఖర్, మేకల లక్ష్మీనారాయణ, గుగులోత్ రవి బాదావత్ రవి, మరియు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ మృతదేహాలకు అన్నం శ్రీనివాస్ అంత్యక్రియలు



**ఖమ్మం,జనవరి 15(నినాదం న్యూస్):** అనాధ మృతదేహాలకు అన్నం సేవా సంస్థ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అంత్యక్రియలు బుధవారం నిర్వహించారు. గత నాలుగు రోజుల క్రితం ఖమ్మం జిఆర్పి పోలీస్ పరిధిలోని బోనకల్లు నాగులవంచ రైలు స్టేషన్ల మధ్యన గుర్తు తెలియని 45 సంవత్సరాల మగ మృతదేహం లభ్యం కాగా అట్టి మృతదేహాన్ని ఖమ్మం జి ఆర్ పి పోలీసులు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించి భద్రపరిచినారు మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు మృతదేహం కొరకు ఈరోజు వరకి ఎవరూ రానందున మృతదేహాన్ని దహన సంస్కార నిమిత్తం అన్నం ఫౌండేషన్ కి ఖమ్మం జిఆర్పి పోలీస్ వారి సమాచారం మేరకు అన్నం ఫౌండేషన్ ఖమ్మం జి అర్ పి ఎస్ ఐ పారుపల్లి భాస్కర రావు గారు, మరియు వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని తెల్ల వస్త్రంతో చుట్టి పూలదండలతో అలంకరించి ఖమ్మం నగరంలోని బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## బస్తీ దావఖానల్లో నాణ్యమైన సేవలు అందించాలి

- ఖానాపూర్ , నాగారం బస్తీదావఖానాలను ఆకస్మికంగా తనిఖీచేసిన డీఎంహెచ్‌వో



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 15 (నినాదం న్యూస్) :** బస్తీ దావఖానల్లో నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని డీఎంహెచ్‌వో రాజశ్రీ అన్నారు. బుధవారం ఖానాపూర్, నాగారం బస్తీదావఖానా లను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని, ఇతర వైద్యసేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని మాట్లాడుతూ ప్రతి ఆశ కార్యకర్త డ్యూ లిస్టును మెయింటైన్ చేస్తూ ఒకరోజు ముందే టీకాలు ఎవరికి ఇవ్వాలో వారిని బస్తి దావఖానాలకు వచ్చేలా చూడాలన్నారు. వ్యాక్సిన్ క్యారియర్ ఐస్ ప్యాక్సులో కూలింగ్ ఉండేలా చూడాలన్నారు. బస్తీ దావకానాల్లో , ఆరోగ్య కేంద్రాల్లో శుభ్రతను పాటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుకూలంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలన్నారు. ముఖ్యంగా సమయపాలన పాటిస్తూ ,ప్రతిరోజు ఓపిని చూడాలని, లీవ్స్ రిజిస్టర్ మైంటైన్ చేస్తూ, లీవ్స్‌ను డిప్యూటీ డిఎంహెచ్వోల అనుమతి తీసుకోవాలని, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ లు వారి స్థానంలో ఇతరులను వారికి బదులు నియమించాలని కోరారు. ఖానాపూర్ బస్తి దావకాన స్థానిక మొదక్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి, నాగారం బస్తీ దావకాన వారు స్థానిక పట్టణా ఆరోగ్య కేంద్రం సీతారాం నగర్ కాలనీ నుండి సరిపడా మందులను తీసుకోవాలన్నారు.రికార్డులు మెయింటైన్ చేయాలని, క్షేత్రస్థాయిలో గృహ సందర్శన చేసి వ్యాధిగ్రస్తులను బస్తీ దావకానకు తరలించేలా ఆశాలు, ఏఎన్ఎం లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## స్థానిక పెవిలియన్ గ్రౌండ్‌లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**ఖమ్మం,జనవరి 15(నినాదం న్యూస్):** స్థానిక పెవిలియన్ గ్రౌండ్‌లో జొన్నల గడ్డ మెమోరియల్ నేస్తమ్స్ ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ అంగరంగ వైభవంగా 48వ డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు, PSR యూత్ టౌన్ ప్రెసిడెంట్ దుంపాల రవి, కాంగ్రెస్ నాయకులు గుడిపూడి జగదీష్ సంయుక్తంగా బుధవారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రారంభించిన అనంతరం అతిథులు మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందిస్తూ నేటి యువత పూర్తిగా చదువులకే పరిమితమవుతున్న సందర్భంలో ఇటువంటి టోర్నమెంట్స్ నిర్వహించి వారిని శారీరకంగా మానసికంగా ఎంతో అభివృద్ధి చెందటానికి ఉపయోగపడతాయని. కావున ఇటువంటి టోర్నమెంట్స్ నిర్వహించటం యువతకు శుభ సూచకమని వారు తెలియ జేశారు. టోర్నమెంటు విజేతలకు మొదటి బహుమతి తోట రమేష్ 20,000 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి అబ్దుల్ రెహ్మాన్ 12,000 వేల రూపాయల బహుమతులను ప్రకటించి యువతను ఉత్సాహ పరుస్తున్న జొన్నలగడ్డ హరీష్ మెమోరియల్ నేస్తం క్రికెట్ టోర్నమెంట్ వారికి అభినందన తెలుస్తూ భవిష్య త్తులో ఇటువంటి ఇంకా అనేక టోర్నమెంట్లను నిర్వహించాలని వారు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ టోర్నమెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జేసీఐ ఇందూరు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు




**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 15 (నినాదం న్యూస్) :** జెసిఐ అలుమ్ని క్లబ్, జెసిఐ ఇందూరు ఆద్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. మంగళవారం నిజామాబాదు నగరంలోని ఇంద్రాపూర్‌లో పిల్లలకు గాలిపటాలు మిఠాయిలు పంపిణీ చేశారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జేసీసి ఉపాధ్యక్షులు జిల్కర్ విజయానంద్,జేసిఐ ఇందూర్ అధ్యక్షురాలు పెందోటి గౌతమి,కార్యదర్శి కె.జైపాల్, ,జోన్ ఆఫీసర్ నయన్, ప్రోగ్రామ్ చైర్మెన్ కోడూరు శ్రీనివాస్, పూర్వాధ్యక్షులు రబ్రహ్మం, పి.చంద్రశేఖర్, గంగాదాస్,లావణ్య,మనోజ్, సభ్యులు నాగేందర్, నాగరాజు,నిపున్,స్వరూప్ పాల్గొన్నారు.

## బైక్ చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్తుడు అరెస్ట్

- తొమ్మిది బైక్‌లు రికవరీ



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 15 (నినాదం న్యూస్) :** దొంగతనాలకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి 9 బైక్ లను రికవరి చేసినట్టు ఎస్ హెచ్ఓ రఘుపతి తెలిపారు. నగరంలోని శాంతినగర్ కు చెందిన ప్లంబర్ పని చేసే అదిల్ గతంలో బైక్ దొంగతనాలకు పాల్పడగా పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. జైలు నుంచి విడుధల తరువాత హైదరాబాద్, నవీపేట్, బోధన్, నిజామాబాదు లల్లో 9 మోటార్ సైకిల్స్ దొంగతనాలు చేసినట్టు టౌన్ పోలీస్‌లు అదుపులోకి తీసుకొని విచారించగ వెలుగు చూసింది. అదిల్ చేసిన దొంగతనాలు ఒప్పుకొని, తాను దొంగతనం చేసిన మోటార్ సైకిల్స్‌ని చూపించగా 9 బైక్‌లను రికవరీ చేసి అతడిని కోర్ట్ లో ప్రవేశపెట్టడం జరిగిందని ఎస్‌హెచ్‌వో తెలిపారు.

**భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి॥**
మణుగూరు బ్రాంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

**బంగారు నగల వేలం ప్రకటన**

'ఎక్కడ ఎట్లా ఉన్నవి అక్కడ అలాగే' ప్రాతిపదిక మీద బంగారు ఆభరణములు **ది.31-01-2025 (శుక్రవారం) ఉదయం 10.00 గంటలకు** బ్యాంకు ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వాటికి సంబంధించిన ఋణగ్రహీతల వివరాలు దిగువ తెలియజేయుచున్నాము. పాటదారుల ఏ ఆఫరునైనా అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి హక్కు కలదు. పాటదారులు పాడిన మొత్తం ఇచ్చేంత వరకు ఆభరణాలు క్లయిమ్ చేయడానికి హక్కు లేదు.

1) **BSSG-3887/842, గొట్టాల శివజ్యోతి, భర్త : శ్రీను,** ఇం.నెం. 10-1-101, పైలట్ కాలనీ, మణుగూరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. గ్రా॥ **29.600.**

2) **BSSG-3887/832, గొట్టాల శివజ్యోతి, భర్త : శ్రీను,** ఇం.నెం. 10-1-101, పైలట్ కాలనీ, మణుగూరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. గ్రా॥ **45.000.**

**షరతులు: 1)** వేలంలో పాల్గొనదలచిన వారు వేలం రోజు సంబంధిత బ్రాంచిలో **ఉదయం 10.00 గంటలకు** PAN & AADHAR కాపీతో సహా EMD క్రింద రూ.10,000/- చెల్లించి పాల్గొనవలెను. **2)** హెచ్చు పాటదారుడు వేలం సొమ్మును వెంటనే చెల్లించవలెను. లేనియెడల ధరావత్తు సొమ్ము వాపసు చేయబడదు. **3)** వేలం వాయిదా వేయుటకు, నిలుపుదల చేయుటకు లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలం పాట లావాదేవీలలో బ్యాంకు వారిదే తుది నిర్ణయమని గ్రహించవలెను. **4)** ఉదహరించిన ఖాతాదారులలో ఎవరైనా మరణించి ఉండిన యెడల వారి వారసులకు కూడా ఈ ప్రకటన పూర్వకముగా తెలియజేసినట్లుగా గ్రహించవలెను. **5)** ఆభరణములు వేలం వేయగా వచ్చిన హైకముతో రుణం తీరని యెడల మిగిలిన అప్పును సంబంధిత అప్పుదారుని నుండి చట్టపరంగా వసూలు చేయుటకు బ్యాంకుకు అధికారం కలదు. **6)** తాకట్టుదారులు ఇదే చివరి నోటీసుగా భావించి బకాయిలు చెల్లించగలరు. తదుపరి ఏ విధమైన ఆక్షేపణలు అంగీకరించబడవు. **వివరాలకు సంప్రదించగలరు. సెల్ : 99663 41800.**

తేది: 15-01-2025, మణుగూరు — -బ్రాంచి మేనేజర్

# కాళేశ్వర క్షేత్ర అభివృద్ధికి సహకరించండి

- రామగిరి ఖిల్లాను టూరిజం హబ్‌గాగా మార్చండి
- కేంద్ర మంత్రికి మంత్రి శ్రీధర్ బాబు వినతి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన ఆలయాల్లో ఒకటైన 'కాళేశ్వరం క్షేత్రంతో పాటు రామగిరిఖిల్లాను ఆధ్యాత్మిక, వారసత్వ పర్యాటక సర్క్యూట్ గా గుర్తించి అభివృద్ధి చేయాలని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం ఆయనను కలిసి మంథని నియోజకవర్గ పరిధిలోని కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయం, రామగిరి ఖిల్లాను టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చొరవ చూపాలని వినతి పత్రం అందజేశారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలో గోదావరి నది ఒడ్డున వెలిసిన కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయానికి వేయ్యేళ్లకు పైగా చరిత్ర ఉందని, దేశంలో ఎక్కడా కనిపించని విధంగా గర్భ గుడిలో రెండు శివలింగాలు పూజలందుకుంటున్నాయని తెలిపారు. ఒకటి ముక్తేశ్వరునిది (శివుడు), మరొకటి కాళేశ్వరునిదని (యముడు), ఏటా లక్షలాది మంది భక్తులు ఈ ఆలయాన్ని దర్శించుకుంటున్నట్లు వివరించారు. ఈ ఏడాది మేలో సరస్వతి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని. 30 లక్షల నుంచి 40 లక్షల మంది ఇక్కడ పవిత్ర స్నానాలను ఆచరించేందుకు వస్తారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. 2027లోనూ గోదావరి పుష్కరాలు జరగనున్నాయని. అప్పుడు కోటి మందికి పైగా భక్తులు వచ్చే అవకాశముందని తెలిపారు. సోమ్ నాథ్, కేదార్ నాథ్, మహాకాళేశ్వర్, అయోధ్య, కాశీల మాదిరిగా ఎంతో ప్రత్యేకత కలిగిన ఈ ఆలయాన్ని కూడా ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక, ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేయవచ్చని, ఇప్పటికే ఇందుకు సంబంధించి సమగ్ర ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. దీని అమలుకు కేంద్రం సహకరించాలన్నారు. భక్తుల సౌకర్యార్థం పుష్కరాలు మొదలయ్యే నాటికి ఈ అభివృద్ధి పనులను పూర్తి చేసేలా చొరవ చూపాలని ఆయనను కోరారు. అలాగే రామగిరిఖిల్లాకు సుమారు 1200 ఏళ్ల చరిత్ర ఉందని, రామాయణంలోనూ దీని గురించిన ప్రస్తావన ఉందన్నారు. రాముడి ఆలయాలు, జలపాతాలు, ఎన్నో ఔషధ మొక్కలు ఇక్కడున్నాయని, ఒక ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రానికి కావాల్సిన అన్ని ఆకర్షణలు ఇక్కడున్నట్లు తెలిపారు. ఈ ఖిల్లాను సందర్శించేందుకు ఎక్కడెక్కడి నుంచో పర్యాటకులు వస్తుంటారని, స్వదేశీ దర్శన్ 2.0 లేదా ఇతర పథకాల కింద ఈ ఖిల్లాను మెగా టూరిజం హబ్ గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని ఆయన కోరారు.

## ఆకట్టుకున్న మండపం



**మంగపేట, జనవరి15 (నినాదం న్యూస్) :** శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి వారి వరపూజ (నిశ్చయ తాంబూల స్వీకరణ )కార్యక్రమం సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపం భక్తులను ఆకట్టుకుంది. నిశ్చయ తాంబూల స్వీకరణ కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన మండపాన్ని రంగు రంగుల డిజైన్లు,పచ్చి పూలతో అలంకరణ చేశారు. మల్లూరు గ్రామంలోని శ్రీ శివసాయి టెంట్ హౌజ్ యజమాని ధర్మపురి శ్రీనివాస్ (సాక్షి శ్రీను ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం భక్తులను ఆకట్టుకుంది.

## కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ములుగు మండలం జగ్గనపేట గ్రామంలో శ్రీ పుట్ట మల్లన్న బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో రాష్ట్ర మంత్రి సీతక్క తనయుడు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి ప్రజలంతా సుఖ,సంతోషాలతో ఉండాలని వేడుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవాల్లో జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ , నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్ , ములుగు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్ , కిసాన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నూనెటి శ్యామ్ , యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నేపాల్ రావు , కోశాధికారి అన్వేష్ , మాజి సర్పంచ్ సాంబయ్య, జిల్లా నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**చింతపల్లి, జనవరి15 (నినాదం న్యూస్) :** మండల కేంద్రానికి చెందిన వద్యు రమేష్ నాయక్, శారద దంపతుల కూతురు వైష్ణవి జన్మదిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారిని ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో ఉప్పల యాదయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో అయ్యప్ప మాలదారుడు మృతి



**కోదాడ/అనంతగిరి, జనవరి15 (నినాదం న్యూస్):** శబరిమలై అయ్యప్ప స్వామి వద్ద ఇరుముడి సమర్పించేందుకు వెళుతూ మార్గమధ్యంలో గుండెపోటుతో అనంతగిరి మండలం త్రిపురవరం గ్రామానికి చెందిన వ్యక్తి మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన గరిడేపల్లి ఆదినారాయణ,రంగమ్మ కుమారుడు గరిడేపల్లి వీరయ్య ( 40) అయ్యప్ప మాల ధరించి 45 రోజులు పూర్తి చేసుకున్న అనంతరం శబరిమలైలో ఇరుముడి ఇచ్చేందుకు వెళుతూ కొండ ఎక్కే క్రమంలో మంగళవారం మధ్యాహ్నం మార్గమధ్యంలో ఊపిరి ఆడక కుప్పకూలడంతో హుటాహుటిన పక్కనే ఉన్న స్వాములు స్థానిక ఆసుపత్రికి తీసుకువెళ్లగా గుండెపోటుతో మృతి చెందినట్లుగా తెలిపినట్లుగా వారు పేర్కొన్నారు. వీరయ్య మృతితో త్రిపురగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వీరయ్య మృతదేహం కోసం భార్యా శ్రీలత, పిల్లలు అలేఖ్య, అజయ్ ఎదురుచూస్తున్నారు బుధవారం రాత్రికి మృతదేహం త్రిపురవరం గ్రామం చేరే అవకాశం ఉంది.

# అర్హులందరికి ప్రభుత్వ ఫలాలు చేరేలా పటిష్ట కార్యాచరణ

- జనవరి 26 నుంచి నాలుగు నూతన పథకాల అమలు
- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి, (నినాదం) :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరేలా పటిష్ట కార్యాచరణ చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మరో నాలుగు పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని, ఇందులో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులు అనవసర అపోహలు పెట్టుకోవద్దని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 2023-24 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలుగా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, జనవరి 16 నుండి 20 వరకు గ్రామ సభలు నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత, ఏ గ్రామంలో ఎంత మంది అర్హులకు మొదటి విడత ఇల్లు అందించాలనేది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులను, ఎంపిడిఓలను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని లేదా కలెక్టరేట్లోనీ కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ ప్రకటనలో కోరారు.

## 16,17వ తేదీలలో జరిగే అన్నారం షరీఫ్‌కు
# మాజీ ఎమ్మెల్యే పెద్ది ఖిలాఫ్ సమర్పణ



**నర్సంపేట, జనవరి 15(నినాదం) :** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగృహం నందు అన్నారం షరీఫ్ దర్గాకు గిలాఫ్ ముస్లిం పెద్దలకు బుధవారం సమర్పించారు.ఈ సందర్భంగా మత పెద్దలంతా పెద్ది సుదర్శన్ రెడ్డి గ నియోజకవర్గ ప్రజలంతా అల్లా దీవెనలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఎండి.పాషా,ఉమ్మడి జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండి నహీముద్దీన్,పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి,ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయుడి రవీందర్ రెడ్డి,నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షులు బాణోత్ సరంగపాణి,బీఆర్టీయు జిల్లా అధ్యక్షులు గోనే యువరాజ్,నెక్కొండా మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య,అడ్వకేట్ కొమ్ము రమేష్,నర్సంపేట మండల మాజీ కొఆప్షన్ మెంబర్ ఎండి చాంద్ పాషా, టౌన్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.అబ్జల్ పాషా,ఖానాపురం మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు . మస్తాన్, నల్లబెల్లి మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి.. నన్ను సాబ్,ఎండి భోలె పాషా, నిజాం, ఖాదర్ ముస్తఫా, రాయాన్ రాజా,చాంద్ పాషా, సర్దార్, జావిద్, హరన్ రషీద్, రియాన్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగులతో సంక్రాంతి ఉత్సవాలు
# నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరెడ్డి



**నర్సంపేట, జనవరి 14(నినాదం) :** బాలసముద్రం లోని మల్లికాంబ వికాస కేంద్రంలో మానసిక వికలాంగులతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంగళవారం సంక్రాంతి ఉత్సవాలను కుమారుడు అవియుక్త రెడ్డి, కూతురు అనన్య రెడ్డి తో కలిసి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ మల్లికాంబ మనోవికాస కేంద్రం సేవలు అద్భుతమన్నారు.మల్లికాంబ మనోవికాస కేంద్రానికి విద్యుత్ సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు మానసిక దివ్యాంగుల అభ్యున్నతి కోసం పాటుపడతానన్నారు. దివ్యాంగులకు కావలసినటువంటి పరికరాలను అందిస్తామని, నిరంతరం వారికి కావలసినటువంటి బియ్యంతో పాటు నిత్యవసరాలు అందిస్తామని, పిల్లల ఆరోగ్యం పట్ల వైద్యుల సౌకర్యాన్ని కూడా కనిపిస్తామని ఎమ్మెల్యే మాధవరెడ్డి తెలిపారు. అనంతరం పిల్లలకు బహుమతులు పంపిణీ చేశారు.

# క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందజేత



**ములుగు ప్రతినిధి, (నినాదం) :** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలో రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీనాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య మండలంలోని క్రీడాకారులకు క్రికెట్ కిట్ ను అందజేశారు. యువతలో క్రీడను ప్రోత్సహిస్తున్న యువజన నాయకులు దనసరి సూర్యకు క్రీడాకారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు తాటి రాజబాబు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సునార్కని రాంబాబు, మండల కోఆర్డినేటర్ దుర్గం ప్రభాకర్, టౌన్ అధ్యక్షులు మంగళారం సత్యం, జిల్లా సోషల్ మీడియా కో కన్వినర్ సునార్కని సాంబశివ, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ దుర్గం బైరేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దబ్బాగట్ల శ్రీనువాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీదరి సుమన్, బొగ్గుల సుధాకర్, జంగా కృష్ణ,వంగల సుమన్, మాదాసు రాజేందర్, తిప్పనపల్లి సమ్మయ్య, చెర్ప పగిడయ్య, రాంబాబు, నర్సింగరావు ఎన్ఎస్‌యూఐ నాయకులు సునార్కని జెలందర్, జనగాం రాజు, జనగాం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి

**మంగపేట, జనవరి15 (నినాదం న్యూస్) :** అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన బుధవారం మండల కేంద్రంలోని సంద్రొని ఒర్రే ప్రాంతంలో వెలుగు చూసింది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన చెట్టే నాగమ్మ (78) అనే ఒంటరి వృద్ధురాలు మంగపేటలోని వృద్ధాశ్రమంలో అడపాదడపా ఉంటూ పోషణ పొందేది. భర్త, పిల్లలు లేని నాగమ్మ వృద్ధాప్యంలో ఒంటరితనంతో బాధపడుతూ మంగళవారం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన కొందరు మంగపేట కోమటిపల్లి గ్రామాల మధ్య గల సంద్రోని ఒర్రె సమీపంలో ఓ వృద్ధురాలు ఉరి వేసుకుని మృతి చెందిందని పోలీసులకు తెలపడంతో పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి విచారించగా మృతి చెందింది చెట్టె నాగమ్మ అని తెలిసింది . కాగా నాగమ్మ బంధువు కోడెం తిరుపతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నట్లు ఎస్సై టివిఆర్ సూరి తెలిపారు.

## గోదావరి నదికి హారతి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో గోదావరి నది హారతి ఘనంగా నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా సాయంత్రం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి అలయం నుండి అర్చకులు ఆలయ అధికారులు , భక్తులు మంగళ వాయిద్యాలతో కాలినడకన త్రివేణి సంగమ గోదావరి నదికి చేరుకొని గోదావరి మాతకు అర్చకులు పాలు,పూలు,పండ్లు ,సారె సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మూడు హారతులు వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు,భక్తులు పాల్గొన్నారు.

# తప్పుడు ఆరోపణలు మానుకోవాలి



**కోదాడ/అనంతగిరి, జనవరి 15(నినాదం న్యూస్):** తప్పుడు ఆరోపణలు మానుకోవాలని అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామానికి చెందిన తెలగపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత కొన్ని నెలల క్రితం నా భార్య విద్యుత్తు షాకుతో మరణించారు. టాటా బీమా ఇన్సూరెన్స్ ద్వారా 10 లక్షల రూపాయలు బీమా సౌకర్యం తపాలా శాఖా పాసుబుక్ ఖాతాలోకి జమచేశారు. అట్టి రూపాయలను నా ఇద్దరి కూతుర్ల పేరున పిక్స్ డిపాజిట్ తపాలా శాఖ ఆధ్వర్యంలో జమ చేశానని అన్నారు. కొందరు గ్రామస్తులు 50 లక్షల రూపాయలు వచ్చినాయని నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని అన్నారు. నా పిల్లల భవిష్యత్తు కోసం ఎంతటికైనా సిద్ధంగా ఉన్నానని అన్నారు . నేను నా పిల్లలకు ద్రోహం చేసే వ్యక్తిని కాదు గ్రామంలో కొంతమంది సూటి పోటీ మాటలు జీర్ణించుకోలేక పోతున్నానని మండిపడ్డారు. ఇకనైనా ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేస్తే సహించబోనని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు... ఇట్టి విషయంపై గ్రామ పోస్ట్ అధికారి కొల్లు జ్యోతిని వివరణ కోరగా ఇద్దరు కూతుర్ల పేరుమీద పది లక్షల రూపాయలు పిక్స్ డిపాజిట్ చేశారని తెలిపారు.

## లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



**చింతపల్లి, జనవరి 15(నినాదం న్యూస్) :** మండలంలోని భట్టు గూడెంలో కొలువు తీరిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో సంక్రాంతి పండుగ సంబరాల సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బాలు నాయక్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, రవి నాయక్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి,మాజి ఎంపీటీసీ సదానందం,నాయకులు రాజు , ఆంధ్ర రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా లింగగిరి
# శ్రీ లక్ష్మీ చెన్నకేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**నర్సంపేట, జనవరి 14(నినాదం) :** నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో శ్రీ లక్ష్మి చెన్న కేశ్వరస్వామి బ్రహ్మోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఆయన కుమారుడు అవియుక్త రెడ్డి విచ్చేసి స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దొంతి, అవియుక్త రెడ్డి లకు స్వామి కండువా కప్పి వేద మంత్రాలతో అందరిని ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంతో పాటు తెలంగాణా రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని, ఆర్థికభివృద్ధి జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, టీపీపీసీసీ సభ్యులు పెండెం రమానంద్, సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, వీరారెడ్డి, గోపాల్ నాయక్, అఖిల్,నియోజకవర్గం నాయకులు, మండలం నాయకులు పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న ధనసరి సూర్య



**మంగపేట, జనవరి 15 (నినాదం న్యూస్) :** మంగళవారం రాత్రి మండలంలోని మల్లూరులో జరిగిన శ్రీ హేమచల లక్ష్మి నరసింహస్వామి నిశ్చితార్థ మహోత్సవ కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ( రాష్ట్ర మంత్రి సీతక్క కుమారుడు ) ధనసరి సూర్య హాజరయి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. స్వామి వారి వర పూజ కార్యక్రమానికి విచ్చేసిన ధనసరి సూర్యకు ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రవణం సత్యనారాయణ సాదర స్వాగతం పలికి స్వామి వారి శేష వస్త్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్, కాంగ్రెస్ పార్టీ మీడియా ఇంచార్జ్ కర్రి నాగేందర్ బాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ , బ్లాక్, మండల, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులను గుర్తించండి : తహసీల్దార్ రవీందర్




**మంగపేట, జనవరి15 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతూ భరోసా, ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు పథకాల లబ్దిదారుల ఎంపికలో అర్హులైన వారిని గుర్తించాలని మంగపేట తహసీల్దార్ తోట రవీందర్ సూచించారు. రైతూ భరోసా, ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు మండలంలో అమలుచేయుటలో భాగంగా బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి తుల రవి అధ్యక్షతన మండలంలోని వ్యవసాయ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులతో సన్నాహక సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ తోట రవీందర్ మాట్లాడుతూ నాలుగు పథకాల అమలు చేయటలో భాగంగా సమన్వయ కమిటీ, క్షేత్ర స్థాయి పర్యటన, గ్రామ సభల ఏర్పాటు వంటి అంశాలను పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎం.పీ.డీ.ఓ బి. భద్రు గారు, మండల వ్యవసాయ అధికారి నేదునూరి చేరాలు , ఎం.పీ.డీ.ఓ సూపరెండెంటివ్ ఆలేటి సుదర్శన్,ఎం.పీ.ఓ మమత, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వరరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు కిషోర్ కుమార్ , బి.సురేష్ ( మంగపేట ), పోరిక రూప్ సింగ్, వెంకట రమణ, సురేష్ ( రాజుపేట ), హేమంత్, పాషా, అంజన్ కుమార్, డి.సుదీర్, ఎట్టి రాంబాబు, ఎం.రాజేష్, సుదర్శన్, సలీం, సంపత్, సంతోష్, పూసం సుధారాణి, వనజ, ఉపేంద్ర, రాజ్యలక్ష్మి, కోరం రాజు, స్వప్న, ఆమని తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**కోడంగల్, జనవరి 15 (నినాదం న్యూస్):** దౌల్తాబాద్ మండలం గుండేపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ నాగప్ప తండ్రి వెంకటయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి బుధవారం పరామర్శించారు, వెంకటయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు, ఆయన కుటుంబాన్ని ఓదార్చి సానుభూతి వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కోట్ల మహిపాల్. మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి. కొడంగల్ మండల బిఆర్ ఎస్ అధ్యక్షులు దామోదర్ రెడ్డి. బోంరాస్ పేట్ బిఆర్ ఎస్ మండల అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి.కౌన్సిలర్ మదుసుదన్ యాదవ్. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బీములు.మాజీ సర్పంచ్ మదుసుదన్ రెడ్డి. గ్రామ అధ్యక్షులు సాయిరెడ్డి.మాజీ ఎం పిటిసి నర్సప్ప.గ్రామలు యువ నాయకులు మహిపాల్.నర్సింహ.మెరుగు రవి.జగతి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా ఘనంగా కనుమ వేడుకలు



**చేవెళ్ల, జనవరి15(నినాదం న్యూస్):** సంక్రాంతి పండుగను ఊరూరా ఘనంగా నిర్వహించారు. మంగళవారం, బుధవారం సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో ఎక్కడ చూసినా సందడి నెలకొంది. మహిళలు ఉదయమే లేచి వాకిళ్లలో కళ్లాపి చల్లి రంగు రంగులు ముగ్గులు వేసి ప్రతి తెలుగు లోగిళ్లలో పండుగ శోభ సంతరించుకుంది. పండుగ సందర్భంగా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. చేవెళ్లలోని శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు చేశారు. యువకులు గాలిపటాలు ఎగురవేస్తూ సంతోషంగా గడిపారు. గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో యువతకు కబడ్డీ వాలీబాల్ పోటీలు నిర్వహించారు. సంక్రాంతిని పురస్కరించుని ప్రత్యేకపూజలు చేశారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు ఆర్థికసాయం



**అల్వాల్, జనవరి 15 (నినాదం న్యూస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆల్వాల్ ఆధ్వర్యంలో రిసాలాబజార్ కు చెందిన పేద కుటుంబానికి చెందిన ఎం బి దేవేందర్ డయలిసిస్ పేషెంట్ తన కుటుంబ అవసరార్ధం బియ్యం పప్పుదినుసులు లైన్స్ క్లబ్ వారు అందజేశారు. శ్రీ దేవేందర్ గత మూడు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవడం క్లబ్ దృష్టికి రావడం తో క్లబ్ సభ్యులందరూ శ్రీ దేవేందర్ ను ఆదుకోవడానికి ముందుకొచ్చారు. ఈ సహాయం ఇక ముందు కూడా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆల్వాల్ ప్రెసిడెంట్ లయన్ పి.జయంతి, లయన్ యశోద, లయన్ . కిష్టయ్య, లయన్ పి.సత్యనారాయణరావు సంఘ సేవకులు శ్రీ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## కేపీఎల్, ఆర్పీఎల్ విజేతలకు బహుమతులు అందిస్తున్న దశరథ్ నాయక్



**మహేశ్వరం, జనవరి 15 (నినాదం న్యూస్):** ఈరోజు కడ్తాల్ మండలంలోని కోర్షకొండ తండా లో నిర్వహించిన కోర్షకొండ తండా ప్రీమియర్ లీగ్ (కేపీఎల్) విజేతలకు లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మొదటి బహుమతిని అందించారు. మొదటి విజేతలకు (బుడియా బాపు టీమ్) జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10000 రూపాయల నగదు బహుమతి అందించగా, రెండో బహుమతి (తుల్జా భవాని) విజేతలకు మాజీ 12వ వార్డు సభ్యులు సౌజన్య రాజు నాయక్ 5000 రూపాయల నగదు బహుమతి అందించారు. అలాగే రేఖ్య తండాలో రేఖ్య తండా ప్రీమియర్ లీగ్ (ఆర్పీఎల్) మొదటి విజేతలకు పాత్లావత్ శ్రీధర్ 50,000 వేల రూపాయల నగదు బహుమతిని దశరథ్ నాయక్ చేతుల మీదుగా కెప్టెన్ వినోద్ నాయక్ కు అందించారు. రెండు బహుమతి వర్త్యావత్ రఘువీర్ ఇచ్చిన 20,000 వేల రూపాయలను కెప్టెన్ శ్రీను నాయక్ కు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్ డైరెక్టర్ సేవ్య నాయక్ నాయకులు రాములు శ్రీను నాయక్ కోటియ్య రాజు నాయక్ వీర దేవ్ గోపాల్ భాస్కర్ శ్రీను సూర్య రాజశేఖర్ భాస్కర్ మహేష్ కుమార్ వినోద్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## కనుమ పండుగ సందర్భంగా హెూమం



**అల్వాల్, జనవరి 15 (నినాదం న్యూస్):** మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కానాజీ గూడ లో బుధవారం కనుము సందర్భంగా ప్రత్యేక హెూమాలు పూజలు చేసిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. వేకువ జామున సుప్రభాత సేవ వస్త్రాలంకరణ సేవ 32 ఔషదీకృత ద్రవ్యాలతో విశేష అభిషేకం మోదకములు తేనె మల్లె తామర పుష్పాలతో విశేష పూజలు లక్ష్మీ గణపతి మూల మంత్రము ఇచ్చేది పూజలు నిర్వహిస్తారు అన్నప్రసాద వితరణ భూదాన మనకు సమర్పించిన భక్తుల గోత్రనామాలను స్వామివారికి తెలియజేసి ఆశీర్వచనాలు ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# కౌకూర్ రోడ్ల విస్తరణపై మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ

- స్థానికుల ప్రశంసలు



**అల్వాల్, జనవరి 15 (నినాదం న్యూస్):** మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని కౌకూర్ , భరత్ నగర్ కాలనీల రోడ్ల విస్తరణకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ప్రత్యేక చొరవతో అధికారులు యుద్ధ ప్రాతిపాధికన చర్యలు చేపడుతున్నారనీ స్థానిక నాయకులు తుడిమెళ్ల మల్లికార్జున్ పేర్కొన్నారు. బుధవారం ఇక్కడి రోడ్లను జిహెచ్ఎంసీ అధికారులు ఎఈ రవల్లి, అఫ్రోజ్ లు జేకే ఆర్కేడ్ కాలనీని సందర్శించి రోడ్ల అభివృద్ధిలో బాగంగా చర్యలు చేపట్టారు.గత కోన్నేళ్లుగా రోడ్లు అస్తవ్యస్థంగా మారడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నానేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి చొరవతో ఇక్కడి రోడ్లకు మహార్ధశ పట్టనుందనీ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో కాలనీ సభ్యులు అశ్విన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, శివరాజ్, రూపేందర్ రెడ్డి, రాకేష్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

## ఊరెళ్ల ప్రీమియర్ లీగ్ విజేత చింతల్ బస్తిటీం





- వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించిన మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్

**చేవెళ్ల, జనవరి 15(నినాదం న్యూస్):** ఊరెళ్ళ ప్రీమియర్ లీగ్ విజేతగా చింతల్ బస్తి టీం నిలిచింది. చేవెళ్ల మండలం ఊరెళ్ళ గ్రామం మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్ తన తండ్రి స్వర్గీయ కర్నె శ్రీశైలం జ్ఞాపకార్థం వాలీబాల్ టోర్నమెంట్ను నిర్వహించారు. టోర్నమెంట్ కు చేవెళ్ల సీఐ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. టోర్నమెంట్లో మొత్తం 9 జట్లు పాల్గొనగా విజేతగా చింతల్ బస్తి టీం నిలిచింది. రన్నర్ గా అంబేద్కర్ టీం నిలిచింది. ఈ సందర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి కృష్ణారెడ్డి, బిజెపి నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ జాంగిర్, దామరగిద్ద మాజీ సర్పంచ్ వెంకటేష్ గుప్తా, వార్త రిపోర్టర్ వెంకటేష్, విఠలయ్య, మాజీ వార్డు సభ్యులు వీరేశం, యాదయ్య, పరమేశ్వర్, యాదయ్య, వెంకటేష్, చింతల్ బస్తి టీం సభ్యులు వంశీ, రమేష్, ప్రవీణ్, షకీల్ నరేష్, బాలు, నరేష్ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప్పల్ వెంకటేష్ జన్మదిన వేడుకలు



**మహేశ్వరం, జనవరి 15 (నినాదం న్యూస్):** కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు లక్ష్మీ నర్సింహారెడ్డి తులసి రామ్ నాయక్ హరిచంద్ నాయక్ సులోచన సాయిలు డైరెక్టర్ సేవ్య నాయక్ నాయకులు నరసింహ పాండు రామచంద్రయ్య వెంకటేష్ హెచ్ ఆర్ మహేష్ సిహెచ్ మహేష్ శ్రీకాంత్ రమేష్ అంజి సురేష్ కృష్ణ రాజా వినోద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల ఉపాధ్యక్షులు బీఆర్ఎస్‌లో చేరిక

- కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన దశరథ్ నాయక్



**మహేశ్వరం, జనవరి 15 ( నినాదం న్యూస్):** సరియాతో పాటు బూత్ కమిటీ అధ్యక్షుడు వినోద్ హిరా నాయక్ కిరణ్ లతోపాటు దాదాపు 10 మంది బిజెపి నాయకులు పార్టీ లో చేరారు. వారిని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పార్టీలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో లేకున్నా బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు విశ్వాసం నమ్మకం ఉందని అందుకే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా ఏదో చూపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్ శ్వేతా భూనాథ్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు రమణ నాయకులు రమేష్ శ్రీను సోమ్లా దశరథ్ పత్తి శ్రీను దేవా రాజు కిరణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ధర్నాను విజయవంతం చేయండి

- చేవెళ్ల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్



**చేవెళ్ల, జనవరి 15(నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలో జనవరి 17 వ తేదీన జరిగే రైతు మహా ధర్నా ను విజయవంతం చేయాలని చేవెళ్ల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు. బుధవారం ఆయన ప్రజా జ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని అన్నారు. ఎన్నికల వేళ రైతులకు 15 వేలు రూపాయలు రైతు భరోసా నిధులు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు 12 వేలు ఇస్తానని అనడం సిగ్గుచేటు అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో కాలేదన్నారు. ఇలా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం చెందిన అసమర్థ కాంగ్రెస్ పార్టీ పాలనపై వ్యతిరేకంగా షాబాద్ లో రైతు మహా ధర్నాను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొంటారన్నారు. రైతు మహా ధర్నా ను విజయవంతం చేయడానికి చేవెళ్ల మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ మాజీ సర్పంచులు గ్రామాల అధ్యక్షులు ఎంపిటీసీలు బిఆర్ఎస్ కార్యకర్తలు, వివిధ గ్రామాల రైతులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బాంబే హైలోని ఓఎన్జీసీ చమురు వెలికితీత క్షేత్రాన్ని సందర్శించిన ఎంపీ రవిచంద్ర



**ఖమ్మం, జనవరి 15(నినాదం న్యూస్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బాంబై హైలోని చమురు వెలికితీత క్షేత్రాన్ని సందర్శించారు. పెట్రోలియం, సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యులుగా ఉన్న ఎంపీ రవిచంద్ర బాంబై హైలోని పెట్రోలియం డ్రిల్లింగ్ సెంటర్ సందర్శించగా, దాని పనితీరును గురించి ఓఎన్జీసీ అధికారులు ఆయనకు వివరించారు. స్థాయి సంఘం ఈనెల 10నుంచి 13వతేదీ వరకు జరిపిన అధ్యయన యాత్రలో ఎంపీ రవిచంద్ర పాల్గొని ముంబాయికి సమీపాన అరేబియా సముద్రంలో ఉన్న బాంబై హైలో నెలకొన్న ఓఎన్జీసీ పెట్రోలియం చమురు వెలికితీత క్షేత్రాన్ని సందర్శించారు.

## మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలి



**ఆళ్లపల్లి, జనవరి 15 నినాదం న్యూస్ :** జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలపై మండల కేంద్రంలో ని రైతు వేదికలో ఎంపీడీవో తేజావత్ శ్రీను, వ్యవసాయ శాఖ ఏవో అనిల్ కుమార్, తాసిల్దార్ శకుంతల అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యదర్శులు,ఏఈఓలు, రెవెన్యూ సిబ్బందితో రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి సమీక్ష నిర్వహించి మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సిబ్బంది పర్యటించనున్నట్లు తెలిపారు.

## యువత క్రీడా రంగంలోనూ రాణించాలి



**మహేశ్వరం, జనవరి 15( నినాదం న్యూస్):** యువకులు చదువుతోపాటు క్రీడా రంగంలో మరింతగా రాణించి రికార్డులు సృష్టించాలని సీనియర్ నాయకులు అంగోత్ గణేశ్ అన్నారు. బుధవారం కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం నార్లకుంటతండా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న (ఎన్ పి ఎల్ - 5) ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి సియర్ నాయకులు పెద్దలు గణేష్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం క్రీడలను ప్రోత్సహిస్తున్న గణేష్ ను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండల క్రీడారంగంలో రాణించిన క్రీడాకారులు ప్రపంచస్థాయిలో ఖ్యాతి సాధిస్తారని ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు సాధించాలనుకునే వారికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని సూచించారు. యువత అన్ని రంగాలతో పాటు క్రీడారంగంలో రాణించేందుకు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. ఇష్టమైన క్రీడను ఎంచుకొని ప్రయత్నిస్తే సత్ఫలితాలు తప్పక వస్తాయన్నారు. క్రీడలు ఆడటం వలన మనిషి ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వంతో క్రీడలలో గెలుపు ఓటములు క్రీడాకారులు సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడాకారులను అభినందించి ఆల్ ది బెస్ట్ తెలియజేసారు. గణేష్ నాయక్ మొదటి బహుమతి రూ.20 వేలు, ఏ. రవీందర్ రెండవ బహుమతి రూ. 12 వేలు కైవాసంచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యువకులు పెద్దలు అభిమానులు పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ వైస్ ఎంపీపీ జన్మదిన వేడుకలు



**మహేశ్వరం, జనవరి 15 (నినాదం న్యూస్):** అమనగల్లు మండల మాజీ వైస్ ఎంపీపీ జక్కు.అనంత రెడ్డి గారి జన్మదిన వేడుకలు అమనగల్లు మండలం మంగళపల్లి గ్రామపంచాయతీ లోని వారి స్వగృహంలో కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువతో సన్మానించి ఘనంగా నిర్వహించారు. అనంతరం బుధవారం మాజీ వైస్ ఎంపీపీ అనంత రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి.రేవతి రెడ్డి సురేందర్ రెడ్డి.శ్రీకాంత్ రెడ్డి.వెంకట్ నర్సింహ రెడ్డి.కొండల్ రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గ్రామీణ యువత జాతీయ స్థాయిలో రాణించాలి



**మహేశ్వరం, జనవరి 15 ( నినాదం న్యూస్) :** గ్రామీణ యువత జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణావత్ శంకర్‌నాయక్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని గానుగమర్ల తండా గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న జి పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, మాజీ సింగిల్ విండో డైరెక్ట్ సేవ్య నాయక్, ఉప సర్పంచ్ పాండు నాయక్, శ్రీను, రాజు, పంత్య నాయక్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆటల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించిన వారే అసలైన క్రీడా కారులని అన్నారు. వివిధ సందర్భాల్లో నిర్వహించే ఆటల పోటీలతో గ్రామీణ యువతలో స్నేహభావం పెంపొందుతుందని తెలిపారు. ఉత్సాహ భరిత వాతావరణంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న టోర్నమెంట్ నిర్వాహక్కులకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు బాణావత్ శంకర్ నాయక్ యువకులకు టీ షర్ట్ లు అందజేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు మానేష్ నాయక్, భీక్యా నాయక్, రాజు, మోహన్, వినోద్, కిషన్, సాయికుమార్, నవీన్, శ్రీకాంత్, పవన్, జగన్, లక్ష్మి, హరిలాల్, వినోద్ కుమార్, చందర్, రాజేష్, విష్ణు, రాకేశ్, తరుణ్, మల్లేష్, శ్రీనివాస్, మహేష్, సిద్ధు, గోపాల్ అభిమానులు యువజన కాంగ్రెస్ నాయకులు గోపి, రాందాస్, శివరాం, హనుమంతు, బిజెపి మోర్చా నాయకులు రవి గ్రామ నాయకులు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం వివిధ టీంల క్రీడాకారులు పాల్గొన్నారు.

# 24న కేంద్ర, రాష్ట్ర మంత్రుల పర్యటన

- సభ ఏర్పాటు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు
- హౌజింగ్ బోర్డులో పర్యటించిన మేయర్ యాదగిరి సునీల్ రావు, కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్



**కరీంనగర్, జనవరి15 (నినాదం న్యూస్) :** ఈ నెల 24 వ తేదీన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు, స్థానిక శాసన సభ్యుల చేతుల మీదుగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు నిర్వహిస్తామని నగరపాలక సంస్థ మేయర్ యాదగిరి సునీల్ రావు స్పష్టం చేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ అభివృద్ధి లో భాగంగా బుధవారం రోజు కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్, అధికారులతో కలిసి హౌజింగ్ బోర్డు లో పర్యటించారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల అనంతరం నిర్వహించబోయే సభ కోసం స్థల పరిశీలన చేశారు. అనంతరం సభ ఏర్పాట్ల పై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ,కరీంనగర్ స్మా సిటీ కార్పోరేషన్ లిమిటెడ్ లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు కావల్సిన మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించామని తెలిపారు. స్మార్ట్ సిటీ లో అభివృద్ధి చేసిన మల్టిపర్పస్ పార్క్" అంభేడ్కర్ స్టేడియంలోని స్పోర్ట్స్ కమర్షియల్ కాంప్లెక్స్ ప్రభుత్వ పాఠశాలల్లో ఈ క్లాస్ రూమ్స్ పాఠశాలల అధునీకరణ " హౌజింగ్ బోర్డు రిజర్వాయర్ పరిదిలో ప్రయోగాత్మకంగా పూర్తి చేసిన 24/7 వాటర్ సప్లై" ప్రాజెక్టులను కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్ట, హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్ లను ముఖ్య అతిథులుగా ఆహ్వానించుకొని 24 వ తేదీన సంబంధిత ప్రాజెక్టులను లాంచనంగా ప్రారంభోత్సవాలు చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల తదనంతరం హౌజింగ్ బోర్డులో అధికారికంగా ప్రజలతో సభను ఏర్పాటు చేస్తామన్నారు. మంత్రుల సభాకు సంబంధించి కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ తో కలిసి హౌజింగ్ బోర్డులో స్థల పరిశీలన చేశామని తెలిపారు. అనువైన స్థలం ఎంపిక చేశామని. సభ ఏర్పాట్లకు సంబంధించిన పనులను వేగవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. దానికి సంబంధించిన ఏర్పాట్ల పనులు కూడ కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ ఆకుల పద్మ ప్రకాష్, డీఈ ఓం ప్రకాష్, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన పంజలా స్వామి గౌడ్



**కరీంనగర్, జనవరి 15(నినాదం న్యూస్) :** కమాన్పూర్ గ్రామంలలో రవాణా బీసీ వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో సీఎం సహాయ నిధి,చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్ చేతుల మీదుగా కట్ల రవి కి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పంజాల స్వామి గౌడ్ మాట్లాడుతూ, సీఎం కు మంత్రికి ధన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బూస ప్రశాంత్ గ్రామ శాఖ అధ్యక్షులు రుద్ర మనోహర్ మరియు కిసాన్ సెల్ గ్రామ శాఖ భూస సంపత్, యూత్ కాంగ్రెస్ కుంట రాము పాల్గొన్నారు

## బీఆర్ఎస్ నుంచి బహిష్కరించాలి..

- అధిష్టానం కఠిన చర్యలు తీసుకోవాలి
- సభ్యత మరిచి తోటి ఎమ్మెల్యేపై
- దాడి చేయడం హేయమైన చర్య
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్, జనవరి 15(నినాదం న్యూస్) :** సభ్యత సంస్కారం మరిచి తోటి ఎమ్మెల్యే పైనే అధికారిక సమావేశంలో దూషణలకు దిగి భౌతికంగా దాడి చేసిన కాంట్రవర్సీ కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే సభ్యత్వాన్ని ప్రభుత్వం రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు విజ్ఞప్తి చేశారు. రోజురోజుకు శృతి మించుతున్న ఆగడాలను అరికట్టేందుకు బీఆర్ఎస్ అధిష్టానం కౌశిక్ రెడ్డిని పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు సమాధానం ఇవ్వాలని సవాల్ విసిరారు. మీరంతా వెనుక ఉండి భౌతిక దాడులు చేయాలని ఉసిగొల్పుతున్నారా అని ప్రశ్నించారు. రౌడీయిజాన్ని గుండాయిజాన్ని బీఆర్ఎస్ పెంచి పోషిస్తున్నదా అని మండిపడ్డారు. గత పదేళ్ల కాలంలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ఇలా దిగజారుడు రాజకీయాలు చేయలేదని పేర్కొన్నారు. బుధవారం వెలిచాల రాజేందర్రావు మీడియాతో మాట్లాడుతూ ఆదివారం నాడు కరీంనగర్ కలెక్టరేట్లో ముగ్గురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్న అధికారిక సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పై కౌశిక్ రెడ్డి దూషణలకు దిగి దాడి చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ప్రజాస్వామ్యంలో సమస్యలపై ప్రశ్నించే హక్కు ఉంటుందని, వ్యక్తిగతంగా టార్గెట్ చేసి దాడి చేసి కౌశిక్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని మండిపడ్డారు. అధికారం కోల్పోయినా బీఆర్ఎస్ నేతలకు అహంకారం తగ్గలేదని, కౌశిక్ రెడ్డి వ్యవహారంపై హుజురాబాద్ ప్రజలే ఛీకొడుతున్నారని పేర్కొన్నారు. ఆయన చర్యల వల్ల హుజురాబాద్ ప్రజలే బాధపడాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఏదో ఒకటి వివాదాస్పదం చేయడం . తర్వాత మీడియాలో హైలెట్ కోసం ఓవరాక్షన్ చేయడం అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. ఇలా అనేకసార్లు ఇదే విధంగా వ్యవహరించారని, మంత్రులు, కలెక్టర్లు అధికారులు అంటే లెక్క లేకుండా పోయిందని, నోటి దురుసు తనం ఎక్కువైందని మండిపడ్డారు.

## ఘనంగా ఎమ్మెస్సార్.. టీఎస్ఆర్ జయంతి వేడుకలు



**జమ్మికుంట, జనవరి 15 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి ఎం సత్యనారాయణ రావు, జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి ఏం సత్యనారాయణ రావు కు నమ్మిన బంటుగా ప్రియ శిష్యుడిగా పేరుపొందిన జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి జయంతి వేడుకలు యాదృచ్ఛికంగా ఒకేరోజు రావడం జరుగుతుందని వారు ఇరువురు కూడా భౌతికంగా మన మధ్య లేనప్పటికీ వారు చూపిన దారిలో నడుస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడి పని చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వారు తెలిపారు. అన్నా అంటే నేను ఉన్నానని భరోసా కల్పించిన నాయకుడు తుమ్మేటి సమ్మిరెడ్డి అలాంటి వ్యక్తి ఆకస్మికంగా ఇటీవల కాలంలో చనిపోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని వారు అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు పరుశరామారావు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి శివా రేణుక గౌడ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి కౌన్సిలర్లు పొన్నగంటి మల్లయ్య దిడ్డి రామ్ రావికంటి రాజు కుతాడి రాజయ్య అదేవిధంగా డైరెక్టర్ సూర్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి సలీం పాతకాల అనిల్ లింగంపల్లి లింగారావు పాపిరెడ్డి కాగితం శీను యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ బుడిగె శ్రీకాంత్ యువజన కాంగ్రెస్ నాయకులు పర్లపెల్లి నాగరాజ్ ఎండి సజ్జు పాతకాల రమేష్ శ్యామ్ చెంచల శ్రీనివాస్ నహీం పొన్నం శ్రీను గౌడ్ తిరుపతి శ్రీను మిడిదొడ్డి శంకర్ నరసయ్య మహిళా సోదరీమణులు పిడుగు భాగ్య తోట స్వప్న తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



**జమ్మికుంట, జనవరి 15 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ సందర్భంగా జమ్మికుంట బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కౌశిక్ రెడ్డిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. భేషరతుగా అక్రమ కేసులు ఎత్తి వేయాలన్నారు. లేని ఎడల బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పోలీసుల అదుపులో బిఆర్ఎస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్ కుమార్, కౌన్సిలర్లు జుగురు సదానందం, పొనగంటి మల్లయ్య, మొలుగూరి మొగులయ్య తదితరులు ఉన్నారు.

## దళితులను మోసం చేసిన ఘనుడు కౌశిక్ రెడ్డి

- ఎమ్మెల్యే మాటలు వింటే నష్టపోయేది దళితులే
- ఎమ్మెల్యే రాజీనామా చేస్తేనే అభివృద్ధి జరుగుతుంది
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత వాసాల రామస్వామి



**జమ్మికుంట, జనవరి 15 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపేరు చెడగొట్టే విధంగా పాడు కౌశిక్ రెడ్డి గా తయారై ఎమ్మెల్యే చేస్తున్న చేష్టలను చూసి ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారని వాసాల రామస్వామి అన్నారు. కౌశిక్ రెడ్డి చేస్తున్న చర్యలను చూస్తే హుజురాబాద్ నియోజకవర్గం లో ఉన్న ప్రజలు మేము తలదించుకునే పరిస్థితి వస్తుందని అన్నారు. ఇవాళ ఈ పాడు కౌశిక్ రెడ్డి అనే వ్యక్తి హుజురాబాద్ ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు దళిత బంధు ప్రవేశపెట్టినప్పుడు అందులో నేను కూడా ఒక డైరెక్టర్ గా ఉన్నానని ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి నేను కలెక్టర్ తో అందరం కూర్చొని దళిత బంధు ను పైలట్ ప్రాజెక్టు కింద దళితులకు అందించడం జరిగిందని అన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎలక్షన్లో కౌశిక్ రెడ్డికి ఓట్లు పడతయో పడేయో అనే ఉద్దేశం కొద్దీ అప్పుడు ఎస్సీ కార్పొరేషన్ ఈడీని సెలవులలో పంపించి ఈ దళిత బందును సెకండ్ విడత ఆపించింది నువ్వు కాదా కౌశిక్ రెడ్డి అని మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో, రాష్ట్ర సాధనలో నీ పాత్ర టిఆర్ఎస్ ఎదుగుదలలో, రాష్ట్ర అభివృద్ధిలో నీ పాత్ర ఏంటి కౌశిక్ రెడ్డి, అని మండిపడ్డారు. ఈ దళిత బందు పైలెట్ ప్రాజెక్టు అనేది ఈటల రాజీనామా వల్ల మాత్రమే వచ్చింది అని ఈ హుజురాబాద్ దళిత ప్రజలకు దళిత బంధు అనే పథకం వచ్చింది అన్నారు. ఈ దళిత బంధు పథకాన్ని అప్పుడున్న గవర్నమెంట్ ఎలాంటి షరతులు లేకుండా ఇంప్లిమెంట్ చేస్తుంటే ఈ కౌశిక్ రెడ్డి తన స్వార్థం కోసం ఈ దళిత బందును ఆపుదల చేయించి, అప్పుడున్నటువంటి ఎన్నికలలో నేను చచ్చిపోతా ఆ చంటి బిడ్డను అతని భార్యను చంపుతా అని బ్లాక్మెయిల్ చేసి, ఓట్లు వేయించుకుంది నువ్వు కాదా కౌశిక్ రెడ్డి అని పేర్కొన్నారు. కానీ నువ్వు చేస్తున్నది ఏంటి కౌశిక్ రెడ్డి.. హుజురాబాద్ ప్రాంతాన్ని అల్లకల్లోలం చేస్తున్నావ్ అని మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ముగ్గురు మంత్రులు ముగ్గురు కలెక్టర్ల ఆధ్వర్యంలో అభివృద్ధిపై సమీక్ష సమావేశం జరుగుతుంటే అందులో నీ ప్రజలకు నీ ప్రాంతానికి నియోజకవర్గానికి ఏమి కావాలో అడగకుండా జిల్లా కేంద్రం నడి ఒడ్డున హుజురాబాద్ పరువు తీసి, హుజురాబాద్ అస్తిత్వాన్ని పై దెబ్బ కొడుతున్నావ్.. అన్నారు. ఆ రోజున తెలంగాణ ఉద్యమకారులను ప్రజలను కొట్టిన చరిత్ర నీది కాదా, అని వివరించారు. దళితుల మీద ప్రేమే ఉంటే, నువ్వు కూడా రాజీనామా చెయ్, రెండో విడత దళిత బంధు వస్తుంది, అని వివరించారు. ఒకవేళ రాకపోతే కాంగ్రెస్ కార్యకర్తలుగా ముఖ్యమంత్రి ఇంటిముందు ధర్నా చేస్తామని, దళిత బంధు వచ్చేదాకా పోరాడుతామని, వివరించారు. ఈరోజు నా హుజురాబాద్ లో చిన్న పిల్లవాడు కూడా నిన్ను చూస్తే, నవ్వుకునే పరిస్థితి వచ్చింది కౌశిక్ రెడ్డి అని అన్నారు. పిచ్చి లేసినట్టుగా, ఆగమాగం చేస్తున్నావు అని మండిపడ్డారు. దళిత ప్రజలారా,దళిత సోదరులారా, ఆలోచించండి, ప్రజల మీద ప్రేమ లేని కౌశిక్ రెడ్డి తో, తిరగకండి, ప్రజల మీద నిజమైన ప్రేమే ఉంటే, ఈటెల రాజేందర్ రాజీనామా చేస్తే వచ్చిన అభివృద్ధి నిధులు, మన దళిత బంధు, మళ్లీ కౌశిక్ రెడ్డి రాజీనామా తో సెకండ్ విడత దళిత బంధు, నియోజకవర్గ అభివృద్ధి కి చాలా నిధులు వస్తాయి, ఆలోచన చేయండి అని తెలిపారు. కౌశిక్ రెడ్డి దళితుల పట్ల హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల పట్ల హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామనే ఉద్దేశమే గనుక నీకు ఉంటే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో.. వాసాల రామస్వామి తో పాటు కాంగ్రెస్ నాయకులు చిలివేరి రాజమౌళి, మేక మల్ల వెంకటేష్, రాచపల్లి సాగర్, రాచపల్లి గణేష్, కుమార్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.,

## సిరిసేడులో ఘనంగా వాలీబాల్ టోర్నమెంట్

- వివిధ గ్రామాల నుండి పాల్గొన్న 23జట్లు
- విన్నర్ ప్రైజ్ మనీ 10 వేలు, రన్నర్ 5వేలు





**ఇల్లందకుంట, జనవరి15 (నినాదం న్యూస్ ) :** ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో అంబేద్కర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మెగా వాలీబాల్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన టోర్నమెంట్‌కు వరంగల్,ములుగు కరీంనగర్ జిల్లాల నుండి 23 జట్లు ఉత్సాహంగా హాజరయ్యారు.. టోర్నమెంట్ లో భాగంగా ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వాలిబాల్ పోటీలు నిర్వహించారు.. 23 జట్లలో ఫైనల్ మ్యాచ్ లో కరీంనగర్ జిల్లా కేశవపట్నం మండలంలోని పర్లపల్లి జట్టు తో ములుగు జిల్లాలోని బూరుగుపల్లి జట్టు తలపడగా రెండు జట్లు హెూరాహెూరీగా నువ్వా నేనా అంటూ గట్టి పోటీనే ఇస్తూ తలపడగా విన్నర్ గా పర్లపల్లి జట్టు గెలుపొందింది.. గెలుపొందిన టీం కు జమ్మికుంటకు చెందిన జయ బోర్ వెల్స్ యజమాని, బుడిగజంగాల కులసంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తూర్పాటి లింగయ్య 10,016 రూపాయలు నగదు ప్రైజ్ మనీని అందించారు.. రన్నర్ గా నిలిచిన బూరుగుపల్లి జట్టు కి సిరిసేడు కి చెందిన వంగ రామకృష్ణ 5016 రూపాయలు నగదు అందించారు.. ఫైనల్ మ్యాచ్ లో తలపడిన రెండు జట్లకి మెడల్స్, ట్రోఫి మెమెంటోనీ జమ్మికుంట స్రవంతి జూనియర్ కళాశాల యాజమాన్యం అందించారు.. టోర్నమెంట్ లో పాల్గొన్న 23 జట్ల క్రీడాకారులకు దాసరి శ్యామ్ సుందర్, గురుకుంట్ల సంజీవ్ సహకారంతో భోజన వసతి కూడా అందించినట్లు తెలిపారు...టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన గ్రామ ప్రజలకు, క్రీడ అభిమానులకు, క్రీడాకారులకు టోర్నమెంట్ నిర్వాహకులు రామంచ చింటూ, రామంచ అజయ్ లు ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కొండ విజయ్, రహమాన్, కొక్కుల దేవేందర్, రేనుకుంట్ల శేఖర్, కంపేట సంతోష్, హనుమంత్,బలబత్తుల వర్ధన్, సాగర్, గ్రామస్తులు క్రీడాకారులు పాల్గొన్నారు..

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్



**జమ్మికుంట, జనవరి 15 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో బుధవారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వాసవి క్లబ్ అధ్యక్షుడు అయితు రమేష్ ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించగా పట్టణానికి చెందిన పలువురు వైశ్యులు వారి పిల్లలతో సహా వచ్చి ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని పతంగులను ఎగరవేసి ఉత్సాహంగా వేడుకను జరుపుకుంటారు. అనంతరం సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్ కోశాధికారి రేణికుంట్ల రాజు తోపాటు పలువురు వాసవి క్లబ్ కుటుంబ సభ్యులు మాజీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల వైద్యుడు శ్రీకాంత్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

- ప్రాణదాతకు ప్రజల ఆత్మీయ దీవెనలు
- ఘనంగా పారుపెల్లి జన్మదిన వేడుకలు




**జమ్మికుంట, జనవరి15 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ నియోజకవర్గం లో డాక్టర్ పారుపల్లి శ్రీకాంత్ రెడ్డి పేరు చెబితే తెలియని ఇల్లు దాదాపుగా ఉండదు. ఎంతోమంది కి మెరుగైన వైద్య సేవలు అందించి ప్రాణాలను కాపాడిన గొప్ప మానవతావాది డాక్టర్ పారుపెల్లి శ్రీకాంత్ రెడ్డి. డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి లేప్రోస్కోపిక్ సర్జన్ గా హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్లో అలాగే జమ్మికుంట ప్రభుత్వ హాస్పటల్ సూపరిడెంట్ గా తన సేవలను అందిస్తూ ఎంతోమంది నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ వారికి కనిపించే దైవంలా ఉన్నాడు. బుధవారం డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనారోగ్యంతో ఏ రోగి అయినా సరే తన వద్దకు వస్తే ఖచ్చితంగా ఆ రోగికి మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడడమే లక్ష్యంగా పనిచేస్తూ పేదల డాక్టర్ గా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన పుట్టినరోజును పురస్కరించుకొని ఎస్సార్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఇంగిలే రామారావు ఆయనకు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, ఉత్తినే దైవంగా భావిస్తూ ఎంతోమంది పేద ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తూ తన వంతు సహాయం చేస్తూ ఎంతో మందికి అండగా నిలిచిన ఇలాంటి డాక్టర్ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుడిని మనస్పూర్తిగా ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒక మారుమూల గ్రామంలోని రైతు కుటుంబంలో పుట్టి వైద్యుడిగా ఎదిగి ఎంతోమందికి సేవలందిస్తున్న గొప్ప వైద్యుడు శ్రీకాంత్ రెడ్డి అని ఆయన కొనియాడారు. అనంతరం డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, తనపై చూపిస్తున్న ప్రేమ అభిమానాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని మీ అందరి ఆశీస్సులు మాపై మా కుటుంబం పై ఇలాగే ఉండాలని మీ అందరి ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని వైద్య సేవలు అందిస్తానని ఆయన తెలిపారు. ప్రత్యక్షంగా పరోక్షంగా నాకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని నాకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు.

## హుజురాబాద్‌లో మాదిగల కళా ప్రదర్శన



**జమ్మికుంట, జనవరి 15 (నినాదం న్యూస్) :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న వెయ్యి గొంతుకలు లక్ష డప్పుల మాదిగల మహా ప్రదర్శన బుధవారం సాయంత్రం హుజురాబాద్ అంబేద్కర్ విగ్రహం దగ్గర రామంచ భరత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. డప్పు కళాకారులు, గాయకులు కలిసి ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ విగ్రహం దగ్గరకు డప్పులు వాయిస్తూ, పాటలు పాడుకుంటూ చేరుకున్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు రుద్రారపు రామచంద్రం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ను సమర్థిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పుల మాదిగల మహా ప్రదర్శన జయప్రదం చేయుటకు హుజురాబాద్ నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు .ఎస్సీ వర్గీకరణకు సమాజంలో ఉన్న అన్ని వర్గాలు నాయకులు ప్రజలు సమర్ధించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ కళా మండలి జిల్లా అధ్యక్షుడు అంబాల ప్రభు, రాం రాజేశ్వర్, యంఎస్పి రాష్ట్ర నాయకుడు మారేపల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, ప్రధాన కార్యదర్శి దేవునూరి రవీందర్, డాక్టర్ తడికమల్ల శేఖర్, ఇల్లందుల సమ్మయ్య, వేల్పుల ప్రభాకర్, బొడ్డు ఐలయ్య, బత్తుల రాజలింగం, మొలుగూరి కొమరయ్య, దానంపల్లి ఐలయ్య, మీడిదొడ్డి శ్రీనివాస్, బొరగాల సారయ్య, ఆకునూరి అచ్యుత్, మేకల మొగిలయ్య, కుక్కముడి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కురుమ సంఘం జిల్లా నాయకులు



**కరీంనగర్, జనవరి 15(నినాదం న్యూస్) :** మకర సంక్రాంతి పర్వ దినం సందర్భముగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బి సి సంక్షేమ మరియు రవాణా శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్ ను మర్యాద పూర్వకముగా కలిసి బొకే, శాలువాతో సన్మానము చేసి బోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు తెలియజేసిన కురుమ సంఘం నాయకులు అడహాక్ కమిటి జిల్లా అధ్యక్షులు కడారి అయిలన్న కురుమ, రాష్ట్ర కార్యదర్శి ఎల్కపెల్లి లచ్చయ్య కురుమ, జిల్లా సహాయ కార్యదర్శి మేకల నర్సయ్య కురుమ, కురుమ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల భీరయ్య కురుమ ఈ సందర్భంగా కురుమల సమస్యల గురించి వివరించి పరిష్కాము చేయవలసినదిగా కోరడమైనదని అధ్యక్షులు ఐలయ్య తెలిపారు.

## సెల్ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరం : ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం




**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 15(నినాదం న్యూస్) :** రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యతని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మసోత్సవల్లో భాగంగా సూర్యాపేటలోని స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ స్థానిక వద్ద సెల్ ఫోన్ డ్రైవింగ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ.. సెల్ఫోన్లు మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, వాహనాలు వేగంగా నడిపి ప్రమాదాలకు గురికావద్దని కోరారు. రహదారి నిబంధనలు ఉల్లఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్సు రద్దు చేసి వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల నియంత్రణ కూలిపోయి ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. అకస్మాత్తుగా ఎదురుగా ఏదైనా వస్తే వాహనంపై నియంత్రణ కొల్పోయి ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్ తో వాహనదారులు ప్రాణాల పైకి తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మీ కుటుంబానికి మీ అవసరం ఉందని రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండి ప్రమాదాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## పిల్లలకు పెట్టే ఆహారంలో
# నెయ్యి చేర్చుతున్నారా..?



నెయ్యి అనేది భారతీయ వంటకాలలో ఒక ముఖ్యమైన భాగం. ఇది ఆహారం రుచిని పెంచడమే కాకుండా, అనేక పోషక విలువలను కూడా కలిగి ఉంటుంది. పిల్లలకు పెట్టే ఆహారంలో నెయ్యి చేర్చడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. పిల్లల ఎదుగుదల , ఆరోగ్యానికి నెయ్యి ఎంతో ఉపయోగపడుతుంది. నెయ్యి దాని ప్రయోజనాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు చూద్దాం..



**నెయ్యిలోని పోషక విలువలు:**

నెయ్యిలో అనేక పోషకాలు ఉంటాయి. నెయ్యిలో సంతృప్త కొవ్వు ఆమ్లాలు, మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలు, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. ముఖ్యంగా ఒమేగా-3,ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు మెదడు అభివృద్ధికి చాలా అవసరం. నెయ్యిలో విటమిన్ A, విటమిన్ D, విటమిన్ E విటమిన్ K వంటి కొవ్వులో కరిగే విటమిన్లు ఉంటాయి. విటమిన్ A కంటి చూపుకు, రోగనిరోధక శక్తికి , కణాల వృద్ధికి తోడ్పడుతుంది. విటమిన్ D ఎముకల ఆరోగ్యానికి,కాల్షియం శోషణకు ముఖ్యం. విటమిన్ E ఒక యాంటీఆక్సిడెంట్, ఇది కణాలను నష్టం నుండి రక్షిస్తుంది. విటమిన్ K రక్తం గడ్డకట్టడానికి అవసరం. నెయ్యిలో కొన్ని ఖనిజాలు కూడా ఉంటాయి.

**పిల్లలకు నెయ్యి ప్రయోజనాలు:**



నెయ్యిలో ఉండే ఒమేగా-3 ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు పిల్లల మెదడు అభివృద్ధికి చాలా అవసరం. ఇవి జ్ఞాపకశక్తిని, ఏకాగ్రతను నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచుతాయి. నెయ్యిలో ఉండే విటమిన్ A, విటమిన్ E, యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. ఇవి పిల్లలను ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తాయి. నెయ్యి జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది, ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. నెయ్యిలో ఉండే విటమిన్ D ఎముకలను బలంగా చేయడానికి, కాల్షియం శోషణకు సహాయపడుతుంది. నెయ్యిలో కేలరీలు, కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి పిల్లలకు తక్షణ శక్తిని అందిస్తాయి. నెయ్యి చర్మాన్ని మృదువుగా , తేమగా ఉంచడానికి సహాయపడుతుంది. సన్నగా ఉన్న పిల్లలు ఆరోగ్యకరమైన బరువు పెరగడానికి నెయ్యి సహాయపడుతుంది. పిల్లలకు నెయ్యి ఎలా ఇవ్వాలి.. పిల్లలు ఘనాహారం తినడం మొదలుపెట్టిన వెంటనే నెయ్యిని వారి ఆహారంలో చేర్చవచ్చు. 7 నెలల వయస్సు ఉన్న పిల్లలకు 3-4 చుక్కల నెయ్యిని ఆహారంలో కలపవచ్చు. 1 సంవత్సరం వయస్సు ఉన్న పిల్లలకు 1 టీస్పూన్ నెయ్యిని ఆహారంలో కలపి తినిపించవచ్చు. నెయ్యిని అన్నం, పప్పు, కూరలు, రోటీ వంటి ఇతర ఆహార పదార్థాలలో కలిపి తీసుకోవడం మంచిది.



**తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

నెయ్యిని మితంగా ఇవ్వాలి. అధికంగా తీసుకోవడం వల్ల బరువు పెరగడం, ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. పిల్లలకు స్వచ్ఛమైన ఆవు నెయ్యిని మాత్రమే ఇవ్వాలి. కొన్ని సందర్భాలలో, నెయ్యి పిల్లలకు పడకపోవచ్చు. అటువంటి సందర్భాలలో వైద్యుడిని సంప్రదించడం మంచిది. అలెర్జీలు ఉన్న పిల్లలకు నెయ్యి ఇచ్చే ముందు జాగ్రత్త వహించాలి.


**అపోహలు-వాస్తవాలు:**

నెయ్యి ఆరోగ్యానికి హానికరం అనేది ఒక అపోహ మాత్రమే. వాస్తవంగా స్వచ్ఛమైన నెయ్యి ఆరోగ్యానికి మంచిది. నెయ్యిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల బరువు పెరగడానికి కారణమవుతుందని భావిస్తారు. కాని మితంగా తీసుకుంటే బరువు నియంత్రణకు సహాయపడు తుంది. పిల్లలకు నెయ్యిని మితంగానే అందించాలి. నెయ్యి పిల్లలకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ, దానిని మితంగా తీసుకోవడం సరైన వయస్సులో ప్రారంభించడం ముఖ్యం.

# ఎముకలు బలంగా ఉండాలంటే..!



**ఎముకలు మన శరీరానికి ఆధారం. అవి మనల్ని నిలబడడానికి, కదలడానికి , మన అంతర్గత అవయవాలను రక్షించడానికి సహాయపడతాయి. బలమైన ఎముకలు ఆరోగ్యకరమైన జీవనానికి చాలా అవసరం. వయస్సు పెరిగే కొద్దీ ఎముకలు సహజంగా బలహీనపడతాయి, కానీ కొన్ని రకాల ఆహారాలు తీసుకోవడం వల్ల ఈ ప్రక్రియ వేగవంతం అవుతుంది.**



**ఆల్కహాల్:** అధికంగా మద్యం సేవించడం వల్ల ఎముకల సాంద్రత తగ్గిపోతుంది. ఎముకలు పెళుసుగా మారతాయి. ఇది ఆస్టియోపోరోసిస్ ప్రమాదాన్ని పెంచుతుంది. మహిళలు రోజుకు ఒక డ్రింక్ , పురుషులు రోజుకు రెండు డ్రింక్స్‌కు పరిమితం చేయాలి.

**కార్బోనేటేడ్ పానీయాలు (సోడా)..** కోలా , ఇతర కార్బోనేటేడ్ పానీయాలలో ఫాస్పారిక్ యాసిడ్ ఉంటుంది, ఇది కాల్షియం శోషణకు ఆటంకం కలిగిస్తుంది . ఎముకలను బలహీనపరుస్తుంది.

**కెఫిన్..**

కాఫీ,టీ, కొన్ని శీతల పానీయాలలో కెఫిన్ ఉంటుంది. అధిక కెఫిన్ తీసుకోవడం వల్ల కాల్షియం శోషణ తగ్గుతుంది.ఎముకలు బలహీనపడతాయి. రోజుకు 400 మి.గ్రా కంటే ఎక్కువ కెఫిన్ తీసుకోకూడదు.



**ఎముకల బలాన్ని తగ్గించే ఆహారాలు:**

ఉప్పు (సోడియం): అధిక మొత్తంలో ఉప్పు తీసుకోవడం వల్ల శరీరంలో కాల్షియం కోల్పోవడం జరుగుతుంది. ఇది ఎముకలను బలహీనపరుస్తుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు, ప్యాక్ చేసిన స్నాక్స్, రెడీమేడ్ సూప్‌లలో ఉప్పు ఎక్కువగా ఉంటుంది. రోజుకు 2.3 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తీసుకోకూడదని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు.

**రెడ్ మీట్ (ఎర్ర మాంసం):** అధికంగా ఎర్ర మాంసం తీసుకోవడం వల్ల శరీరంలో ఆమ్లత్వం పెరుగుతుంది, దీనిని తటస్థీకరించడానికి శరీరం ఎముకల నుండి కాల్షియంను ఉపయోగిస్తుంది.

**చక్కెర:** అధిక చక్కెర తీసుకోవడం వల్ల కాల్షియం శోషణ తగ్గుతుంది . ఎముకలు బలహీనపడతాయి.




స్వీట్లు, కేకులు, కుకీలు , ఇతర తీపి పదార్థాలలో చక్కెర ఎక్కువగా ఉంటుంది.

**ట్రాన్స్ ఫ్యాట్స్:** ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఫాస్ట్ ఫుడ్ , కొన్ని రకాల నూనెల్లో ట్రాన్స్ ఫ్యాట్స్ ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి హానికరం . కాల్షియం శోషణను తగ్గిస్తాయి.

**ఫైటేట్స్:** తృణధాన్యాలు, గింజలు , విత్తనాలలో ఫైటేట్స్ ఉంటాయి. ఇవి కాల్షియం శోషణను కొంత వరకు తగ్గిస్తాయి. అయితే, వీటిని నానబెట్టడం లేదా మొలకెత్తించడం ద్వారా ఫైటేట్స్ ప్రభావాన్ని తగ్గించవచ్చు.

ఆక్సలేట్స్: పాలకూర, రబర్బ్ , బీట్‌రూట్‌లో ఆక్సలేట్స్ ఉంటాయి. ఇవి కాల్షియం శోషణను తగ్గిస్తాయి. అయితే, ఈ ఆహారాలను కాల్షియంతో కలిపి తీసుకోవడం ద్వారా ఈ ప్రభావాన్ని తగ్గించవచ్చు.

**ఎముకలను బలంగా ఉంచడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు:**

**కాల్షియం అధికంగా ఉండే ఆహారాలు:** పాలు, పెరుగు, చీజ్, ఆకుకూరలు, చేపలు బాదం వంటి కాల్షియం అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. విటమిన్ డి కాల్షియం శోషణకు సహాయపడుతుంది. సూర్యరశ్మి ద్వారా శరీరం విటమిన్ డి ని ఉత్పత్తి చేస్తుంది. ఆహార పదార్థాల ద్వారా కూడా విటమిన్ డి ని పొందవచ్చు. రెగ్యులర్ వ్యాయామం ఎముకలను బలంగా ఉంచడానికి సహాయపడుతుంది. బరువులు ఎత్తడం, నడవడం, మరియు యోగా వంటి వ్యాయామాలు ఎముకల ఆరోగ్యానికి చాలా మంచివి.

**ఆరోగ్యకరమైన జీవనశైలి:**

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, రెగ్యులర్ వ్యాయామం చేయడం , తగినంత విశ్రాంతి తీసుకోవడం ద్వారా ఎముకలను బలంగా ఉంచుకోవచ్చు.బలమైన ఎముకలు ఆరోగ్యకరమైన జీవనానికి చాలా అవసరం. పైన పేర్కొన్న ఆహారాలను పరిమితం చేయడం , ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా ఎముకలను బలంగా ఉంచుకోవచ్చు. మీకు ఎముకల ఆరోగ్యానికి సంబంధించి ఏమైనా సందేహాలు ఉంటే, వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.



## ఎన్నికలపై జుకర్‌బర్గ్ కామెంట్..
# భారత్‌కు మెటా సంస్థ క్షమాపణలు




న్యూఢిల్లీ: భారతీయ ఎన్నికలపై కామెంట్ చేసిన ఫేస్‌బుక్ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ తరపున మెటా సంస్థ క్షమాపణలు చెప్పింది. కోవిడ్19 సమయంలో సరైన రీతిలో చర్యలు తీసుకోని ప్రభుత్వాలు కూలినట్లు జుకర్‌బర్గ్ ఇటీవల కామెంట్ చేశారు. అయితే ఆ దేశాల్లో భారత్ కూడా ఉన్నట్లు జుకర్‌బర్గ్ పేర్కొన్నారు. ఆ వ్యాఖ్యల పట్ల మెటా సంస్థ ఇవాళ సారీ చెప్పింది. మెటా ఇండియా పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ శివనాథ్ తూక్రల్ తన ఎక్స్ అకౌంట్‌లో జుకర్‌బర్గ్ తరపున క్షమాపణలు చెప్పారు.కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఆ సారీ స్టేట్మెంట్‌ను ట్యాగ్ చేశారాయన. కోవిడ్ తర్వాత అనేక దేశాల్లో జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీలు ఓటమి చవిచూశాయన్న విషయం అనేక దేశాల్లో నిజమైందని, కానీ ఇండియా విషయంలో అది నిజం కాలేదన్నారు. ఆ తప్పు పట్ల తాము క్షమాపణలు చెబుతున్నట్లు వెల్లడించారు. మెటా సంస్థకు ఇండియా చాలా కీలకమైన దేశమని పేర్కొన్నారు.
మరో వైపు మెటా సంస్థకు సమ్మన్లు జారీ చేయనున్నట్లు ఐటీ, కమ్యూనికేషన్స్ పార్లమెంటరీ కమిటీ చైర్మన్ నిశికాంత్ దూబె తెలిపారు. కోవిడ్ తర్వాత సుమారు 20 దేశాల్లో ఆయా పార్టీలు అధికారాన్ని కోల్పోయాయి. కానీ ఇండియాలో మాత్రం అలా జరగలేదు.

## ఆటో ఎక్స్‌పో 2025పై
# భారీగా అంచనాలు..
### ప్రదర్శనకు టాప్ మోడల్ కార్లు



భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 పై అంచనా లు భారీగా పెరుగుతున్నాయి. ప్రపంచ, భారతీయ కార్ల తయారీదారులు కొత్త మోడల్స్‌ను ప్రవేశపెడుతున్నారు. ఇప్పటికే అనేక బ్రాండ్‌లు తమ లాంచ్‌లను గురించి ప్రకటించాయి. కియా, మహీంద్రా, హ్యుందాయ్ కంపెనీలు ఆటో ఎక్స్‌పో 2025లో మొదటిసారిగా తమ ఉత్పత్తుల్లో కొన్నింటిని ఆవిష్కరించేందుకు సిద్ధమవుతున్నాయి. జనవరి 17 నుంచి 22వ తేదీ వరకు ఈ ఆటో ఎక్స్‌పో జరగనుంది.మహీంద్రా కంపెనీ ఇటీవల ప్రకటించిన ఈవీ ఎస్‌యూవీ కూపే ఎక్స్‌ఈవీ 9ఈ మోడల్‌ను కూడా భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో ఆవిష్కరించనున్నారు. ఇప్పటికే మహీంద్రా కంపెనీ ఈ మోడల్‌కు సంబంధించిన బుకింగ్, డెలివరీ టైమ్‌లైన్‌లతోపాటు దాని టాప్-స్పెక్ వేరియంట్ ధరలను ప్రకటించింది. ఈ ధరలు రూ.21.90 లక్షల నుంచి రూ.30.50 లక్షల (ఎక్స్-షోరూమ్) మధ్య ఉంటాయి. ఢిల్లీ, ముంబై, పుణె లాంటి ఫేజ్ 1 నగరాల్లో టెస్ట్ డ్రైవ్‌లను త్వరలో ప్రారంభిస్తారు.
కియా కంపెనీకి సంబంధించిన కియా సిరోస్ కారు ఆటో ఎక్స్‌పో 2025లో ప్రదర్శనకు రానుంది. డిజైన్, ఫీచర్ లోడెడ్ క్యాబిన్ కియా సిరోస్ ప్రత్యేకతగా నిలువనుంది. ఈ ప్రీమియం సబ్‌కాంపాక్ట్ ఎస్‌యూవీ కోసం ఇప్పటికే బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. అయితే ధరలను 2025 ఫిబ్రవరి 1న ప్రకటిస్తారు. సిరోస్ కారు ముందు, వెనుక వెంటిలేటెడ్ సీట్లు, డ్యూయల్ 12.3 అంగుళాల స్క్రీన్ సెటప్, అధునాతన డ్రైవర్ సహాయ వ్యవస్థలతోపాటు పీఎస్ 1 లీటర్ టర్బో-పెట్రోల్, 116 పీఎస్ 1.5 లీటర్ డీజిల్‌తో సహా రెండు ఇంజిన్ ఎంపికలతో అందిస్తున్నారు. ఆటో ఎక్స్‌పో2025లో ఎలక్ట్రిక్ వాహనాల సందడి హైలైట్‌గా నిలిచేలా ఉంది. జనవరి 17 నుంచి 22 వరకు జరిగే ఈ వేడుకలో ప్రతి కంపెనీ తమ బ్రాండ్ కొత్త ఎలక్ట్రిక్ వాహనాలను పరిచయం చేయడానికి ఉత్సాహంగా ఉన్నాయి. అలాంటి వాటిలో హ్యుందాయ్ కూడా ఒకటి. తన తొలి మాస్ EV కారు క్రెటా ఎలక్ట్రిక్‌ను ఆటో ఎక్స్‌పో 2025లో ప్రదర్శించనుంది. క్రెటా ఎలక్ట్రిక్‌తోపాటు హ్యుందాయ్ తన గ్లోబల్ పోర్ట్‌ఫోలియో నుండి స్టారియా MPV, అయోనిక్ 9 ఎలక్ట్రిక్ SUVలను కూడా ప్రదర్శించనుంది.

## పండగ వేళ మహిళలకు షాక్..
# మళ్లీ కొండెక్కిన బంగారం ధరలు



ఇంట్లో ఏ శుభకార్యం జరిగినా మహిళలు బంగారు అభరణాలు ధరిస్తారు. ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లోని మహిళలందరూ బంగారానికి ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. అనేక రకాల డిజైన్లతో లక్షల్లో విలువ చేసే కమ్మలు, నెక్లెస్‌లు, బ్యాంగిల్స్ వంటివి కొనుగోలు చేస్తుంటారు. ఆడవాళ్లకు ప్రతిరోజూ షాపింగ్ చేసిన బోర్ కొట్టదనడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పవచ్చు. కాగా గోల్డ్ రేట్లు ఎప్పుడెప్పుడు తగ్గుతాయా? అంటూ మహిళలు వేయి కళ్లతో ఎదురుచూస్తుంటారు. కాస్త పసిడి ధరలు తగ్గుముఖం పట్టగానే బంగారం షాపుల్లో ఎగబడుతారు. అయితే ఇటీవల బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ రేట్లతో మహిళల్లో ఓసారి ఉత్సాహం నెలకొనగా.. మరోసారి నిరాశకు గురవుతుంటారు. కాగా ఈ నేపథ్యంలో నిన్నటి ధరతో పోలిస్తే ఇవాళ పసిడి ధరల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. నేడు తెలుగు రాష్ట్రాల్లో పెరిగిన బంగారం ధరలు చూసినట్లైతే..


**హైదరాబాదులో నేటి బంగారం ధర..**

22 క్యారెట్ల బంగారం ధర- రూ. 73, 400(నిన్నటి ధర రూ. 73, 300)
24 క్యారెట్ల బంగారం ధర- రూ. 80, 070(నిన్నటి ధర రూ. 79, 960)

**విజయవాడలో నేటి బంగారం ధర..**

22 క్యారెట్ల బంగారం ధర- రూ. 73, 400(నిన్నటి ధర రూ. 73, 300)
24 క్యారెట్ల బంగారం ధర- రూ. 80, 070(నిన్నటి ధర రూ. 79, 960)

## ఐఫోన్ 16పై భారీ డిస్కౌంట్‌లు..
## ధర ఎంత తగ్గిందంటే..!



రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా ఫ్లిప్‌కార్ట్ నిర్వహిస్తున్న తన మాన్యుమెంటల్ సేల్‌లో ఐఫోన్? 16 పై భారీ డిస్కౌంట్‌లు అందిస్తోంది. దాంతో వినయోగదారులు ఈ సేల్‌లో ఐఫోన్ 16పై భారీ డిస్కౌంట్‌లు పొందే అవకాశం ఉంది. 'ఐఫోన్ 16' 128%+దీ% మోడల్ ప్రస్తుతం ఫ్లిప్‌కార్ట్ యాప్, వెబ్‌సైట్‌లో రూ.67,999కి అందుబాటులో ఉంది. అయితే ఈ ఆఫర్ ఫ్లిప్‌కార్ట్ ప్లస్, ప్రీమియం సభ్యులకు మాత్రమే వర్తిస్తుంది. నాన్-మెంబర్స్‌కు అయితే ఈ ఐఫోన్ రూ.69,999కు లభిస్తుంది.

# నో కాఫీ.. నో వాష్ రూమ్..
## స్టార్‌బక్స్ కొత్త పాలసీ




ప్రముఖ స్టార్‌బక్స్ కంపెనీ కీలక నిర్ణయం తీసుకుంది. కంపెనీకి సంబంధించి కొత్త పాలసీని ప్రకటిస్తూ..ఇకపై కస్టమర్లు తమ కేఫ్‌లలో ఉండటం, వాష్‌రూమ్‌లను వాడుకోవాలనుకుంటే తప్పనిసరిగా ఏదైనా కొనుగోలు చేయాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం జనవరి ఆఖరు నుంచి అమలోకి వస్తుందని, ఈ విషయాన్ని కంపెనీ ఉద్యోగులకు మెయిల్ ద్వారా తెలియజేసింది. కొత్త విధానం ప్రకారం.. స్టార్‌బక్స్ స్టోర్‌లలో ఉండేందుకు, సౌకర్యాలను ఉపయోగించేందుకు తప్పనిసరిగా ఏదైనా కొనుగోలు చేయాలి. అంతేకాకుండా కస్టమర్లు స్టోర్‌కు వచ్చిన తర్వాత ఏమైనా డ్రింక్ తీసుకుంటారా లేదా అని అడిగే హక్కు కూడా సిబ్బందికి ఉంటుంది. కొంతసేపు ఉండాలనుకునే వారికి అపరిమితంగా కోల్డ్ లేదా హాట్ కాఫీ అందించనున్నారు. ఎవరైనా కస్టమర్లు ఈ నిబంధనలను నిరాకరిస్తే వారిని బయటికి పంపే హక్కు నిర్వాహకులకు ఉంటుందని, అవసరమైతే ఉద్యోగులు చట్టపరంగా కూడా చర్యలకు ముందుకెళ్లవచ్చని కంపెనీ వివరించింది. కొత్త పాలసీ జనవరి 27 నుంచి వర్తిస్తుందని, దీనిపై సిబ్బంది, స్టోర్ల యజమానులకు శిక్షణ కూడా ఇవ్వనున్నట్టు కంపెనీ వివరించింది. 2018లో స్టార్‌బాక్స్ ఓపెన్ యాక్సెస్ పేరుతో స్టార్‌బక్స్ స్టోర్‌లో ఎంతసేపైనా ఉండేందుకు, ఉచితంగా వాష్‌రూమ్‌ను వాడేందుకు ఈ సౌకర్యాన్ని తీసుకొచ్చింది. అయితే, ఇటీవల పడిపోతున్న అమ్మకాలు, స్టాక్ ధరలు, పెట్టుబడిదారుల నుంచి ఒత్తిళ్ల కారణంగా కంపెనీ ఈ పాలసీని రద్దు చేసి కొత్త పాలసీని తీసుకొచ్చింది.

# భూములు కోల్పోయిన వారికి నష్ట పరిహారం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 15 (నినాదం న్యూస్):** జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో బాధితుల కోల్పోయిన వివరాలను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163జి 384 కిలోమీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని పేర్కొన్నారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దాడులపై పోలీసులు ప్రేక్షక పాత్ర



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి15 (నినాదం న్యూస్) :** జిల్లా కేంద్రానికి చెందిన జయరామ రావుపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు గారు పేర్కొన్నారు. బుధవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, మంచిర్యాల నియోజకవర్గంలో జరుగుతున్న దాడులను ఖండిస్తూ పలుమార్లు పోలీసులకు ఫిర్యాదులు చేసినప్పటికి ఎలాంటి స్పందన లభించడం లేదన్నారు. పోలీసులు కేవలం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు తప్ప దాడులు చేసిన వారి పైన ఎలాంటి చర్య తీసుకోవడం లేదన్నారు. దాడులు జరుగుతున్నప్పుడు పోలీసులు వారిపై చర్య తీసుకుని ఉంటే ఈరోజు ఇన్ని దాడులు జరిగిండేవి కాదన్నారు. దాడులు చేసిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని, పోలీసు ఉన్నత అధికారులకు తెలియజేయడం జరిగింది.

## జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్



**మంథని జనవరి 15( నినాదం న్యూస్):** హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి షటిల్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. మంగళవారం మంథని మండలం నాగారం గ్రామంలో హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి గోదావరిఖనికి చెందిన పరిషి టిం, ద్వితీయ బహుమతి జిజి 8 ఇంక్లైన్ వారు గెలుపొందారు. ఎస్ ఆర్ కె వాటర్ ప్యూరిఫై, తను ఆఫ్ సెట్ ప్రింటర్స్, బెల్లంకొండ దయాకర్ రెడ్డిలు టోర్నమెంట్ కు సహకారం చేశారు. మంథని ఏఎస్ఐ మల్లేశం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నాగారం గ్రామ పెద్దలు, ప్రజలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## బోయిని పేటలో లక్ష్మీ దేవర బోనాల జాతర



**మంథని జనవరి 15 (నినాదం న్యూస్):** మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేటలో మంగళవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో లక్ష్మీదేవి బోనాల జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు.సంక్రాంతి పండుగ పురస్కరించుకొని లక్ష్మీదేవికి మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనం ఎత్తుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. లక్ష్మీ దేవర పట్నాలు వేసి అమ్మవారి బండారిని తీసుకొని ముడుపులు చెల్లించారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి రోజున నిర్వహించే ఈ లక్ష్మీ దేవర బోనాల జాతరకు వేలాదిమంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. కష్టాలు వచ్చినా నష్టాలు వచ్చినా అమ్మవారి అండ తప్పకుండా ఉంటుందని అడిగిన వరాలు ఇచ్చే మహాలక్ష్మి దేవిగా అభయమిస్తుందని భక్తుల విశ్వాసం.ఈ కార్యక్రమంలో భక్తులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా సంక్రాంతి బొమ్మల కొలువు



**సుల్తానాబాద్, జనవరి15 (నినాదం న్యూస్) :** సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని బొమ్మల కొలువును నిర్వహించి చిన్నారులకు ఆశీర్వచనా లు పెద్దలకు సౌభాగ్య వాయిదాలు అందజేశారు. మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ సాధవేని సుజాత మాజీ కౌన్సిలర్ సాధవేని శ్రీనివాస్ దం పతులు, సాధవేనీ వినయ్ నిశాంక దంపతులు ని ర్వహించిన ఈ బొమ్మలకొలను పెద్ద ఎత్తున చిన్నా రులు పెద్దలు పాల్గొని మంగళ గౌరీ మృతాన్ని ఆ చరించారు చిన్నారులంతా కలిసి భోగి రోజున బొ మ్మల కొలువును ఏర్పాటు చేసి ఆవేదికపై పలు దేవత దేవి విగ్రహాలు బొమ్మలతో పాటు ఇతర అ లంకరణ వస్తువులను కూడా ఏర్పాటు చేశారు అందంగా అలంకరించారు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. భోగి సంక్రాంతి కనుమ మూడు రోజు లపాటు ఈ బొమ్మల కొలువును అంగరంగ వైభ వంగా నిర్వహించి గోదాదేవి భజనలు శ్రీరంగం పా టలు పాడి భక్తి ఆధ్యాత్మిక వాతావరణాన్ని భావా న్ని నెలకొల్పారు ఈ బొమ్మల కొలువులు తిలకిచ్చి న వారందరికీ చిన్న చిన్న బహుమతులతో పాటు పసుపు కుంకుమల తో ముత్తయిదువ వస్తువుల ను మహిళలకు కానుకలుగా అందించారు ఈ కా ర్యక్రమంలో డాక్టర్ వాసాల తేజస్విని, నరేష్, హ రీష్, మహేష్, సాధుల సుగుణాకర్ సునీత దంప తులు శివ సాయి, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పర్వదినాన పంచకట్టులో
# అదరగొట్టిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

- రైతుల ఎడ్లబండ్ల ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే
- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంక్రాంతి వేడుకలు
- రామగుండం నియోజకవర్గ ప్రజలందరికి సంక్రాంతి శుభాకాంక్షలు
- సంక్రాంతి వేడుకలకు ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ దంపతులు





**గోదావరిఖని జనవరి 14 (నినాదం న్యూస్):** పాలకుర్తి మండలం కుక్కలగుడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించిడం జరిగింది. ఈ కార్యక్రమానికి రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ వారి సతీమణి మనాలి ఠాకూర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఈ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులకు , గ్రామ ప్రజలకు, రామగుండం నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి, కనుమ శు భాకాంక్షలు తెలిపారు.ఆ తరువాత ఎద్దుల బండి ర్యాలీ ,ముగ్గుల పోటీ, పతంగిల ఆటలు,గంగిరెద్దుల ఆటపాటలు, కోడి పుంజుల ఆటల, కార్యక్రమాలు నిర్వహించి నన్ను ముఖ్య అతిథిగా ఆహ్వానం పలికిన మా కాంగ్రెస్ పార్టీ నాయకులకు శుభాకాంక్షలు, ధన్యవాదాలు అన్నారు.దేశానికి అన్నం పెట్టే రైతు అన్నలు, ముడు పంటల సాగు చేసేందుకు అనువుగా మీరు కోరుకుంటున్న, నేను పాద యాత్ర చేసిన కళ ఈ సంక్రాంతి కానుకగా సాకారం కాబోతోంది అని అన్నారు. సుమారుగా 15000 ల ఆయకట్టు సాగుకు అతి త్వరలో నీరు అందించడానికి సిద్ధగా బండల వాగు ప్రాజెక్టు ఉన్నదని తెలియజేసారు.ఇప్పటికే రైతులకు రుణమాఫీ చేసి గత ప్రభుత్వాలకు సాధ్యం కాని రుణమాఫీ అమలును 2లక్షలు ఒక్కేసారి రుణమాఫీ చేసి రైతుల ప్రభుత్వం గా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సాధ్యం అయింది అని పేర్కొన్నారు.ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్న తరుణం ఇది,ఈ సందర్భంగా మీ అందరి పక్షాన శ్రీధర్ అన్న కి ధన్యవాదాలు తెలిపారు.పచ్చటి వాతావరణం లో ఈ సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఇంకా ఇలాంటి వేడుకలు ఘనంగా ఏర్పాటు చేసుకోవాలని ఆ దేవ దేవుళ్ల ను, అమ్మవారిని కోరిన ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుక్కల గుడూరు గ్రామ రైతు సోదరులకు తీపి కబురు తెలిపారు. అతి త్వరలో బండల వాగు ప్రాజెక్టు ద్వారా ప్రతి ఎకరానికి నీరు అందించడం జరుగుతుంది అని అన్నారు.కుక్కల గుడూరు గ్రామం అంటే తనకు అమితమైన ప్రేమ ఉంది అని, ఈ గ్రామ అభివృద్ధి కోసం , ఈ గ్రామ ప్రజలు సంతోషంగా ఉండడానికి , ఈ గ్రామ అవసరాల కోసం ప్రజాపాలన అందించడానికి నేను ఎల్లవేళలా మీకు అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా కలిపించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకుర్తి మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, బసంత్ నగర్ యూనియన్ నాయకులు,కుక్కల గుడూరు గ్రామ నాయకులు, ప్రజలు, వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు ,కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## కైట్ ఫెస్టివల్‌లో ఆకర్షణగా మోడీ గాలిపటం..!





గోదావరిఖని జనవరి14 (నినాదం న్యూస్) : 47 డివిజన్ లో బిజెపి నాయకులు జక్కని బాలకిషన్ ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్ నీ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం బిజెపి పార్టీ ఇన్చార్జి కందుల సంధ్యారాణి పాల్గొన్నారు. గాలిపటం ఎగురవేశారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ కనిపించని దారం గాలి పటాన్ని కంట్రోల్ చేస్తుంది అలాగే మన టాలెంట్ నీ చిన్నది గా బావించకూడ మన లక్ష్య సాధన చేదించడంలో చూపిస్తే తప్పకుండా సక్సెస్ అవుతారు అందరూ అంటూ తెలియజేశారు. అలాగే ఈ సందర్భంగా మోడీ ప్రవేశపెట్టిన కిసాన్ యోజన రూ,,6000 నుండి రూ,, 10000 చేసినందుకు రైతులకి శు భాకాంక్షలు , మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో రెనుకుంట్ల నరేందర్ , బూడిద హర్ష రాజ్యలక్ష్మి, స్వాతి, మౌనిక , హేమ, సాయి కృష్ణ , వంశీ, శివా, మణి, ప్రదీప్, సందీప్, రాము , సంపత్ , కుమార్ , నవీన్ , అన్వేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నస్పూర్‌లో.. ట్రాఫిక్ సిగ్నళ్లు అలంకార ప్రాయం



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి15 (నినాదం న్యూస్):** ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సిగ్నళ్లు కీలకంగా పనిచేస్తాయి. వాహనదారులు ఇష్టారాజ్యంగా వెళ్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం వీటిని ఏర్పాటు చేస్తుంది. నస్పూర్ మున్సిపాలిటీలో సీసీసీ కార్నర్ వద్ద ట్రాఫిక్ సిగ్నళ్లు గత ఏడాదిగా పనిచేయడం లేదు. సీసీసీ కార్నర్ జాతీయ రహదారి-63 కావడంతో పాటు జిల్లా కలెక్టరేట్ భవనం ఇక్కడే ఉండటం, ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు వెళ్లేందుకు కేంద్రంగా ఉండటంతో పెద్ద ఎత్తున రాకపోకలు సాగుతాయి. ట్రాఫిక్ అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారు. పలుమార్లు మరమ్మతులు చేయించిన కొద్ది రోజులు మాత్రమే పనిచేసి తర్వాత అలంకార ప్రాయంగా మారుతున్నాయి. మరోవైపు పోలీసులు సైతం ట్రాఫిక్ నియంత్రణ చేయకపోవడంతో వాహనదారులు ఇష్టారీతిన వెళ్తున్నారు. రాకపోకలు సాగించే వాహనాలకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.
నిత్యం రద్దీ ఉన్న చౌరస్తా. నస్పూర్ పట్టణంలోని ప్రజలు సీసీసీ కార్నర్ చౌరస్తా వద్ద గల సిగ్నళ్లు ఎంతో కీలకమైంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారికి స్థానికులకు, సింగరేణి కార్మికులు ఈ కూడలే చిరునామా చెబుతుంటారు. విధులకు నిత్యం ప్రయాణించడంతో పాటు ప్రజలు ఈ మార్గం ద్వారానే దూర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. వీటితో పాటు ఆటోలు, లారీలు, బస్సులు, వాహనాల వంటివి పెద్ద ఎత్తున రాకపోకలు సాగుతున్నాయి కూడళ్ల వద్దకు రాగానే వాహనదారులకు నిత్యం ఇబ్బందులు తలెత్తుతున్నాయి ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారు ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను మరమ్మత్తులు చేసి అందుబాటులోకి తీసుకు వస్తే ప్రయోజనకరంగా ఉంటుందని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో సమస్య మరింత ఎక్కువగా ఉంటోంది. రద్దీ సమయంలో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైన పోలీసు శాఖ, మున్సిపల్ అధికారులు స్పందించి



వాహనదారుల ఇబ్బందులు తొలిగించేందుకు సిగ్నళ్ళు మరమ్మతులు చేసి అందుబాటులో తీసుకురావాల్సిన అవసరం ఉంది. రహదారిపై వస్తే భయంగా వుంది. బినరేష్, శ్రీరాంపూర్ ట్రాఫిక్ సిగ్నళ్ళు పనిచేయక పోవడంతో రహదారిపై వెళ్లడానికి భయంగా ఉంది. వెంటనే సిగ్నళ్ళు మరమ్మత్తులు చేయగలరు.

## జంగిల్ సఫారీతో ప్రజలకు ఆహ్లాదం : పండుగ రోజు ప్రారంభం



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి14 (నినాదం న్యూస్) :** పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటకుల ఆహ్లాదం కోసం జంగిల్ సఫారీ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట రేంజ్-కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలోని హాజీపూర్ మండలం ర్యాలీగడ్ పూర్ గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన జంగిల్ సఫారీ కార్యక్రమాన్ని జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల సౌకర్యం కొరకు జంగి ల్ సఫారీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వన్యప్రాణుల సంరక్షణ కేంద్రాలలో పులులు, ఇతర వన్యప్రాణుల సంరక్షణ కొరకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి.సి.సి. అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ,అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం

- అర్హులైన అందరికీ తెల్ల రేషన్ కార్డులు
- గర్రెపల్లి మండలం ఏర్పాటుకు కృషి
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు



**సుల్తానాబాద్, జనవరి15 (నినాదం న్యూస్) :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశల వారీగా సంక్షేమ పథకాలు అమలు చేయడంజరుగుతుందని పె ద్దపల్లి ఎమ్మెల్యేచింతకుంట విజయరమణా రావు స్పష్టం చేశారు. సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామం లోఎన్.ఆర్. ఈ.జీ.ఎస్ నిధులు రూ.10 లక్షల రూపాయలతో తలపెట్టిన సిసి రోడ్డు ప్రనుల ను బుధవారం ప్రజాప్రతినిధులతో స్థానిక నాయ కులతో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం ఆ యన మాట్లాడుతూ,ప్రతి గ్రామంలో ఎంతమంది అర్హులు ఉంటే అన్ని కుటుంబాలకు తెల్ల రేషన్ కా ర్డులను అందిస్తామన్నారు.ఈనెల 26 నుండి రైతు కూలీలకు నెలకు వేయి చొప్పున సంవత్సరానికి 12 వేలు అందించడం జరుగుతుందన్నారు. అలా గే రైతు భరోసా ఎకరానికి రూ.12 వేలకు పెంచడం జరిగింది అన్నారు. త్వరలోనే గ్రామ సభల్లో ఇంది రమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడం జరు గుతుందని వివరించారు.తాను ఎన్నికల్లోహామీ ఇ వ్వనప్పటికీ గర్రెపల్లి గ్రామం కేంద్రంగా కొత్త మండ లాన్ని ఏర్పాటు చేసేందు కు కృషి చేస్తున్నట్టు తెలి పారు.ఒక వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథ కాలతో నిత్యం ప్రజల కోసం కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ ఓర్వలే కపోతుందని మండిపడ్డారు.రాష్ట్ర ప్ర భుత్వాన్ని అస్థిరపరి చేందుకు కుట్రలు చేస్తోందని అన్నారు. ప్రభుత్వం పై నిత్యం ఏదో ఒక అంశంను తీసు కొని బురద జల్లుతూ పైశాచిక ఆనందం పొందుతున్నా రని అన్నారు.కరీంనగర్ లో ఇటీవల జరిగిన సం ఘటన లో హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్య వహరించిన తీరును చూసి ప్రజలు ఆయన పట్ల, టిఆర్ఎస్ పట్ల అసహ్యం వ్యక్తం చేస్తున్నారని అ న్నారు. కౌశిక్ రెడ్డి ప్రజా సమస్యలపై ప్రస్తావించలే దని, కేవలం రాజకీయ అంశాలు, వ్యక్తిగత దూష ణలు చేశారని ఇందుకు తానే ప్రత్య క్ష సాక్షి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండారి ర మేష్, నామని రాజిరెడ్డి తో పాటు కాంగ్రెస్ శ్రేణు లు దామోదర్ రావు,తిరుమల్ రావు,పన్నాల రా ములు,చిలుక స తీష్,ఎంపీడీవో దివ్యదర్శన రావు, పంచాయతీరాజ్ ఏఈ, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్టమైన కార్యాచరణ

- గ్రామ సభల ద్వారా తుది లబ్ధిదారుల ఎంపిక
- జనవరి 26 నుంచి 4 నూతన పథకాల అమలు
- ప్రతి ఎకరాకు రైతు భరోసా పథకం వర్తింపు
- సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని, జనవరి15 (నినాదం న్యూస్):** అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పటిష్టమైన కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం మంథని లోని శ్రీ లక్ష్మీ భారతి ఫంక్షన్ హాల్ లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీక్ష సమావేశం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి అమలు చేయబోతున్న 4 నూతన పథకాలకు అర్హులైన లబ్ధిదారులను, ఎంపిక చేసి గ్రామ సభ ల ద్వారా ఆ జాబితాను ఆమోదింప చేసి జనవరి 25 లోపు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి ప్రతి మండలంలోని తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లు, మైనింగ్ , సంబంధిత అధికారులు సంయుక్తంగా పని చేసి పట్టా దార్ పాస్ పుస్తకాల డేటా, గూగల్ మ్యాప్ , రెవెన్యూ మ్యాప్ వారీగా పరిశీలిస్తూ భూ భారతి (ధరణి) నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని అన్నారు. రాళ్లు రప్పలు ఉన్న భూములు, సాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చేసిన భూములు, పరిశ్రమల భూములు, నాలా కన్వర్షన్ జరిగిన భూములు, లేఔట్ ఉన్న భూములు, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తు భూములు, రొడ్ల భూములు, భవనాలు నిర్మించుకున్న భూముల, మైనింగ్ జరుగుతున్న భూముల వివరాలు రైతు భరోసా నుంచి తొలగించాలాన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12,000 రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందని, 2023-24 సంవత్సరానికి 20 రోజులు పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామాన్ని జీపి వారిగా మ్యాప్ చేయాలని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలుగా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలో ఎంపిక చేసిన జాబితా పై ఏవైనా అభ్యంతరాలు వస్తే సంబంధిత ఎంపిడీఓ 10 రోజుల లోగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సామాజిక ఆర్థిక సర్వే కింద మన పెద్దపల్లి జిల్లాలో తేలిన ఆహార భద్రత కార్డులు లేని కుటుంబాలకు మండలాలలో ఎంపీడీవోలు, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ లు నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని అన్నారు. గ్రామ లేదా వార్డు సభల ద్వారా అర్హులైన జాబితాన్ని ఆమోదింప చేసుకొని రేషన్ కార్డులను 75 గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల ప్రోసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్వహించిన సర్వేలో భూములులేని అత్యంత పేదలకు మొదటి జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో స్క్రూటినీ నిర్వహించి 13.93 లక్షల దరఖాస్తులను మొదటి విడతలో పరిశీలనకు జిల్లాలకు అందిస్తున్నారని, మనకు వచ్చిన దరఖాస్తులను మరొకసారి చెక్ చేసుకోని, గ్రామాల వారీగా అర్హులను ఎంపిక చేసుకొవాలని, ఎటువంటి ఒత్తిడులకు గురికాకుండా అత్యంత పేదలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు.గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న 4 కార్యక్రమాల మార్గదర్శకాలు, ఉద్దేశం ప్రజలకు వివరిస్తూ పథకాల అర్హుల జాబితాను ప్రజలందరికీ తెలిసేలా ప్రదర్శించాలని, ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాత తుది జాబితా తయారు చేయాలని అన్నారు. తుది జాబితా ఆన్ లైన్ లో జనవరి 25 సాయంత్రం లోపు నమోదు చేయాలని, జనవరి 26 నుంచి 4 పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జడ్పీ సీఈవో , జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్ పాల్గొన్నారు.

## వైభవంగా సంక్రాంతి
# సంబురాలు



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 15, (నినాదం న్యూస్):** జిల్లాలో మంగళవారం సంక్రాంతి సంబురాలు వైభవంగా జరిగాయి. తమ బందువులు, కుటుంబ సభ్యులతో కలసి ఆనందో త్సవాలతో గడిపాడు. తెల్లవారుజామున మహిళలు, చిన్నారులు ముగ్గులు వేసి సందడి చేశారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, తెలంగాణ
16 జనవరి 2025
www.ninadam.co.in

## నిజాలను నిర్భయంగా రాయటంలో నినాదం ముందంజ..

- మంచి పత్రికను ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారు...
- నినాదం పత్రికకు ఎల్లప్పుడూ అండగా ఉంటా...
- సూర్యాపేట జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్



**కోదాడ, జనవరి 15(నినాదం న్యూస్):** గత కొంతకాలంగా పూర్తిస్థాయిలో పరిశీలన చేస్తున్నానని,నిష్పక్షపాతంగా వార్తల అందిస్తూ ప్రజా సమస్యలపై నినాదం దినపత్రిక నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని, ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అన్నారు. కోదాడ పట్టణంలో వారి స్వగృహంలో నినాదం దినపత్రిక 2025 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు...నిలువ నీడ లేక ఆర్థికంగా సతమతమవుతున్న కుటుంబాల యొక్క దినస్థితిని, వ్యాధుల బారిన పడి వైద్యం చేయించుకోలేని అభాగ్యులను, నినాదం పత్రిక వెలుగులోకి తీసుకొని వచ్చి అక్షర రూపంలో వారికి బాసటగా నిలబడిందన్నారు. ప్రజా సమస్యలపై అనేక కథనాలను ప్రచురించిందని, భవిష్యత్తులో ఇంకా మంచి వార్త కథలను అందించాలని కోరారు. పత్రికా విలువలను పాటిస్తూ ప్రతి జర్నలిస్టు ముందుకు కొనసాగాలన్నారు. ఏ పార్టీకి మద్దతుగా లేకుండా ప్రజలకు , ప్రజా సమస్యలకు మద్దతుగా అక్షరముతో పోరాటం కొనసాగించాలన్నారు. జర్నలిజం కత్తి మీద సాములాంటిదని వ్యతిరేక వార్తలు రాసినప్పుడు నాయకుల నుండి దాడులు జరిగే అవకాశం ఉందని, బెదిరింపులకు పాల్పడతారని అటువంటి జర్నలిస్టులు ఎవరు ఇబ్బంది పడవద్దు అని వారికి అండగా నేను ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే 143యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నారపరాజు హరికిషన్ , కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు పడిశాల రఘు, నినాదం పత్రిక కోదాడ ఇంచార్జ్ కొలిచలం నరేష్, అనంతగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ, మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇరగు వెంకటేశ్వర్లు, జర్నలిస్ట్ శ్రీకాంత్ ఉన్నారు.

## ఎంఎస్ఆర్ దగ్గర శిష్యరికం పొందడం గొప్ప అవకాశం

### 6 రాష్ట్రాలకు ఇంచార్జిగా పనిచేసిన వ్యక్తి ఎంఎస్ఆర్

ఎమ్మెస్సార్ కృషి పట్టుదలతోనే
శాతవాహన యూనివర్ సిటీ, బస్టాండ్, వర్క్‌షాప్
రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్, జనవరి15(నినాదం న్యూస్)** డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి, జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, పిసిసి అధికార ప్రతినిధి ఎమ్మెస్సార్ మనవడు మేనేని రోహిత్‌రావు, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పురుమళ్ళ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డితోపాటు ఇతర ముఖ్య నేతలతో కలసి ఎమ్మెస్సార్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు..తదుపరి మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనా రాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి కార్య క్రమంలో భాగస్వాములు అయినారు. యూత్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రెహమాన్ ఆమేర్ ఆధ్వర్యంలో నగరంలోని హౌసింగ్‌బోర్డ్ వీరబ్రహ్మేంద్ర అనాధా శ్రమంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సిరిపురం లావణ్య హాజరై ఆశ్రమానికి ఉచితంగా కూలర్లు అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రోహిత్‌రావు మాట్లాడుతూ, సీతన్నగా ముద్దుగా పిలుచుకునే ఏంఎస్ఆర్ 91వ జయంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది.

తెలంగాణ ఉద్యమకారుడిగా, పార్లమెంట్ సభ్యు డిగా, మంత్రిగా, పిసిసి అధ్యక్షుడిగా, ఏఐసీసీ జనరల్ సెక్రెటరీగా కాంగ్రెస్ పార్టీలో కిందిస్థాయి నుండి పై స్థాయి వరకు ఎదిగి ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీకి ఎంతోఖ్యాతి సంపాదించారు. చిన్న గ్రామంలో నుండి వచ్చి ఇందిరా గాంధీ లాంటి మహా నాయకురాలితో కూడా సత్సంబంధాలు కలిగి ఉన్న వ్యక్తి ఎమ్మెస్సార్ ఆరు రాష్ట్రాలకు ఇన్చార్జిగా మంత్రిగా ఎంపీగా పిసిసి అధ్యక్షులుగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా వారు ఏ పదవి చేపట్టిన ఆ పదవి సంపూర్ణ న్యాయం చేసి కాంగ్రెస్ పార్టీ అధిష్టానా నికి తన విశ్వసనీయతను విజయతను చాటుకున్న గొప్ప నాయకులు ఎమ్మె స్సార్ వారి జయంతి సందర్భంగా వారి మనవడితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఎమ్మెస్సార్ కృషి పట్టుదల వల్ల కరీంనగర్ జిల్లాలో శాతవాహన యూనివర్సిటీ ఆర్టీసీ బస్టాండు ఆర్టీసీ వర్క్ షాపు ఇలాంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి కరీంనగర్ జిల్లాలో చెరగని ముద్ర వేసుకున్నారు. ఎంతోమంది కార్యకర్తలను నాయకు లుగా తీర్చి దిద్దిన ఎమ్మెస్సార్‌ని వారందరూ నేడు కొనియాడుతున్నారు.ఈ కార్యక్రమా లలో నాయకులు వైద్యుల అంజన్ కుమార్,ఎండి తాజ్, పులి ఆంజనేయులు గౌడ్, శ్రావణ్ నాయక్, రహమత్ హుస్సేన్, గడ్డం విలాస్ రెడ్డి, పురం రాజేశం,సమాద్ నవాబ్, అబ్దుల్ రెహమాన్, సిరాజ్ హుస్సేన్, ఆకుల ప్రకాష్, చర్ల పద్మ ,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఎల్ గౌడ్, మల్యాల సుజిత్ కుమార్, మాచర్ల ప్రసాద్, అజీమ్ మహమ్మద్, ఆకారపు భాస్కర్ రెడ్డి, యం.రాజేందర్, కామ్రెడ్డి రాంరెడ్డి, పంజాల స్వామి గౌడ్, నిహాల్, కల్వల రామచందర్, పాడిశెట్టి భూమయ్య, వెన్న రాజమల్లయ్య, రాచకొండ ప్రభాకర్, ముస్తాక్, సిరిపురం లావణ్య నాగప్రసాద్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, వంగల విద్యాసాగర్, అమీర్, చింతల కిషన్, ఆకుల ఉదయ్, నడిపెల్లి అశోక్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పసుపు రైతుల జీవితాల్లో కొత్త కాంతులు రాబోతున్నయ్

- పసుపు బోర్డును ఏర్పాటు చేసిన ఘనత బీజేపీదే
- బోర్డును సాధించిన అరవింద్‌కు అభినందనలు
- సహకరించిన కేంద్ర మంత్రి గోయల్‌కు ధన్యవాదాలు
- ప్రారంభోత్సవంలో వర్చువల్‌గా పాల్గొన్న కేంద్రమంత్రి సంజయ్



**కరీంనగర్, జనవరి 15(నినాదం న్యూస్)** నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటుతో పసుపు పండించే రైతుల జీవితాల్లో కొత్త వెలుగులు రాబోతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పసుపు బోర్డును నరేంద్రమోదీ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే, తనను గెలిపిస్తే పసుపు బోర్డును ఏర్పాటు చేయిస్తానని రాతపూర్వకంగా హామీ ఇచ్చి అనేక ఇబ్బందులు పడ్డ అరవింద్ అనుకున్నది సాధించినందుకు ఆనందంగా ఉందని చెప్పారు. బోర్డు ఏర్పాటుకు సహకరించిన మంత్రి పీయూష్ గోయల్ కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈరోజు నిజామాబాద్ లో పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఢిల్లీ నుండి వర్చువల్ గా ప్రారంభించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ లోని తన కార్యాలయం నుండి వర్చువల్ గా హాజరై ప్రసంగిస్తూ బోర్డు ఏర్పాటు కోసం క్రుషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే అందరికీ మకర సంక్రాంతి శు భాకాంక్షలు. ఈరోజు రైతుల పండుగ. ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల ప్రజలకు ఇయాళ శుభవార్త అందించిన మహనీయుడు ప్రధాని నరేంద్రమోదీ, సహకరించిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కు, ఈ బోర్డు ఏర్పాటులో కర్త,కర్మ, క్రియగా ఉంటూ మొండిపట్టుతో విజయం సాధించిన ఎంపీ ధర్మపురి అరవింద్, బోర్డు ఛైర్మన్ గా నియమితులైన పల్లె గంగారెడ్డికి, స్థానిక ఎమ్మెల్యేలకు, పసుపు రైతులకు అభినందనలు.తెలిపారు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించిన ఈ శుభ ఘడియల్లో పసుపు బోర్డును ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది. గతంలో పసుపు బోర్డు కోసం 178మంది పసుపు రైతులు లోక్ సభ ఎన్నికల్లో నామినేషన్లు వేసి పసుపు బోర్డు అంశాన్ని జాతీయ స్థాయిలోకి తీసుకెళ్లారు. "బీజేపీ ఎంపీగా గెలిచిన తరువాత పసుపు బోర్డును తీసుకురాకపోతే రాజీనామా చేస్తా' నని ధర్మపురి అరవింద్ రాతపూర్వకంగా హామీ ఇచ్చి అనేక ఇబ్బందులు పడ్డ ధర్మపురి అరవింద్ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ప్రత్యేక అభినందనలు .తెలిపారు.ఎందుకంటే పసుపు బోర్డు ఏర్పాటువల్ల ఈ ప్రాంత ప్రజలకు అనేక ప్రయోజనాలు కలగబోతున్నయ్. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు కలగబోతున్నయ్. పసుపు ఉత్పత్తుల ధరను బోర్డు నిర్ణయిస్తుంది. పసుపు దిగుబడి ఎక్కువైనా గిట్టుబాటు ధర రాదనే బాధే ఉండదు. పసుపు బోర్డే రైతు ఉత్పత్తులను నేరుగా కొనుగోలు చేసి వాటిని ప్రత్యేక స్టోరేజీల్లో ఉంచుతుంది. బ్రాండింగ్, ప్రమోషన్ స్కీమ్స్, ప్యాక్కింగ్ తోపాటు జాతీయంగా, అంతర్జాతీయ ఎగుమతులను చేసే అవకాశముందన్నారు.

## ప్రజా సమస్యలను నిర్భయంగా ప్రకటించేది నినాదం

### క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు జనవరి 15( నినాదం న్యూస్) :** ప్రజా సమస్యలను నిర్భయంగా ప్రకటించడంలో నినాదం పత్రిక ముందు ఉంటుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో నినాదం క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొని ఆయన ప్రసంగించారు. సమాజంలో ఫోర్త్ ఫిల్లర్‌గా ఉన్న పత్రిక విలువలను ప్రజలు దృష్టికి తీసుకుని వెళ్లి వాళ్ళ సమస్యలను పరిష్కరించడంలో నినాదం పత్రిక ముందుంటుం దని ఆయన అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చే బాధ్యతను పత్రికలు స్వీకరించాయని, అందులో నినాదం పత్రిక అగ్రగామిగా ఉందని ఆయన అన్నారు. ప్రజల సమస్యలు ప్రచురించడంలో నిర్భయంగా వాస్తవాలను ప్రకటించడంలో నినాదం పత్రిక సాటి లేదని ఆయన అన్నారు. మారిన కాలమాను పరిస్థితిలో పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలను అవలీలగా అధిగమించి ప్రజా సమస్యల ను ముందు ఉంచడంలో నినాదం పత్రిక అగ్ర తాంబూలం తీసుకుంటుందని ఆయన అన్నారు. ఎటువంటి సమస్యలైన నిర్భయంగా నిర్మొహటముగా నిక్కాల్సైన వార్తలు ప్రచురించ చడంలో వెనకంజు వేయదని ఆయన అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా పనిచేసే పత్రికల బాధ్యత ఇటీవల కాలంలో పెరిగిపోయిందని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కరించ డంలో ఎదురయ్యే సమస్యలను పత్రిక యాజమాన్యాలు పత్రికా లేఖర్లకు స్వేచ్ఛను ఇవ్వాలనిఆయన అన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో వాస్తవాలను పరిశీలించడంలో నినాదం పత్రిక ముందుందని ఆయన అన్నారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలను పత్రిక ద్వారా ప్రభుత్వానికి తీసుకువచ్చే క్రమంలో పత్రికా విలేకరులు అనేక సాధక బాధలు ఎదుర్కొంటారని అందుకు కావలసిన వాతావరణాన్ని పత్రికా యాజమాన్యమే విలేకరులకు కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. వాస్తవాలను ప్రకటించే నినాదం పత్రిక తమదైన శైలిలో ఎల్లప్పుడూ ప్రజా క్షేత్రంలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. పత్రికలో పనిచేస్తున్న విలేకరులు అనేక సమస్యలతో సతమతమవు తున్నారని వారికి సుదీర్ఘంకాలో ఉన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నెరవేరుస్తుందని ఆశాభవం వ్యక్తం చేశారు. ఇప్పటికే జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు కూడా వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. స్థానికంగా పనిచేస్తున్న జర్నలిస్టులు అందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు జిల్లా కలెక్టర్ రెవిన్యూ అధికారులతో మంతనాలు జరిపి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నినాదం పత్రిక మణుగూరు ఆర్సి ఇన్చార్జి మురళీకృష్ణ. ప్రజాపక్షం విలేకరు ఉల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండతో క్రికెటర్ తిలక్ వర్మ సెల్ఫీ



రౌడి బాయ్ విజయ్ దేవరకొండతో టీమ్ ఇండియా యువ క్రికెటర్ తిలక్ వర్మ సెల్ఫీ దిగాడు. వీరిద్దరి కలిసి ఒకే ఫ్లైట్‌లో ప్రయాణిస్తుండగా.. విజయ్‌ని చూసిన తిలక్ వర్మ అతడితో కలిసి సెల్ఫీ దిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. మిమ్మల్ని ఫ్లైట్‌లో కలుసుకోవడం చాలా ఆశ్చర్యంగా ఉంది అన్న. మిమ్మల్ని కలుసుకోవడం నా అదృష్టం. మళ్లీ కలుద్దాం. అంటూ తిలక్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకొచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది. విజయ్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం జెర్సీ దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో కలిసి వీడీ12 అనే ప్రాజెక్ట్ చేస్తున్నాడు. యాక్షన్ స్పై బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. తిలక్ విషయానికి వస్తే.. గత ఏడాది నవంబర్‌లో జరిగిన దక్షిణాఫ్రికా పర్యటనలో అదరగొట్టాడు. నాలుగు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 3-1తో కైవసం చేసుకోవడంలో తిలక్ కీలక పాత్ర పోషించాడు. మరోవైపు జనవరి 22 నుంచి భారత జట్టు ఇంగ్లాండ్‌తో 5 మ్యాచుల టీ20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కు తిలక్ వర్మ ఎంపిక అయ్యాడు.

## మోహన్‌బాబు ఇంటి వద్ద ఉద్రిక్తత



ప్రముఖ నటుడు మోహన్‌బాబు రెండో తనయుడు మంచు మనోజ్ బుధవారం తిరుపతిలోని మోహన్‌బాబు వర్సిటీకీ భార్య మౌనికతో కలిసి చేరుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. హైదరాబాద్ నుంచి సతీసమేతంగా రేణిగుంట ఎయిర్‌పోర్టుకు చేరుకున్న మనోజ్ దంపతులకు ఆయన అభిమానులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం అభిమానులతో కలిసి ఊరేగింపుగా మోహన్‌బాబు వర్సిటీకి బయలుదేరారు. వర్సిటీకీ మంచు మనోజ్ వస్తున్నారన్న సమాచారంతో ఎలాంటి ఘటనలు జరుగకుండా పోలీసులు అప్రమత్తమయ్యారు. వర్సిటీకి చేరుకున్న మనోజ్‌కు పోలీసులు అడ్డుకున్నారు. కోర్టు ఆదేశాలు ఉన్నందున లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదని చెప్పడంతో మనోజ్ వెనుదిరిగి నేరుగా నారావారిపల్లెకు చేరుకున్నారు. అక్కడ భార్య మౌనికతో కలిసి మంత్రి లోకేష్‌తో సమావేశమయ్యారు. మంత్రితో ఏం చర్చించారన్న వివరాలు ఇంకా తెలియరాలేదు. గత కొన్ని రోజులుగా మంచు కుటుంబంలో వివాదాలు జరుగుతున్న విషయం తెలిసిందే.

## కరీంనగర్ ఆలయాలను సందర్శించిన బ్రహ్మానందం



టాలీవుడ్ కమెడియన్ బ్రహ్మానందం సంక్రాంతి పండుగ వేళ కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. తన కుటుంబ సభ్యులతో కలిసి కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పలు ఆలయాలను సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు బ్రహ్మానందం. ఈ సందర్భంగా ఆయా ఆలయాల పూజారులు బ్రహ్మానందంను ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. నిన్న జిల్లా కేంద్రంలోని మార్కెట్ రోడ్‌లో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని బ్రహ్మానందం సందర్శించారు. ఆయనకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించారు. ఇక ఇవాళ గిద్దెపెరుమాండ్ల ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వర స్వామిని కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఆలయ పూజారి శంకర శర్మ.. బ్రహ్మానందం చేత ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కరీంనగర్‌లోని తమ బంధువుల ఇంటికి.. సంక్రాంతి పండుగకు వచ్చినట్లు బ్రహ్మానందం తెలిపారు. ఈ నేపథ్యంలో ఆలయాలను కూడా సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఆయా ఆలయాల్లో బ్రహ్మానందం కనిపించే సరికి స్థానికులు షాక్‌కు గురయ్యారు. బ్రహ్మానందంతో సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు కరీంనగర్ వాసులు ఆసక్తి చూపారు.



## నేను సంతృప్తిగా లేను

### శంకర్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా నటించిన తాజా చిత్రం గేమ్ ఛేంజర్. దిగ్గజ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ప్రస్తుతం థియేటర్‌లలో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా రన్‌టైంకి సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు దర్శకుడు శంకర్. ఆయన మాట్లాడుతూ.. గేమ్ ఛేంజర్ రన్‌టైంతో నేను సంతృప్తిగా లేనని వెల్లడించారు. మొదటగా నేను అనుకున్న దాని ప్రకారం.. ఈ చిత్రం 5 గంటల రన్‌టైంతో ఉండాలి. కానీ సమయాభావం వల్ల కొన్ని సీన్స్ కట్ చేయాల్సి వచ్చింది. దీంతో సినిమా అనుకున్నంతా మంచిగా రాలేదు అంటూ శంకర్ వెల్లడించారు. దీంతో ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, శంకర్ కాంబినేషన్ అనగానే ఓ స్థాయిలో అంచనాలు ఏర్పడ్డాయి. శంకర్ నేరుగా తెలుగులో తీసిన తొలి సినిమా కావడం, దిల్ రాజు లాంటి నిర్మాత చేతులు కలపడం, సంక్రాంతి బరిలో అందరికంటే ముందుగా అడుగుపెట్టడం.. ఇలా ఎన్నో ప్రత్యేకతలు, అంచనాలున్న సినిమాగా 'గేమ్ ఛేంజర్' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే అంచనాలు భారీగా ఉన్నప్పటికి రోటీన్ కథ అవ్వడంతో ప్రేక్షకులు ఈ సినిమాని తిప్పికొట్టారు.

## 90స్ మిడిల్ క్లాస్ బయోపిక్‌కి సిక్వెల్ హీరో ఎవరంటే..?






గత ఏడాది 90 ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ అనే వెబ్ సిరీస్‌తో వచ్చి సూపర్ హిట్ అందుకున్నాడు దర్శకుడు ఆదిత్య హాసన్ టాలీవుడ్ నటుడు శివాజీ కీలక పాత్రలో నటించిన ఈ సిరీస్‌లో వాసంతిక, రోహన్, స్నేహల్ కామత్ కీలక పాత్రల్లో నటించారు. ఈటీవీ విన్‌లో విడుదలైన ఈ సిరీస్ సూపర్ హిట్ అందుకుంది. అయితే ఈ వెబ్ సిరీస్ అనంతరం దర్శకుడు ఆదిత్య హాసన్ ఆనంద్ దేవరకొండతో ఒక సినిమా చేయబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రానుండగా.. సితార ఎంటర్‌టైనమెంట్స్, ఫోర్చ్యున్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌లపై నాగవంశీ ఈ సినిమాను నిర్మించబోతున్నాడు. తాజాగా ఈ ప్రాజెక్ట్‌ను సంబంధించిన అనౌన్స్‌మెంట్ వీడియోను సంక్రాంతి పండుగ కానుకగా పంచుకున్నారు మేకర్స్. ప్రొడక్షన్ 32 అంటూ వస్తున్న ఈ చిత్రం 90స్ ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ సీక్వెల్‌గా రాబోతుంది. ఇందులో శివాజీ చిన్న కొడుకు పాత్రలో ఆనంద్ దేవరకొండ కనిపించబోతున్నాడు. బేబీ సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న వైష్ణవి చైతన్య ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. లవ్ స్టోరీ బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు దర్శకుడు ఆదిత్య హసన్ ప్రకటించాడు. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ వీడియోను మీరు కూడా చూసేయండి.

## పోంగల్ స్పెషల్...... జైలర్-2 టీజర్ రిలీజ్




కోలీవుడ్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ కాంబోలో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం జైలర్. రజనీకాంత్‌కి చాలా రోజుల తర్వాత ఒక కమర్శియల్ బ్లాక్‌బస్టర్‌ని అందించింది ఈ చిత్రం. అయితే ఈ సినిమాకి సీక్వెల్ తీయబోతున్నట్లు దర్శకుడు నెల్సన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా పూర్తయినట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే ఈ సినిమా నుంచి పొంగల్ కానుకగా.. అనౌన్స్‌మెంట్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. హుకుం సాంగ్‌తో సాంగ్‌తో స్టార్ట్ అయిన జైలర్-2 టీజర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉంది. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ టీజర్‌ను మీరూ చూసేయండి.

## 50 ఏళ్లు పూర్తిచేసుకున్న అన్నపూర్ణ స్టూడియోస్

### వైరల్ అవుతున్న నాగార్జున పోస్టు



టాలీవుడ్‌లో ఉన్న ప్రముఖ స్టూడియోస్‌లలో అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటి. దివంగత నటుడు అక్కినేని నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభమైన ఈ స్టూడియో నేటికి 50 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఏఎన్ఆర్ కొడుకు నాగార్జున ప్రత్యేక వీడియోను విడుదల చేశాడు. 50 ఏండ్ల క్రితం సంక్రాంతి నాడు ఈ స్టూడియో స్టార్ట్ అయినట్లు వీడియోలో పంచుకున్నాడు. "రోడ్లు కూడా లేని టైంలో నాన్నగారు హైదరాబాద్‌కి వచ్చి ఇదంతా ఎలా స్థాపించారో నాకు ఇప్పటికి అర్థం కాదు. కానీ ఒక్కటి మాత్రం తెలుసు అన్నపూర్ణ స్టూడియోస్ నుంచి ఎంతోమంది టెక్నీషియన్స్ కొత్త ఆర్టిస్ట్‌లు కొత్త కొత్త దర్శకులు ఇండస్ట్రీకి వచ్చారు. ఎంతో మందికి ఉపాధి కలిగించింది అన్నపూర్ణ స్టూడియోస్. ఈ స్టూడియోస్ ప్రారంభించి నేటీకి 50 ఏళ్లు పూర్తి చేసుకుందని తెలిపాడు. సంక్రాంతి పండుగరోజు ఈ స్టూడియో ప్రారంభం కాగా.. ప్రతి సంక్రాంతికి ఇక్కడకు వచ్చి అందరితో టిఫిన్ చేయడం ఆనవాయితీగా వస్తుందని ఇప్పుడు కూడా అది కొనసాగుతుందని నాగార్జున తెలిపాడు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741